# శక్తి ఇచ్చే సేవ చేసేటందుకు తగుల్పాటు నుండి ముక్తులై బేహద్‌వైరాగి అవ్వండి ..... 18-1-98

ఈరోజు విశేషంగా స్నేహం యొక్క రోజు. నలువైపుల ఉన్న పిల్లలందరు అమృతవేళ నుండి తమ మనస్సు యొక్క స్నేహాన్ని బాప్‌దాదా ముందు అర్పిస్తున్నారు. పిల్లలందరి స్నేహం యొక్క ముత్యాలమాలలు బాప్‌దాదా మెడలో పడుతున్నాయి. ఈరోజు ఒకవైపు స్నేహం యొక్క ముత్యాల మాలలు, రెండవవైపు నిందల మాలలు కూడా ఉన్నాయి. కానీ ఈ సంవత్సరం నిందలలో తేడా చూసారు. మమ్మల్ని కూడా వెంట తీసుకువెళ్తానన్నావు, మేము సాకార పాలన పొందలేదు.... ఇలాంటి నిందలు వేసేవారు మొదట్లో. కానీ ఈ సంవత్సరం ఎక్కువ మంది నింద ఏమిటంటే - ఇప్పుడు బాబా సమానంగా అయ్యి నీ దగ్గరకి చేరుకోవాలి అని. సమానంగా అయ్యే ఉత్సాహ ఉల్లాసాలు చాలా మందిలో బావున్నాయి. సమానంగా అవ్వాలనే కోరిక చాలా తీవ్రంగా ఉంది. తయారూపోవాలి మరియు వచ్చేయాలి అనే సంకల్పం చాలా మందికి ఉంది. బాప్‌దాదా కూడా పిల్లలకు చెప్తున్నారు - సమాన భవ! సంపన్న భవ! సంపూర్ణ భవ! దీనికి సాధనం చాలా సహజం, అన్నింటికంటే సహజమైన సాధనం - సదా స్నేహం యొక్క సాగరంలో లీనమైపోండి. ఎలాగైతే ఈరోజు స్నేహంలో ఇమిడి ఉన్నారు కదా ఈరోజు ఇంకేదైనా జ్ఞాపకం వచ్చిందా? బాప్‌దాదా తప్ప మరే స్మృతి అయినా ఉందా? నడుస్తూ, తిరుగుతూ కూడా స్నేహంలో లీనమై ఉన్నారు. నడుస్తూ తిరుగుతూ కూడా ఏ స్మృతి ఉంది? బ్రహ్మాబాబా యొక్క చరిత్ర మరియు చిత్రం స్మృతిలో ఉన్నాయి. చిత్రం ఎదురుగా ఉంది మరియు చరిత్ర కూడా స్మృతిలో ఉంది. ఈరోజు విశేషంగా స్నేహం యొక్క అనుభవం చేసుకున్నారు కదా? శ్రమ అనిపించిందా? సహజం అయిపోయింది కదా! స్నేహంఎలాంటిశక్తి అంటే అన్నింటినీ మరిపింపచేస్తుంది. దేహ స్మృతి రాదు, దేహ ప్రపంచం స్మృతి రాదు. స్నేహం, శ్రమ నుండి విడిపిస్తుంది. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ ఉండదు. స్నేహం అనేది బాప్‌దాదా యొక్క చేయి సదా మనపై ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. స్నేహం ఛత్రఛాయగా అయ్యి మాయాజీత్‌గా చేస్తుంది. ఎంత పెద్ద సమస్యరూపీ పర్వతమైనా స్నేహం పర్వతాన్ని కూడా నీటి వలె తేలికగా చేస్తుంది. స్నేహంలో ఉండటం వస్తుంది కదా? ఈరోజు స్నేహంలో ఉండి చూసారు కదా? మరేదైనా జ్ఞాపకం ఉందా? లేదు కదా? బాబా, బాబా, బాబా...... ఒకే స్మృతిలో లవలీనమై ఉన్నారు. బాప్‌దాదా చెప్తున్నారు - ఇక ఏ పురుషార్థం చేయకపోయినా కానీ కేవలం స్నేహం యొక్క సాగరంలో లీనమై ఉండండి. లీనమవ్వటం వస్తుందా? అప్పుడప్పుడు పిల్లలు స్నేహ సాగరంలో లీనం అవుతున్నారు మరలా బయటికి వచ్చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా అంటున్నారు మరల ఇతర విషయాలలో నిమగ్నం అయిపోతారు. కొద్దిగా మునక వేసి వచ్చేసినట్లుగా స్నేహ సాగరంలో మునిగి మరలా బయటికి వచ్చేస్తున్నారు. కానీ లీనం అయిపోండి. స్నేహశక్తి అన్నింటికంటే సహజంగా ముక్తి చేస్తుంది.

పిల్లలందరి బ్రాహ్మణజన్మ యొక్క ఆది అనుభవం - స్నేహమే బ్రాహ్మణులుగా తయారుచేసింది. స్నేహమే పరివర్తన చేసింది. మీ జన్మ యొక్క ఆది సమయం యొక్క అనుభవం స్మృతి ఉందా? జ్ఞానం మరియు యోగం అయితే లభించాయి కానీ స్నేహమే ఆకర్షితం చేసి బాబా

Created by Universal Document Converter

వారిగా చేసింది. ఒకవేళ సదా స్నేహంలో ఉంటే సదాకాలికంగా శ్రమ నుండి విడిపించబడతారు. ముక్తి సంవత్సరం జరుపుకుంటున్నారు కదా! శ్రమ నుండి కూడా ముక్తి అవ్వాలి దీనికి సహజసాధనం – స్నేహంలో లీనమై ఉండండి. స్నేహం యొక్క అనుభవం అందరికీ ఉంది కదా? లేక లేదా? ఒకవేళ ఎవరినైనా బాప్‌దాదాపై ఎవరికి ఎక్కువ స్నేహం ఉంది? అని అడిగితే; నాకు ఉంది అని అందరు చేతులు ఎత్తుతారు కదా! (అందరూ చేతులు ఊపారు) శాంతిగా చేతులు ఎత్తండి, ధ్వనితో కాదు. బాప్‌దాదా ఈరోజ ఇదే చెప్తున్నారు – స్నేహశక్తిని సదా కార్యంలో ఉపయోగించండి అని. సహజమే కదా! దేహాన్ని మర్చిపోవాలి, దేహ ప్రపంచాన్ని మర్చిపోవాలి, మాయాజీత్ అవ్వాలి అని యోగం జోడిస్తున్నారు. ఎప్పుడైతే స్నేహం యొక్క ఛత్రఛాయలో ఉంటారో ఆ ఛత్రఛాయలోకి మాయ రాలేదు. స్నేహ సాగరం నుండి బయటికి వచ్చేస్తున్నారు అప్పుడు మాయ చూసేసి తనవారిగా చేసుకుంటుంది. అందువలన అసలు బయటికే రాకండి, లీనమై ఉండండి. స్నేహి అయిన వారు ఏ పని చేస్తున్నా తమ స్నేహితుడిని మర్చిపోరు. స్నేహంలో లీనమై ప్రతి కార్యం చేస్తారు. ఈరోజు ఎలా అయితే స్నేహంలో లీనమై ఉన్నారో అదేవిధంగా సదా స్నేహంలో లీనమై ఉండలేరా? స్నేహం సహజంగానే సమానంగా తయారుచేస్తుంది. ఎందుకంటే ఎవరితో స్నేహం ఉంటుందో వారి వలె అవ్వటం కష్టం అనిపించదు.

బ్రహ్మాబాబా అంటే మనస్పూర్వక ప్రేమ ఉంది, బ్రహ్మాబాబాకి కూడా పిల్లలపై చాలా ప్రేమ ఉంది. సదా ఒకొక్క బిడ్డను ఎదురుగా ప్రత్యక్షం చేసుకుని సమానంగా అయ్యే శక్తి ఇస్తూ ఉంటారు. బ్రహ్మాబాబా తన గత జీవితంలో ఒకొక్క రత్నాన్ని చూసి, వాటి విలువ తెలుసుకుంటూ విశేష కార్యంలో ఉపయోగించేవారు అదేవిధంగా ఇప్పుడు కూడా ఒకొక్క రత్నాన్ని విశేషరూపంతో విశేష కార్యంలో ఉపయోగించాలని సంకల్పిస్తున్నారు మరియు ప్రతి ఒక్కరి విశేషత గురించి ఓహో! ఓహో!! అని పాడుతున్నారు. ఓహో నా యొక్క అమూల్యరత్నాలు! అని పాడుకుంటున్నారు. కొంతమంది పిల్లలు ఆలోచిస్తున్నారు – బ్రహ్మాబాబా వతనంలో ఏమి చేస్తారు? అని. బాబా చెప్తున్నారు – సాకారంలో సదా పిల్లలతో ఎలా అయితే ఉండేవారో అదేవిధంగా వతనంలో కూడా ఉంటున్నారు. పిల్లల వెంటే ఉంటారు, ఒంటరిగా ఉండరు. పిల్లలు లేకపోతే బాబాకి కూడా ఆనందంగా ఉండదు. ఎలా అయితే పిల్లలకు బాబా లేకుండా ఏవి తోచదో అదేవిధంగా బాబాకి కూడా పిల్లలు లేకుండా ఏమి తోచదు. ఒంటరిగా ఉండటం లేదు వెంట ఉంటున్నారు. సాకారంగా ఉన్నప్పుడు సాకార రూపంగా బాబా తోడు యొక్క అనుభవం కొద్దిమంది పిల్లలే చేసుకునేవారు. ఇప్పుడైతే అవ్యక్తరూపంలో ప్రతి బిడ్డతో పాటు ఏ సమయంలో కావాలంటే, ఎప్పుడు కావాలంటే అప్పుడు తోడు నిలుపుకుంటున్నారు. చిత్రాలలో ఒకొక్క గోపికతో కృష్ణుడిని చూపించారు కదా; ఆ మహిమ ఈ సమయానిదే. ఇప్పుడు అవ్యక్తరూపంలో ప్రతి ఒక్క బిడ్డతో ఎప్పుడు కావాలంటే అప్పుడు రాత్రి రెండు గంటలైనా, రెండున్నర అయినా కానీ ఏ సమయంలోనైనా తోడును నిలుపుకుంటున్నారు. సాకారంలో అయితే అప్పుడప్పుడు మాత్రమే సేవాకేంద్రాలకు తిరిగేవారు కానీ ఇప్పుడు అవ్యక్తరూపంలో పవిత్ర ప్రవృత్తిని కూడా చూస్తున్నారు. బాబాకి ఇంకేమి పని ఉంటుంది! పిల్లలను తన సమానంగా తయారుచేసి వెంట తీసుకువెళ్ళటం. ఇదే పని కదా ఇంకేదైనా ఉంటుందా? కనుక దీనిలోనే బిజీగా ఉంటారు. బాప్‌దాదా ఈరోజు విశేషంగా పిల్లలకు శ్రమముక్తులు అవ్వండి అనే వరదానం ఇస్తున్నారు. ఏ పని అయినా చేయండి కానీ డబల్‌లైట్

Created by Universal Document Converter

అయ్యి చేయండి, అప్పుడు శ్రమ మనోరంజనంగా అనిపిస్తుంది. ఎందుకంటే బాప్‌దాదాకి పిల్లలు శ్రమ చేయటం, యుద్ధం చేయటం, ఓటమి, గెలుపుల ఆట ఆడటం ఇవన్నీ మంచిగా అనిపించటంలేదు. ముక్తి సంవత్సరం జరుపుకుంటున్నారు కదా? జరుపుకుంటున్నారా లేక శ్రమలోనే ఉన్నారా? ఈరోజు విశేషంగా ఈ వరదానం స్మృతిలో ఉంచుకోండి - శ్రమ నుండి ముక్తి భవ! ఈ సంగమయుగం శ్రమ నుండి ముక్తి అయ్యే యుగం. ఆనందంలో ఉండే యుగం. ఒకవేళ శ్రమ ఉంటే ఆనందం ఉండదు. పరమాత్మ మరియు ఆత్మ ఆనందం పొందే యుగం ఇది ఒక్కటే. ఆత్మ పరమాత్మల స్నేహ యుగం, కలయిక యుగం, కనుక ఈరోజు నుండి శ్రమ నుండి ముక్తులవుతాం అని ధృడ సంకల్పం చేయండి. అవుతారు కదా? ఇక్కడ చేతులు ఎత్తి మరలా అక్కడికి వెళ్ళిన తర్వాత ఏమి చేయము. ఎలా చేయము అని అనరు కదా! ఎందుకంటే బాప్‌దాదా దగ్గర అందరి ధృడసంకల్పం యొక్క ఫైల్ అంతా ఉంది. బాప్‌దాదా అప్పుడప్పుడు పిల్లల ఫైల్ చూస్తుంటారు. చాలాసార్లు ధృఢసంకల్పం చేశారు కదా! జన్మ తీసుకున్న దగ్గర నుండి అది చేస్తాము, ఇది చేస్తాము అని ఎన్నిసార్లు సంకల్పం చేసారు కానీ పూర్తి చేయలేదు. ఆత్మికసంభాషణ బాగా చేస్తారు, బాప్‌దాదాని కూడా సంతోషపరుస్తారు. బిజ్ఞానువులను ఎలా అయితే ప్రభావితం చేస్తారో అదేవిధంగా బాప్‌దాదాను కూడా ప్రభావితం చేసేస్తున్నారు. కానీ ఆ ధృడసంకల్పం యొక్క ప్రభావం కొద్ది సమయమే ఉంటుంది, సదా ఉండటం లేదు. బాప్‌దాదా దగ్గర ఫైల్ పెరిగిపోతూ ఉంటుంది. ఏదైనా కార్యక్రమం జరిగితే బాప్‌దాదా దగ్గర ఫైల్‌లో ఒక ప్రతిజ్ఞ పత్రం జమ అయిపోతుంది. అందువలన బాప్‌దాదా వ్రాయించటంలేదు.

ఈరోజు కూడా అందరు సంకల్పం అయితే చేస్తున్నారు, ఇప్పుడు ఎంత వరకు నడుస్తారో, ఫైల్‌లో కాగితం ఎంతవరకు ఉంటుందో బాబా కూడా చూస్తూ ఉంటారు. పిల్లలు బాబా సమానంగా అయితే ఫైల్ సమాప్తి అయిపోయి సంపూర్ణం అయిపోతారు, ఇప్పుడు చాలా, చాలా ఫైల్స్ ఉన్నాయి. కేవలం స్నేహంలో లీనమై ఉండండి, స్నేహ సాగరం నుండి బయటికి రాకండి. బ్రహ్మాబాబాపై మనస్పూర్వక స్నేహం ఉంది కదా? స్నేహిని అనుసరించటం కష్టం కాదు. స్నేహం గురించి చెప్తారు - ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ ప్రాణాన్ని కూడా అర్పిస్తారు అని. బాప్‌దాదా అయితే ప్రాణాన్ని అర్పించమని చెప్పటంలేదు, పాత ప్రపంచాన్ని అర్పణ చేయండి. దీని యొక్క అంతిమ తారీఖు నిర్ణయించండి. ఇతర కార్యక్రమాల తారీఖులు నిర్ణయించుకుంటారు కదా 20వ తారీఖు ఈ కార్యక్రమం, 24వ తారీఖు ఈ కార్యక్రమం అని నిర్ణయించుకుంటారు, అయితే దీని తారీఖు ఎప్పుడు నిర్ణయిస్తారు? (దీని తారీఖు బాప్‌దాదా నిర్ణయించాలి) బాప్‌దాదా అయితే ఎప్పుడో అనే మాట అనరు, ఇప్పుడే అని అంటారు. బాప్‌దాదా ఎప్పుడో అని అంటారా? ఇప్పుడే అంటారు. చేయాలనుకున్నదేదో ఇప్పుడే చేయండి. ఎందుకంటే బాప్‌దాదా సమర్ధులు కనుక ఆ సమర్ధతతో ఇప్పుడే అంటారు. కానీ పిల్లలు ఎప్పుడో, ఎప్పుడో అనే అలవాటులో ఉన్నారు. కనుక బాప్‌దాదా పిల్లలను ఈ తారీఖు ఎప్పుడు నిర్ణయిస్తారు అని అడుగుతున్నారు. మీరు ఎప్పుడో, ఎప్పుడో అంటే బాబా కూడా ఎప్పుడు అంటారు.

ఇప్పుడు సమయప్రమాణంగా అందరు బేహద్‌వైరాగ్య వృత్తిలోకి వెళ్ళవలసిందే. కానీ పిల్లలకు సమయం శిక్షకుడు కాకూడదు అని బాప్‌దాదా అనుకుంటున్నారు. బాబా శిక్షకుడు అయినప్పుడు సమయానికి తయారు అవ్వటం అంటే సమయాన్ని శిక్షకునిగా చేసుకున్నట్లు.

Created by Universal Document Converter

దీనిలో మార్కులు తక్కువ అయిపోతాయి. ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలు అంటున్నారు - సమయం నేర్పిస్తుంది, సమయం మారుస్తుంది అని. సమయాన్ని అనుసరించి అయితే విశ్వంలో ఆత్మలందరు మారతారు కానీ పిల్లలైన మీరు సమయం కోసం ఎదురుచూడకండి. సమయాన్ని శిక్షకునిగా చేసుకోకండి. విశ్వ శిక్షకుని యొక్క మాస్టర్ విశ్వశిక్షకులు మీరు. మీరు రచయితలు, సమయం మీ యొక్క రచన కనుక ఓ రచయిత ఆత్మలూ! రచనని శిక్షకునిగా చేసుకోకండి. బ్రహ్మాబాబా సమయాన్ని శిక్షకునిగా చేసుకోలేదు, ఆది నుండి అంతిమం వరకు బేహద్‌వైరాగ్యం ఉండేది. ఆదిలో చూడండి - తనువు, మనస్సు, ధనాలను అంతగా ఉపయోగించినా కానీ తగుల్పాటు అనేది లేదు. తనువు గురించి ఎప్పుడు ఇదే మాట అనేవారు - ఇది బాబా యొక్క రథం, నా శరీరం కాదు, బాబా రథం. బాబా రథానికి తినిపిస్తున్నాను, నేను తినటం లేదు ఇలా తనువుతో కూడా బేహద్‌వైరాగ్యం ఉండేది. మనస్సు అయితే మన్మనాభవగానే ఉండేది, ధనం కూడా ఉపయోగించారు కానీ ఎప్పుడూ కూడా నా ధనం ఉపయో గించాను అనే సంకల్పం ఉండేది కాదు. నా ధనాన్ని ఉపయోగిస్తున్నాను లేదా నేను ధనం ఉపయోగించాను అని వర్ణన చేయలేదు. బాబా భండారా, భోళానాథుని భండారా అనేవారు. ధనాన్ని నాది అని భావించి వ్యక్తిగతంగా తన కోసం ఒక రూపాయి యొక్క వస్తువుని కూడా ఉపయోగించుకోలేదు. కన్యలు, మాతల భాధ్యత అని కన్యలు, మాతలకు అర్పించారు, నాది అనేది లేదు. సమయం, శ్వాస కూడా తనవట్ల ఉపయోగించలేదు. వాటి ద్వారా కూడా బేహద్‌వైరాగిగా ఉన్నారు. అన్ని రకాలుగా ప్రకృతి దాసి అయినా కానీ అదనంగా ఏ సాధనాన్ని ఉపయోగించుకోలేదు. సదా సాధారణ జీవితంలోఉన్నారు. ఏ విశేష వస్తువుని తన కార్యంలో ఉపయోగించుకోలేదు. వస్త్రాలు కూడా అంతిమం వరకు ఒకే విధమైనవి ధరించారు. మార్పు చేయలేదు. పిల్లల కోసం ఇల్లు కట్టించారు కానీ స్వయం ఉపయో గించుకోలేదు. పిల్లలు చెప్తున్నా కానీ వింటూ కూడా అతీతంగా ఉండేవారు. సదా పిల్లల యొక్క స్నేహం చూస్తూ కూడా అన్నీ పిల్లల కోసమే అనేవారు. ప్రత్యక్ష జీవితంలో బేహద్ వైరాగ్యవృత్తి కలిగి ఉండటం అని దీనినే అంటారు. అంతిమంలో చూడండి - పిల్లలు ఎదురుగా ఉన్నారు, చేయి పట్టుకుని ఉన్నారు కానీ తగుల్పాటు ఉందా? బేహద్ వైరాగ్యవృత్తిలో ఉన్నారు. స్నేహి పిల్లలు, విశేష పిల్లలు ఎదురుగా ఉన్నా కానీ బేహద్ వైరాగ్యంలో ఉన్నారు. సెకనులో అతీతవృత్తి, బేహద్‌వైరాగ్యం యొక్క ఉదాహరణ చూసారు.సేవ, సేవ, సేవ.... ఇలా ఒకటే సంలగ్నత. మిగిలిన అన్ని విషయాలతో అతీతం, దీనినే బేహద్‌వైరాగ్యం అని అంటారు. ఇప్పుడు సమయప్రమాణంగా బేహద్ వైరాగ్యవృత్తిని ప్రత్యక్షం చేయండి. బేహద్‌వైరాగ్యవృత్తి లేకుండా శక్తినిచ్చే సేవ చేయలేరు, కనుక తండ్రిని అనుసరించండి. నిరాకారి బాబా విషయం వదిలేయండి, సాకారంలో బ్రహ్మాబాబా ఉన్నారు కదా! సాకారంలో సాధనాలు అన్నీ ఉన్నా, పిల్లలందరి యొక్క భాధ్యత ఉన్నా, పరిస్థితులు, సమస్యలు వచ్చినా అన్నింటిలో పాస్ అయిపోయారు కదా! పాస్ విత్ ఆనర్ అనే సర్టిఫికెట్ తీసుకున్నారు.దీనికి విశేష కారణం - బేహద్‌వైరాగ్యవృత్తి. ఇప్పుడు సూక్ష్మ తగుల్పాటు యొక్క బంగారు సంకెళ్ళు, చాలా లోతైన సూక్ష్మ తగుల్పాటు చాలా ఉన్నాయి. కొంతమంది పిల్లలు ఇది తగుల్పాటు అని కూడా అనుకోవటం లేదు. ఇవన్నీ జరుగుతూనే ఉంటాయి, ఇవన్నీ ఇలా నడుస్తూనే ఉంటయి అని అనుకుంటున్నారు. ముక్తి అవ్వాలి అనుకోవటం లేదు. కానీ అలా నడుస్తూనే ఉంటుంది అంటున్నారు. ఇలా అనేకరకాలైన తగుల్పాటులు బేహద్‌వైరాగిగా అవ్వనివ్వటం లేదు. అవ్వాలను

Created by Universal Document Converter

కుంటున్నారు. తయారవ్వాల్సిందే అని సంకల్పం కూడా చేస్తున్నారు. కానీ అనుకోవటం మరియు చేయటం రెండింటి సమానత లేదు. అనుకోవటం ఎక్కువ, చేయటం తక్కువ. చేయాల్సిందే అనే బేహద్‌వైరాగ్యవృత్తి ఇప్పుడు ప్రత్యక్షంగా లేదు. మధ్యమధ్యలో ప్రత్యక్షం అవుతుంది మరలా మాయం అయిపోతుంది. సమయం అయితే చేయిస్తుంది కానీ పాస్ విత్ ఆనర్ కాలేరు. పాస్ అవుతారు కానీ పాస్‌విత్‌ఆనర్ కాలేరు. సమయం యొక్క వేగం తీవ్రం మరియు పురుషార్ధం యొక్క వేగం తక్కువగా ఉంది.పెద్ద,పెద్ద పురుషార్ధాలు అయితే చేస్తున్నారు, కానీ సూక్ష్మతగుల్పాటులో బంధించబడిపోతున్నారు. ఎగురుకుంటూ వచ్చాము, ఎగురుకుంటూ వచ్చాము అని పిల్లలు పాడే పాటను బాప్‌దాదా వింటున్నారు. ఎగిరింపచేయాలి అని అనుకుంటున్నారు కానీ తగుల్పాటు అనేది ఎగరనిస్తుందా? ఇక్కడా ఉండలేక అక్కడా ఉండలేకుండా ఉన్నారా? ఇప్పుడు సమయప్రమాణంగా తగుల్పాటు నుండి ముక్తులుగా, బేహద్‌వైరాగి అవ్వండి. మనస్సుతో వైరాగ్యం రావాలి. ప్రోగ్రామ్ ప్రకారం వచ్చే వైరాగ్యం అల్పకాలికంగా ఉంటుంది. కనుక మీ సూక్ష్మ తగుల్పాటుని పరిశీలించుకోండి. పెద్ద, పెద్ద విషయాలు ఇప్పుడు సమాప్తి అయిపోయాయి. పెద్ద, పెద్ద తగుల్పాటు నుండి ఇప్పుడు ముక్తి అయిపోయారు, కానీ సూక్ష్మ తగుల్పాటు చాలా సూక్ష్మం. దీనిని మీరు పరిశీలించుకోలేరు కూడా.(తెలియటం లేదు) కనుక మంచిగా పరిశీలించు కోండి. సంపూర్ణత అనే దర్పణంతో తగుల్పాటుని పరిశీలించు కోండి. బ్రహ్మాబాబా యొక్క స్మృతిదినోత్సవం రోజున ఈ బహుమతిని బ్రహ్మాబాబాకి ఇవ్వండి. ప్రేమ ఉంది కదా! ప్రేమలో ఏమి చేస్తారు? బహుమతి ఇస్తారు కదా? కనుక ఈ బహుమతి ఇవ్వండి. అన్ని హద్దులు వదిలేయండి, ముక్తి అయిపోండి. బాప్‌దాదాకి ఆనందం అనిపిస్తుంది - పిల్లలలో చాలా ఉత్సాహ, ఉల్లాసాలు చాలా ఉన్నాయి, చాలా మంచిగా స్వ ఉన్నతి యొక్క సంకల్పం కూడా చేస్తున్నారు. ఇప్పుడు ఆ సంకల్పాలను చేసి చూపించండి.

**నలువైపుల దేశ, విదేశాలలో స్నేహంతో లీనమై ఉన్న స్నేహి పిల్లలకు, సదా బాబా యొక్క స్నేహంలో ఇమిడి ఉండే అతి సమీప ఆత్మలకు, సదా బ్రహ్మాబాబా యొక్క విశేషతలు స్వయంలో ధారణ చేసే శ్రేష్ట ఆత్మలకు, సదా శ్రమ నుండి ముక్తి అయ్యి, ఆనందంలో పరమాత్మ ప్రేమలో ఎగిరే ఆత్మలకు, బాబా సమానంగా అయ్యే సంకల్పాన్ని సాకారంలోకి తీసుకువచ్చేవారికి, ఇలా మనోభిరాముడు బాబా యొక్క హృదయంలో ఇమిడి ఉండే పిల్లలకు, విశేషంగా ఈరోజు బ్రహ్మాబాబా యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు స్వీకరించండి. బాప్‌దాదా సదా పిల్లల యొక్క మనస్సులో ఉంటారు. వతనంలో ఉంటూ కూడా పిల్లల మనస్సులో ఉంటారు, ఇలా మనస్సులో ఇమిడి ఉన్న పిల్లలకు బాప్‌దాదా యొక్క స్నేహం యొక్క ముత్యాలను పళ్ళాలలో నింపి ప్రియస్మృతులు ఇస్తున్నారు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# పాస్‌విత్‌ఆనర్ అయ్యేటందుకు ప్రతి ఖజానా యొక్క ఖాతాను పరిశీలించుకుని జమ చేసుకోండి ....31-1-98

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న ప్రతి ఒక చిన్న, పెద్ద దేశ, విదేశాలలోని పిల్లల యొక్క భాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఇటువంటి భాగ్యం కల్పమంతటిలో బ్రాహ్మణాత్మలకు తప్ప మరెవ్వరికీ ఉండదు. దేవతలు కూడా బ్రాహ్మణ జీవితాన్ని శ్రేష్ఠంగా భావిస్తారు. ప్రతి ఒక్కరు మీ జీవితం యొక్క ఆది నుండి చూడండి - జన్మతోనే మా యొక్క భాగ్యం ఎంత శ్రేష్టమైనది అని. జీవితంలో మొదట జన్మిస్తూనే తల్లిదండ్రుల పాలన యొక్క భాగ్యం లభిస్తుంది, దాని తర్వాత చదువు యొక్క భాగ్యం లభిస్తుంది, ఆ తర్వాత గురువు ద్వారా మతం లేదా వరదానం లభిస్తుంది. పిల్లలైన మీకు పాలన, చదువు మరియు శ్రీమతం లేదా వరదానం ఇచ్చేవారు ఎవరు? పరమాత్మ ద్వారా ఈ మూడు ప్రాప్తిస్తున్నాయి. పాలన చూడండి - పరమాత్మ పాలన కోట్లలో కొద్దిమందికే లభిస్తుంది. పరమాత్మ శిక్షకుని యొక్క చదువు మీకు తప్ప ఇంకెవ్వరికి లభించదు. సద్గురువు ద్వారా శ్రీమతం, వరదానం మీకే లభించాయి. కనుక మీ భాగ్యం గురించి బాగా తెలుసుకున్నారా? భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుంటూ ఓహో నా భాగ్యం! అని పాడుకుంటున్నారా, ఊగుతున్నారా?

అమృతవేళ మేల్కొనేటప్పుడు పరమాత్మ ప్రేమలో లవలీనమై మేల్కొంటున్నారు. పరమాత్మ ప్రేమ మేల్కొల్పుతుంది. దినచర్య యొక్క ఆదిలోనే పరమాత్మ ప్రేమ ఉంటుంది. ప్రేమ లేకపోతే లేవలేరు. ప్రేమయే మీకు సమయం యొక్క గంట. ప్రేమ యొక్క గంటధ్వని మిమ్మల్ని మేల్కొల్పుతుంది. మొత్తం రోజంతటిలో పరమాత్మ వెంట ప్రతి కార్యం చేయిస్తుంది. స్వయం బాబా తన యొక్క పరంధామాన్ని వదిలి మిమ్మల్ని చదివించడానికి వస్తున్నారంటే ఎంత భాగ్యం! భగవంతుడు రోజూ తన ధామాన్ని వదిలి చదివించడానికి వస్తారు అని ఎప్పుడైనా విన్నారా! ఆత్మలు ఎంత దూరదూరాల నుండి వచ్చినా కానీ పరంధామం కంటే దూరదేశం మరేదీ లేదు. ఏదైనా దేశం ఉందా? అమెరికా, ఆఫ్రికా దూరమా? పరంధామం ఉన్నతోన్నత ధామం. ఉన్నతోన్నత ధామం నుండి ఉన్నతోన్నతమైన భగవంతుడు ఉన్నతోన్నత పిల్లలను చదివించడానికి వస్తున్నారు. మీ యొక్క ఈ భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? సద్గురువు రూపంలో ప్రతి కార్యం కొరకు శ్రీమతం కూడా ఇస్తున్నారు మరియు తోడు కూడా ఇస్తున్నారు. కేవలం మతం ఇవ్వడమే కాదు, తోడు కూడా ఇస్తున్నారు, మీరు ఏ పాట పాడుతున్నారు? నా వెంటే ఉన్నావు అని పాడుతున్నారా లేక దూరంగా ఉన్నావు అని పాడుతున్నారా? వెంట ఉన్నారు కదా! వింటున్నా పరమాత్మ టీచర్‌తో, తింటున్నా బాప్‌దాదాతో పాటు తింటున్నారు. ఒంటరిగా తింటే అది మీ పొరపాటు. బాబా అయితే చెప్తున్నారు - నాతో పాటు తినండి అని. పిల్లలైన మీ యొక్క ప్రతిజ్ఞ కూడా ఇదే - వెంట ఉంటాము, వెంట తింటాము, వెంట నిద్రపోతాము మరియు వెంటే వెళ్తాము. అని..... నిద్రపోవటం కూడా ఒంటరిగా నిద్రపోకూడదు. ఒంటరిగా నిద్రపోతే చెడు కలలు లేదా కలలో చెడు ఆలోచనలు కూడా వస్తాయి. బాబాకి ఎంత ప్రేమ అంటే ఒంటరిగా నిద్రపోకండి, నా వెంట నిద్రపోండి అని అంటారు. లేచినా తోడుగా, నిద్రపోయినా తోడుగా, తింటున్నా కూడా తోడుగా, నడుస్తున్నా కూడా తోడుగా నడవండి. ఆఫీసుకు వెళ్తున్నా, వ్యాపారం చేస్తున్నా, ఆ వ్యాపారానికి మీరు నిమిత్తులు, యజమాని బాబా. ఆఫీసుకి వెళ్ళినా మా డైరెక్టర్, బాస్ బాప్‌దాదా

Created by Universal Document Converter

వీరు కేవలం నిమిత్తం, నేను బాబా డైరెక్షన్ ప్రకారం పని చేస్తున్నాను అని భావించాలి. ఎప్పుడైనా మీరు ఉదాశీనంగా అయితే బాబా స్నేహితునిగా అయ్యి మిమ్మల్ని ఊరడిస్తారు. స్నేహితుడు కూడా అవుతున్నారు. ఎప్పుడైనా ప్రేమతో ఏడుస్తున్నా, కన్నీళ్ళు వస్తే తుడవడానికి కూడా వస్తారు మరియు మీ కన్నీళ్ళను మనస్సు అనే డబ్బాలో ముత్యాల వలె నింపుకుంటున్నారు. అప్పుడప్పుడు తుంటరిగా అయ్యి అలుగుతున్నారు. చాలా మధురాతిమధురంగా అలుగుతున్నారు. కానీ అలిగినవారిని కూడా బాబా మాట్లాడిస్తున్నారు. ఏమీ పర్వాలేదు, ముందుకు నడవండి, జరిగిపోయిందేదో జరిగిపోయింది మర్చిపోండి అని అలక తీరుస్తారు. కనుక మన ప్రతి దినచర్య ఎవరితో ఉంది? బాప్‌దాదాతో ఉంది. బాప్‌దాదాకి అప్పుడప్పుడు పిల్లల విషయాలకు నవ్వు వస్తుంది. ఒకవైపు కంబైండ్‌గా ఉంటున్నాము అంటున్నారు మరలా మర్చిపోతున్నారు, వెంట ఉండేవారిని ఎవరైనా మర్చిపోతారా? వెనువెంట ఉన్నప్పుడు వెంట ఉన్నవారిని ఎవరైనా మర్చిపోగలరా. కానీ పిల్లలలో ఎంత శక్తి ఉందంటే కంబైండ్‌ని కూడా వేరు చేసేస్తున్నారు. అందువలన బాబా, శభాష్ పిల్లలూ! అని అంటున్నారు. కంబైండ్‌గా ఉంటున్నారు కానీ ఏదైనా మాయ వస్తే కంబైండ్‌ని కూడా వేరు చేసేస్తున్నారు.

బాప్‌దాదా పిల్లల యొక్క ఆట చూస్తూ చెప్తున్నారు – పిల్లలూ! మీ భాగ్యాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. కానీ ఏమవుతుంది? నా భాగ్యం చాలా ఉన్నతమైనది అని భావిస్తున్నారు కానీ ఆలోచనాస్వరూపంగా అవుతున్నారే కానీ స్మృతిస్వరూపం అవ్వటం లేదు. నేను ఇలా, నేను అలా.... ఇలా ఆలోచిస్తున్నారు, చాలా మంచిగా చెప్తున్నారు కూడా! కానీ ఏది ఆలోచిస్తున్నారో, ఏది చెప్తున్నారో దాని స్వరూపంగా అయిపోండి. స్వరూపంగా అవ్వటంలో లోపం వచ్చేస్తుంది. ప్రతి విషయం యొక్క స్వరూపంగా అయిపోండి. ఆలోచించిన దాని స్వరూపాన్ని కూడా అనుభవం చేస్కోండి. అన్నింటికంటే ఉన్నతమైనది అనుభవీమూర్తిగా అవ్వటం. అనాది కాలంలో పరంధామంలో ఉన్నప్పుడు ఆలోచనాస్వరూపంగా ఉండరు. స్మృతిస్వరూపంగా ఉండేవారు. నేను ఆత్మను, నేను ఆత్మను అని ఆలోచించటం కాదు, స్వరూపంగా ఉండేవారు, ఆదికాలంలో కూడా ఈ సమయంలోని పురుషార్థం యొక్క ప్రాలబ్ధ స్వరూపం ఉంటుంది, నేను దేవతను, నేను దేవతను......అని ఆలోచించవలసి ఉండదు, ఆవిధమైన స్వరూపం ఉంటుంది. అనాదికాలం, ఆదికాలంలో స్వరూపంగా ఉన్నప్పుడు ఇప్పుడు అంతిమంలో కూడా స్వరూపంగా అవ్వండి. స్వరూపంగా అవ్వటం ద్వారా మీ గుణాలు, శక్తులు స్వతహాగానే ప్రత్యక్షమవుతాయి. ఎవరు ఏ వృత్తి చేసేవారైనా కానీ తమ సీట్‌పై కూర్చోగానే దానికి సంబంధించిన గుణాలు, కర్తవ్యం స్వతహాగానే ప్రత్యక్షమవుతాయి. అదేవిధంగా సదా మీ స్వరూపం యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉంటే ప్రతి గుణం, ప్రతి శక్తి, ప్రతి నషా స్వతహాగానే ప్రత్యక్షమవుతుంది. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. దీనినే బ్రాహ్మణత్వం యొక్క స్వతహా సంస్కారం అని అంటారు. దీనిలో అన్ని జన్మల సంస్కారం సమాప్తి అయిపోతుంది. బ్రాహ్మణజన్మ యొక్క స్వతహా సంస్కారం – గుణస్వరూపం మరియు సర్వ శక్తిస్వరూపం. ఇక మిగిలిన పాత సంస్కారాలు బ్రాహ్మణజన్మ యొక్క సంస్కారాలు కాదు. నా సంస్కారమే అంత అని అంటున్నారు కానీ నా సంస్కారం అని ఎవరు మాట్లాడుతున్నారు? బ్రాహ్మణులా లేక క్షత్రియులా? లేక వెనుకటి జన్మ యొక్క స్మృతిస్వరూప ఆత్మ మాట్లాడుతుందా? బ్రహ్మబాబా యొక్క సంస్కారమే బ్రాహ్మణుల యొక్క సంస్కారం. నా సంస్కారం, నా స్వభావం అన్నప్పుడు ఆలోచించండి – బ్రాహ్మణజీవితంలో

Created by Universal Document Converter

ఈ మాటలు ఉంటాయా? అని. ఒకవేళ ఇప్పటికీ తొలగించుకుంటూ ఉంటే మరియు వెనుకటి సంస్కారం ప్రత్యక్షం అవుతూ ఉంటే ఈ సమయంలో నేను బ్రాహ్మణున్ని కాదు. క్షత్రియుడిని, తొలగించుకోవడానికి యుద్ధం చేస్తున్నాను అని భావించండి. ఇలా అప్పుడప్పుడు బ్రాహ్మణులుగా, అప్పుడప్పుడు క్షత్రియులుగా అవుతున్నారా? ఏమని పిలుచుకుంటున్నారు? క్షత్రియ కుమారులా లేక బ్రహ్మాకుమారులా? ఎవరు? క్షత్రియ కుమారులా ఏమిటి? బ్రహ్మాకుమారి, కుమారులు. రెండవ పేరు లేనేలేదు క్షత్రియ కుమారులు రండి అని ఎవరినైనా పిలుస్తున్నారా? నేను బ్రహ్మాకుమారుడిని కాదు, క్షత్రియకుమారుడిని అని అంటున్నారా? బ్రాహ్మణులు అంటే బ్రహ్మాబాబా యొక్క సంస్కారమే బ్రాహ్మణుల సంస్కారం. ఏమి చేయము ఇది నా సంస్కారం అనే మాట ఎప్పుడు పొరపాటుగా కూడా ఆలోచించవద్దు. మాట్లాడవద్దు. ఇవి సాకులు. ఈ కథలు తమని తాము విడిపించుకోవడానికి చెప్పే సాకులు. క్రొత్త జన్మ తీసుకున్నారు, క్రొత్త జన్మలో పాత సంస్కారం, పాత స్వభావం అనేవి ఎక్కడినుండి వస్తాయి? అంటే పూర్తిగా చనిపోలేదా, కొద్దిగా చనిపోయి, కొద్దిగా బ్రతికి ఉన్నారా ఏమిటి? బ్రాహ్మణ జీవితం అంటే బ్రహ్మాబాబా యొక్క అడుగుపై అడుగు ఉండాలి.

బాప్‌దాదా బాగ్యాన్ని చూసి ఇంత శ్రేష్టభాగ్యం ముందు ఆ మాట మంచిగా అనిపించదు అని చెప్తున్నారు. ఈసారి ముక్తి సంవత్సరం జరుపుకుంటున్నారు కదా ఏమి క్లాస్ చేస్తున్నారు? ముక్తి సంవత్సరం గురించి. 99 సం॥రం ముక్తి సంవత్సరమా లేక 98సం॥రం? ఈ సంవత్సరమే ముక్తి సంవత్సరం అని భావిస్తున్న వారు చేతులు ఊపండి! చేతులు ఊపటం చాలా సహజం. కానీ ఏమౌతుంది? ఇప్పుడు మంచి వాయుమండంలో కూర్చున్నారు కదా, సంతోషంలో ఊగుతున్నారు కనుక చేతులు ఊపుతున్నారు, కానీ మనస్సుతో చేతులు ఊపండి. ప్రతిజ్ఞ చేయండి – ఏది ఏమైనా కానీ ముక్తి సంవత్సరం యొక్క ప్రతిజ్ఞను వదలను అని. ఇలా ఫక్కా ప్రతిజ్ఞ చేస్తున్నారా? చూసుకుని జాగ్రత్తగా చేతులు ఎత్తండి. ఈ టి.వి.లో వచ్చినా రాకపోయినా బాప్‌దాదా దగ్గర చిత్రం వచ్చేస్తుంది. ఇలా బలహీన మాటలు నుండి కూడా ముక్తి అవ్వండి. మాట ఈవిధంగా మదురంగా, బాబా సమానంగా, సదా ప్రతి ఆత్మ పట్ల శుభాభావనతో ఉండాలి. దానినే యుక్తీయుక్త మాట అని అంటారు. నడుస్తూ, తిరుగుతూ కూడా సాధారణ మాటలు మాట్లాడకూడదు. ఎవరైనా అకస్మాత్తుగా వస్తే ఇవి మాటలా లేక ముత్యాలా అని అనుభవం చేసుకోవాలి. శుభభావనతో కూడిన మాటలు వజ్రాలు, రత్నాలతో సమానం. ఎందుకంటే బాప్‌దాదా చాలా సార్లు ఈ సైగ చేసారు – సమయప్రమాణంగా సర్వఖజానాలు జమ చేసుకోవడానికి కొద్ది సమయమే ఉంది అని. ఒకవేళ ఈ సమయంలో సమయం యొక్క ఖజానాను, సంకల్పం యొక్క ఖజానా, మాట యొక్క ఖజానా, జ్ఞానధనం యొక్క ఖజానా, యోగశక్తి యొక్క ఖజానా, దివ్యజీవితం యొక్క సర్వగుణాల ఖజానాలను జమ చేసుకోకపోతే మరలా ఇటువంటి జమచేసుకునే సమయం సహజంగా లభించదు. మొత్తం రోజంతటిలో మీ యొక్క ఈ ఒకొక్క ఖజానా యొక్క ఖాతాను పరిశీలన చేసుకోండి. ఎలా అయితే స్థూలధనం యొక్క ఖజానా ఇంత జమ చేసుకున్నాము అని పరిశీలన చేసుకుంటారు కదా అలాగే ప్రతి ఖజానా యొక్క ఖాతా పరిశీలన చేసుకోండి. అన్ని ఖజానాలు కావాలి. ఒకవేళ పాస్ విత్‌ఆనర్ అవ్వాలనుకుంటే ప్రతి ఖజానా ఎంతగా జమ చేసుకోవాలంటే 21 జన్మలు ఆ జమ చేసుకున్న ఖాతాతో ప్రాలబ్ధం అనుభవించాలి. ఇప్పుడు

Created by Universal Document Converter

సమయం ఇంకా టూ లేట్ (బాగా ఆలస్యం) యొక్క గంట మ్రోగలేదు కానీ మ్రోగనున్నది. రోజు మరియు తారీఖు చెప్పరు. అకస్మాత్తుగా టూలేట్ అని అవుట్ అయిపోతుంది. అప్పుడు ఏమి చేస్తారు? ఆ సమయంలో జమ చేసుకుంటారా? ఎంత కావాలనుకున్నా కానీ సమయం లభించదు. అందువలనే బాప్‌దాదా చాలాసార్లు సైగ చేస్తున్నారు - జమ చేసుకోండి, జమ చేసుకోండి, జమ చేసుకోండి అని. ఎందుకంటే ఇప్పుడు మీ యొక్క టైటిల్ - సర్వశక్తివాన్, శక్తివాన్ కాదు. భవిష్యత్తులో కూడా సర్వగుణసంపన్నులు కేవలం గుణసంపన్నులు కాదు. ఈ అన్ని ఖజానాలను జమ చేసుకోవటం అంటే గుణాలు మరియు శక్తులు జమ చేసుకోవటం. ఒక్కొక్క ఖజానాకి గుణం మరియు శక్తితో సంబంధం ఉంది. సాధారణ మాట కాకుండా మధురంగా మాట్లాడటం అనేది ఒక గుణం. ఇలా ప్రతి ఖజానాకి గుణం మరియు శక్తితో సంబంధం ఉంటుంది.

బాప్‌దాదాకి పిల్లలపై ప్రేమ ఉంది అందువలనే మాటిమాటికి సైగ చేస్తున్నారు. ఎందుకంటే ఈరోజు సభలో అన్ని రకాలవారు ఉన్నారు. చిన్న పిల్లలు కూడా ఉన్నారు, టీచర్స్ కూడా ఉన్నారు. ఎందుకంటే టీచర్స్ అయితే సమర్పణ అయిపోయారు. కుమారీలు కూడా ఉన్నారు, ప్రవృత్తి వారు కూడా ఉన్నారు. అన్ని రకాలవారు ఉన్నారు. అందరికీ అవకాశం ఇచ్చారు, చాలా మంచిది. పిల్లలు అయితే చాలా సమయం నుండి అడుగుతున్నారు. మాకు ఎప్పుడు అవకాశం లభిస్తుంది? అని. అవును కదా పిల్లలూ! మంచిది - అన్ని రకాల పుష్పాలతో కూడిన పుష్పగుచ్ఛం బాప్‌దాదా ఎదురుగా ఉంది. మొదట చిన్న పిల్లలు చేతులు ఎత్తండి?

**1. చిన్న పిల్లల గ్రూప్ -** పిల్లలంటే పెద్దవారికి ప్రేమ ఉంటుంది. బాబాకి కూడా పిల్లలపై ప్రేమ ఉంది. పిల్లలందరు ఈరోజు బ్రాహ్మణులు రేపు ఏవిధంగా అవుతారు? పిల్లలు చెప్పండి - రేపు ఏమి అవుతారు? (దేవత అవుతాము) మంచిది, ఏ దేవత అవుతారో తెలుసా? పిల్లలలో ఎవరూ దేవీగా అవ్వరా, అందరూ దేవతగానే అవుతారా? మంచిది, పిల్లల వలన వెలుగు వచ్చింది. మీ అందరి వెలుగు చూసి ఓహో పిల్లలూ! ఓహో!! అని అందరూ సంతోషిస్తున్నారు. కానీ ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోవాలి - పిల్లలు బ్రాహ్మణపిల్లలుగా అయ్యారంటే పెద్దవాళ్ళ భాగ్యం, పిల్లల భాగ్యం కూడా. అందువలన బాబా యొక్క తోడుని ఎప్పుడూ మర్చిపోకూడదు. మాయ ఎంతగా ఆకర్షించినా కానీ బాబాని మర్చిపోకూడదు. మంచిది. పిల్లలందరూ రోజూ క్లాస్‌కి వెళ్తున్నారా లేక ఆదివారం, ఆదివారం వెళ్తున్నారా? (రోజూ క్లాస్‌కి వెళ్ళేవారు చేతులు ఎత్తారు) వీరందరు రోజూ వెళ్ళేవారు, చాలా మంది ఉన్నారు. మంచిది - టి.వి చూస్తున్నారా? అందరూ నవ్వుతున్నారు. ఒకవేళ మంచి విషయాలు చూస్తే సరే కానీ చెడు విషయాలు చూడటం మంచిది కాదు. ఎప్పుడైనా మేము టి.వి చూసినా కానీ చెడు విషయాలు చూడము అని ఈరోజు సంకల్పం చేయండి. ఎప్పుడైనా టి.వి చూస్తున్నప్పుడు చెడు విషయాలు వస్తే బంద్ చేసేస్తాము అని ప్రతిజ్ఞ చేయండి. చేయగలరా? టి.వి.లో చెడు విషయాలు చూడటంలేదు అనేవారు చేతులు ఎత్తండి! చాలా తక్కువ మంది ఉన్నారు. పిల్లల టీచర్ ఎవరు? టీచర్స్ పిల్లల యొక్క చార్ట్ చూడాలి. పిల్లలందరు ముక్తి సంవత్సరం జరుపుకుంటారా? సత్యమైన మనస్సుతో చేతులు ఎత్తండి? దాదీలు మీకు అవకాశం ఇచ్చారు కదా మరి వారికి ధన్యవాదాలు చెప్పారా? చెప్పారా, లేదా? చెప్తే మంచిదే లేకపోతే రేపు ప్రేమతో దాదీలకు ధన్యవాదాలు చెప్పండి, ఎందుకంటే దాదీలు అవకాశం ఇచ్చారు కదా! మేము కూడా ముక్తి సంవత్సరం జరుపుకుంటాము అని ప్రతిజ్ఞ చేయండి. [illegible]

Created by Universal Document Converter

రాకూడదు. క్రోధంలోకి రాకూడదు. బాప్‌దాదాకి తెలుసు - కొంతమంది చిన్న పిల్లలు ప్రతిజ్ఞలో పెద్దవారికంటే ముందుకి వెళ్ళిపోతారు. కనుక అందరు ముందుకు వెళ్ళి చూపించాలి. మంచిది, పిల్లల యొక్క సభ కూడా మంచిగా ఉంది.

**2. కుమారీల గ్రూప్ -** కుమారీలు చాలామంది ఉన్నారు. (2000 మంది కుమారీలు వచ్చారు) మంచిది కుమారీలు ధైర్యం పెట్టుకున్నారు, మంచిది. కుమారీల గురించి బాప్‌దాదా ఎప్పుడూ అదృష్టవంత జీవితం అని అంటారు. చూడండి - కుమారులు అంటారు - కుమారీ టీచర్ అయితే సెంటర్‌కి వెళ్ళగానే దీదీ -దీదీ అని పిలుస్తారు, కుమారులు ఎంత పాతవారైనా కానీ దాదా - దాదా అని అనరు అని. కుమారీలకు ట్రైనింగ్ అవ్వగానే సెంటర్‌లో ఉండే అవకాశం లభిస్తుంది, కానీ కుమారులు సెంటర్ సంభాళిస్తాం అంటే దాదీలు ఆలోచిస్తారు. అంటే కుమారీల భాగ్యం చాలా సహజంగా తయారై ఉంది. కుమారీ ట్రైనింగ్ చేయగానే, యోగ్యంగా అవ్వగానే కట్నంగా సెంటర్ లభిస్తుంది. కనుక కుమారీ జీవితం ఎంత శ్రేష్టమైనది. ఎంత స్వర్ణిమ అవకాశమో ఆలోచించండి. ఒకవేళ ఇప్పటినుండి సేవాధారిగా కాకపోతే భవిష్యత్తులో ఏమి అవుతారు? సేవాధారులు ఉవరితో కలుస్తారు? ఎవరైతే సేవ చేస్తారో వారితో కలుస్తారు. అందువలన కుమారీలు చాలా త్వరత్వరగా తమ జీవితాన్ని నిర్ణయించుకోవాలి. కానీ బాప్‌దాదా కుమారీలకు ఒక విషయం సదా చెప్తారు - సత్యమైన సేవాధారి కుమారీ ఎవరు అంటే సదా శక్తిరూపంగా ఉండే కుమారి అని. ఒకవేళ నిమిత్త సేవాధారి శక్తిశాలిగా లేకపోతే ఇతరులను శక్తిశాలిగా చేయలేరు. కుమారీలు శక్తిశాలిగా ఉండాలి, కోమలంగా ఉండకూడదు. 1. కోమలత 2. ఎవరో ఒకరి ప్రభావంలోకి రావటం అంటే జ్ఞానం యొక్క ప్రభావం వేసేవారిగా కాకుండా ఇతరుల ప్రభావంలో ప్రభావితం అయిపో తున్నారు. ఈ ఒక్క విషయంలోనే కుమారీల గురించి దాదీలకు భయం అనిపిస్తుంది. బాబాకి ప్రబావితం చేయడానికి నిమిత్తం అయ్యారు కానీ స్వయమే ప్రభావితం అయిపోతే ఫలితం ఏమి వస్తుంది? బాప్‌దాదా చెప్పగానే కుమారీలు అలాగే అంటున్నారు, వెళ్తాము అంటున్నారు, కానీ ఇప్పుడు సమయం అనుసరించి సెంటర్‌ని నిర్విఘ్నంగా చేసే శక్తిశాలి కుమారీలు కావాలి. నిర్విఘ్నం అనే సర్టిఫికెట్ స్వయం నుండి తీసుకోవాలి మరియు సహయోగుల నుండి కూడా తీసుకోవాలి. ఇలాంటి కుమారీలేనా లేక కొద్దిగా వస్తువులకు లేదా వ్యక్తులకు ప్రభావితం అయ్యేవారా? ఎవరు, ఏమి ఆలోచిస్తున్నారు? నిర్విఘ్న కుమారీ, విఘ్నవినాశకకుమారీ, బలహీనులను శక్తిశాలిగా చేసే కుమారీలు బాప్‌దాదాకి కావాలి. అంతే కానీ బాప్‌దాదా మరియు దాదీలు సహయోగులుగా పంపిస్తే మీరు సహయోగులకు బదులుగా తలనొప్పిగా (హ్యాండ్ - హెడేక్) తయారు కాకూడదు. అటువంటి కుమారీలుగా కాకూడదు. ఏమని భావిస్తున్నారు? మేము విఘ్నవినాశకులు అయ్యి ఉంటాము అని ఈవిధమైన కుమారీలు తయారేనా? ఎవరైతే ఇలా తయారు అవుతారో వారు చేతులు ఎత్తండి? మనస్సుతో ఎత్తుతున్నారా లేక సంఘటనలో సిగ్గుపడి ఎత్తడంలేదు కదా? ఇలా విఘ్నవినాశకులు అయ్యి సెంటర్‌కి వెళ్తాము అంటారో వారు ఒకసారి లేచి నిల్చోండి, మిగిలినవారు కూర్చోండి. 18 సంవత్సరాలు దాటినవారు మేము విఘ్నవినాశకులు అయ్యి సెంటర్‌కి వెళ్ళడానికి తయారుగా ఉన్నాము అన్నవారు లేచి నిలబడండి. వీరందరు విఘ్నవినాశక నిమిత్తసేవాధారులేనా?(అవును) ఫోటో తీయండి. మరలా దాదీలకు ఈ క్యాసెట్ ఇవ్వాలి. మరలా మీరు నోట్ చేసుకోవాలి - ఏమేమి? అని. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

Created by Universal Document Converter

కుమారీలకు బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు, కానీ కుడిభుజంగా అవ్వాలి కానీ ఎడమభుజంగా కాదు. మంచిది!

**3. గీతాపాఠశాలల వారి గ్రూప్ –** గీతాపాఠశాలల వారు చేతులు ఎత్తండి! లేచి నిల్చుని చేతులు ఊపండి (సుమారు 4000 మంది అన్నయ్యలు, అక్కయ్యలు ఉన్నారు) చాలామంది ఉన్నారు. గీతాపాఠశాలలకు నిమిత్తమైన పిల్లలను కూడా బాప్‌దాదా నిమిత్త సేవాధారులు అని అంటారు. మీ కుటుంబాన్ని కూడా సంభాళిస్తున్నారు మరియు అలౌకిక సేవ కూడా నిమిత్తం అవుతున్నారు అంటే రెండు పనులు చేస్తున్నారు. కానీ గీతాపాఠశాలలకు నిమిత్తమైన ఆత్మల యొక్క విశేషత ఏమిటంటే సదా స్వయాన్ని ప్రతి కార్యంలో నిమిత్తంగా భావించి నడవటం. ఎందుకంటే బాప్‌దాదా చూసారు. గీతాపాఠశాలలు తెరిచేవారు రకరకాల సంకల్పాలతో తెరుస్తున్నారు లేక నడిపిస్తున్నారు. కొందరు సత్యమైన మనస్సుతో సేవ కోసం గీతాపాఠశాలలు తెరుస్తున్నారు కానీ కానీ వృద్ధి అయిన తర్వాత కొందరికి అక్కడక్కడ భావనలు కల్తీ అయిపోతున్నాయి బాప్‌దాదా చూస్తున్నారు – కొంతమంది గీతాపాఠశాలలను తమ కుటుంబపాలన కోసం కూడా తెరుస్తున్నారు, కుటుంబపాలన కూడా అవుతుంది మరియు నిమిత్తంగా సేవ కూడా జరుగుతుంది అని. కానీ గీతాపాఠశాల అంటే నిమిత్తంగా అయ్యి సేవ చేయటం ఎందుకంటే ఏ ఆత్మలైనా కానీ బాబా స్నేహం కారణంగా వస్తారు అందువలన నిమిత్తులై కార్యవ్యవహారాన్ని నడిపించటం చాలా అవసరం. ఒకే ఒక నిస్వార్థ సేవాభావనతో చేసేవారిదే సత్యమైన గీతాపాఠశాల. బాప్‌దాదా ఇలా శుభభావనతో గీతాపాఠశాల నడిపించేవారిని చూసి తమ సమయాన్ని సఫలం చేసుకుంటున్నారు అని చాలా సంతోషిస్తున్నారు. అదే శుద్ధ భావనతో డబల్ కార్యాన్ని సంభాళిస్తున్నారు, మరే భావన యొక్క కల్తీ వారిలో లేదు. పేరు యొక్క భావన, లౌకిక కుటుంబ పాలన యొక్క భావన ఏదీ ఉండదు. ఇటువంటి శుద్ధభావన, సేవా భావన గల నిమిత్త ఆత్మలకు బాప్‌దాదా చాలా – చాలా – చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు – మంచిగా ఉన్నారు మరియు మంచిగానే ఉంటారు అని. కానీ పరిశీలించుకోండి – ఏ భావన కలవకూడదు. సేవా భావన తప్ప మరే భావన రానివ్వకూడదు. సేవ చేస్తున్నారు అంటే అనేకాత్మల కళ్యాణం చేస్తున్నారు. ఇంకా ఏమి చూశారంటే గీతాపాఠశాలల వారి విశేషత ఏమిటంటే కుటుంబంలో ఉండేవారిని చూసి కుటుంబంలో ఉండేవారు ధైర్యం చేస్తున్నారు. సెంటర్‌లో వారిని చూసి మేము కూడా ఇలా వదిలివేయాలేమో అనుకుంటున్నారు కానీ కుటుంబంలో ఉంటూ సేవకి నిమిత్తమైన పిల్లలను చూసి కుటుంబంలో ఉండేవారికి మరింత ధైర్యం, ఉత్సాహ, ఉల్లాసాలు వస్తున్నాయి. అందువలన బాప్‌దాదా గీతాపాఠశాలల వారికి కూడా చాలా – చాలా సేవ యొక్క శుభాకాంక్షలు, ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఒక చేయి యొక్క చప్పట్లు కొట్టండి. మంచిది!

**4. సమర్పణ అయిన టీచర్స్ యొక్క గ్రూప్ –** మంచిగా చేసారు, ధైర్యం పెట్టుకుని సేవకి నిమిత్తంగా అయ్యే ప్రత్యక్షత స్టేజ్‌పైకి తీసుకువచ్చారు. బాబా వారిగా అవ్వటం మరియు బాబా చేతికి చేయి ఇచ్చే మహోత్సవం 5-6 సంవత్సరాల ముందే అయిపోయింది కానీ ఇప్పుడు చేతిలో ఉన్న చేతిని ఎవరూ విడిపించలేని విధంగా గట్టిగా పట్టుకోవాలి. అందువలనే బాప్‌దాదా సమర్పణ అయిన టీచర్స్‌కి శుభాకాంక్షలు ఇస్తున్నారు – సదా చేతిలో చేయి, తోడుగా వెనువెంట ఉంటూ విజయీమాల మెడలో వేసుకోండి. ఇప్పుడు ఏ స్థితిలో ఉంటున్నారో ఆ స్థితిని మరియు

Created by Universal Document Converter

స్వయాన్ని నిర్విఘ్నంగా తయారు చేసుకోవాలి. ఏ విఘ్నం యొక్క రిపోర్ట్ రాకూడదు. స్వ పురుషార్థంలో కూడా విఘ్నరూపంగా అవ్వకూడదు. కొన్నిసార్లు బాహ్యంగా ఏ విఘ్నాలు లేకపోయినా కానీ మనస్సులో అయితే వస్తాయి కదా! కనుక మనస్సు ద్వారా కూడా విఘ్నం రాకూడదు, సహయోగుల ద్వారా విఘ్నం ఉండకూడదు, విద్యార్థుల ద్వారా కూడా ఏ విఘ్నం ఉండకూడదు అంటే స్వయం నిర్విఘ్నం, సేవాకేంద్రం నిర్విఘ్నం, సహయోగులు నిర్విఘ్నం. ఈ మూడు సర్టిఫికెట్స్ ఈ ముక్తి సంవత్సరంలో తీసుకోవాలి. అంగీకారమేనా? ఇతరులు విఘ్నం వేస్తే ఏమి చేస్తారు? మీరయితే నిర్విఘ్నంగా ఉంటారు కానీ ఇతరులు ఎవరైనా విఘ్నం వేసేవారు ఉంటే ఏమి చేస్తారు? విఘ్నవినాశకులుగా అవుతారా? సమర్పణా సమారోహం అంటే సంపూర్ణతా సమారోహం. కేవలం సమర్పణా సమారోహాన్ని స్మృతి ఉంచుకోవడమే కాదు. అది కూడా స్మృతి ఉంచుకోవాలి. కానీ సమయప్రమాణంగా ఇప్పుడు సంపూర్ణతా మహోత్సవాన్ని జరుపుకోవాలి. ఇంత ధృఢనిశ్చయం యొక్క కంకణాన్ని కట్టుకుని వెళ్ళాలి. బాప్‌దాదా టీచర్స్ అందరికీ చెప్తున్నారు - దేశం యొక్క, విదేశాల యొక్క టీచర్స్ అందరూ చేతులు ఎత్తండి? మంచిది. ఈరోజు విదేశీయులు కూడా చాలా మంది ఉన్నారు. విదేశీ సెంటర్స్ వారికి సుస్వాగతం!

మంచిది - బాప్‌దాదాకి టీచర్స్ పట్ల ఒక శుభభావన ఉంది, చెప్పనా? కేవలం వింటారా లేక చేస్తారా? కేవలం ఆలోచిస్తారా లేక స్వరూపంగా అవుతారా? వింటాము, చేస్తాము ... అంటే మంచిది, చాలా చిన్న శుభభావన. పెద్ద విషయం కూడా కాదు, చాలా చిన్న విషయం. దాదీ సందేశం పంపించారు కదా - ఇప్పుడు సేవాకేంద్రాలన్నీ నిర్విఘ్నంగా అయిపోవాలి దాని భాధ్యులు టీచర్స్. ఇప్పటివరకు టీచర్స్ నుండి ఫిర్యాదులు వస్తున్నాయి, దాదీల దగ్గర ఆ ఫైల్ ఉంది కదా! ఆఫీసులో ఉండే ఈషు అక్కయ్య చెప్తున్నారు - సెంటర్స్ నుండి ఎన్ని పనికిరాని ఉత్తరాలు వస్తున్నాయి అంటే వాటితో చెత్తడబ్బా నిండిపోతుంది అని. అవును కదా? అవి చదవడానికి సమయం పడుతుంది, తర్వాత చించటంలో కూడా సమయం పడుతుంది. తిరిగి చెత్తడబ్బాలో వేయడంలో కూడా సమయం పడుతుంది. ఈ శ్రమ అంతా వ్యర్థం కదా! అందువలన బాప్‌దాదా యొక్క శుభభావన ఏమిటంటే టీచర్స్ అందరూ బాబాకి కుడిభుజాలు, ఎడమ భుజాలు కాదు. కుడిభుజాలు అయినటువంటి వారు ఉండే స్థానం నుండి లేదా సేవాకేంద్రం నుండి చెత్త డబ్బా నిండేవిధంగా సమాచారం వస్తే బావుంటుందా? బావుంటుందా, బావుండదో చెప్పండి? మేము ఈ సంవత్సరం ప్రతి ఒక్కరం స్వయం యొక్క విఘ్నవినాశకులుగా, సెంటర్ విఘ్నవినాశకులుగా, మరియు సహయోగులు విఘ్నవినాశకులుగా అయ్యే మూడు సర్టిఫికెట్స్ తీసుకుంటాం, ఈ మూడు సర్టిఫికెట్స్ తీసుకోవడానికి మేము తయారుగా ఉన్నాము అనే టీచర్స్ చేతులు ఎత్తండి! సెంటర్స్‌లో ఉండే అన్నయ్యలు కూడా చేతులు ఎత్తండి? (అందరు చేతులు ఎత్తారు) కృతజ్ఞతలు.

ఇప్పుడు వేస్ట్ పేపర్ బాక్స్ ఖాళీగా ఉంటుంది. చదవవలసిన అవసరం ఉండదు. ఈషు అక్కయ్య చెప్తున్నారు - లెటర్స్ తెరిచి, తెరిచి చేతులు అలసిపోతున్నాయి అని. అందువలన ఇక్కడ కూర్చుని ఉన్నా కానీ, విదేశంలో ఉండి వింటున్నా, దేశంలో వింటున్నా, మురళి వింటున్నా కానీ మొత్తం విశ్వంలో ఉన్న టీచర్స్ పట్ల బాప్‌దాదాకి ఇదే శుభభావన ఉంది-ఈ సంవత్సరం ఏ కంప్లైట్స్ రాకూడదు అని. ఫిర్యాదుల ఫైల్ సమాప్తి అయిపోవాలి. బాప్‌దాదా దగ్గర కూడా చాలా ఫైల్స్ ఉన్నాయి. ఈ సంవత్సరం ఫిర్యాదుల ఫైల్ సమాప్తి అయిపోవాలి. అందరూ శుద్ధంగా

Created by Universal Document Converter

(ఫైన్) అయిపోవాలి. శుద్ధం నుండి పరిశుద్ధం కూడా అయిపోవాలి (ఫైన్ - రిఫైన్) ఇష్టమే కదా? ఎవరు ఎలా ఉన్నా కానీ వారితో నడిచే విధిని నేర్చుకోండి. ఎవరు ఏమి చేస్తున్నా కానీ మాటిమాటికి విఘ్నరూపమై ఎదురుగా వస్తున్నా కానీ ఆ విఘ్నాలలో సమయం ఉపయోగించటం కూడా ఎంతవరకు? వీటికి యొక్క సమాప్తి సమారోహం కూడా జరగాలి కదా? కనుక వీరు ఇలా చేస్తున్నారు అని ఇతరులను చూడకూడదు. నేను ఏమి చేయాలి? అని అనుకోవాలి. వారు పర్వతం అయితే దాని నుండి మీరే తప్పుకోవాలి కానీ పర్వతం తప్పుకోదు. వీరు మారితే నేను మారతాను అని అనుకోవటం అంటే పర్వతం తొలగితే నేను ముందుకు వెళ్తాను అనటం. అప్పుడు పర్వతం తొలగదు, మీరు  గమ్యానికి చేరుకోలేరు. ఒకవేళ ఆ ఆత్మ పట్ల మీకు శుభభావన ఉంటే వారికి సైగ చేసారు మరియు మనస్సు, బుద్ధితో ఖాళీ అయిపోండి.  స్వయం ఆ విఘ్న స్వరూపంగా అయిన వారి ఆలోచనల్లో పడకండి. నెంబర్‌వారీ కనుక స్థితి కూడా నెంబర్‌వారీగానే ఉంటుంది కానీ మనం నెంబర్‌వన్‌గా అవ్వాలి. ఇలా స్వయం పరివర్తన అయ్యి విఘ్నం లేదా వ్యర్ధ సంకల్పాలు నడిపించే ఆత్మల పట్ల శుభ భావన పెట్టుకుంటూ నడవండి. కొద్దిగా సమయం పడుతుంది, కొద్దిగా శ్రమ అనిపిస్తుంది కానీ ఆఖరుకి స్వ పరివర్తన అయిన వారికి విజయీమాల మెడలో పడుతుంది. శుభభావనతో వారిని పరివర్తన చేయగలిగితే చేయండి లేకపోతే సైగ చేయండి, మీ భాధ్యత పూర్తి చేయండి మరియు స్వయం పరివర్తన అయ్యి ముందుకు ఎగిరిపోండి. ఈ విఘ్నరూపం కూడా  తగుల్పాటు యొక్క బంగారు దారం. ఇది కూడా ఎగరనివ్వదు. ఇది చాలా లోతైన మరియు సత్యత అనే పరదాలో ఉన్న దారం. ఇది సత్యమైన విషయమే కదా అని అనుకుంటారు. ఇలా జరగకూడదు అనుకుంటారు. కానీ ఎప్పటివరకు  చూస్తూ ఉంటారు, ఎప్పటి వరకు ఆగుతూ ఉంటారు? ఇప్పుడు మిమ్మల్ని మీరు లోతైన దారాల నుండి కూడా ముక్తి చేసుకోండి. ముక్తి సంవత్సరం జరుపుకోండి. అందువలన పిల్లల యొక్క ఆశలు, ఉత్సాహ,ఉల్లాసాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటి కార్యక్రమాలు జరిపి బాప్‌దాదా పూర్తి చేస్తున్నారు. కానీ ఈ సంవత్సరం యొక్క అంతిమ కార్యక్రమం - ముక్తి సంవత్సరం యొక్క కార్యక్రమం. ఫంక్షన్‌లో దాదీలకు కూడా బహుమతి ఇస్తారు. బాప్‌దాదాకి అయితే ఈ ముక్తి సంవత్సరం యొక్క ఫంక్షన్‌లో సంపూర్ణత అనే బహుమతి ఇవ్వాలి. మంచిది!

బాప్‌దాదా అన్ని సేవాకేంద్రాలకు సేవ కోసం డైరెక్షన్ ఇస్తున్నారు - సెప్టెంబరు మరియు అక్టోబర్ ఈ రెండు నెలలు పెద్ద, పెద్ద కార్యక్రమాలు చేయండి. ధ్వనిని ఎంతగా వ్యాపింప చేయగలరో అంతగా వ్యాపింపచేయండి. అన్ని మూలల ధ్వనిని వ్యాపింపచేయండి. ఏ మూల మిగిలిపోకూడదు. పెద్ద, పెద్ద ప్రోగ్రామ్స్‌లో కూడా లక్ష్యం పెట్టుకోండి - వచ్చిన వారు కేవలం విని వెళ్ళిపోవటం కాదు, తయారవ్వాలనే శుభకోరికతో వెళ్ళాలి, ఇలాంటి విధిని తయారుచేయండి. ఏదోకటి అనుభవం చేసుకుని వెళ్ళాలి. వర్తమాన సమయంలో నలువైపుల వాయుమండలం కూడా సహయోగిగా ఉంది కనుక సహజంగా సఫలత లభించే సమయం. కనుక ధ్వనిని బాగా వ్యాపింపచేయండి మరియు వెనువెంట ఏవైతే చిన్న, చిన్న స్థానాలు ఉన్నాయో, పెద్ద కార్యక్రమాలు చేసే ధైర్యం లేనటువంటి చోట చిన్న, చిన్న గ్రూప్స్ అంటే 10 - 12 మంది ఉన్నా కానీ యోగశిబిరం యొక్క కార్యక్రమం పెట్టండి. ఒకవేళ స్థానం లేకపోయినా కానీ దగ్గరలో ఉన్న ఏదోక స్థానం తీసుకోగలిగితే తీసుకోండి, ఒకవేళ అది కూడా లేకపోతే ఒక రోజు అయినా

Created by Universal Document Converter

యోగశిబిరం పెట్టండి. శెలవు రోజు ఒక్కరోజు పెట్టినా కానీ వారికి మంచిగా అనుభవం అవుతుంది అప్పుడు తమకు తాముగానే రెండవ ఆదివారం కూడా వస్తాం అని అంటారు. యోగశిబిరం కూడా విద్యార్థులను తయారు చేస్తుంది. కాన్ఫరెన్స్‌లు మరియు స్నేహ కలయిక, చిన్న, చిన్న స్నేహ కలయికలు కూడా ఆత్మలను సమీపంగా తీసుకువస్తాయి కానీ పెద్ద కార్యక్రమం ప్రభావితం చేస్తుంది. పేరు ప్రసిద్ధి అవుతుంది. ప్రచారం కూడా బాగా అవుతుంది కనుక రెండూ అవసరమే. చిన్న స్థానాలు మరియు చిన్న సెంటర్స్‌లో చిన్న, చిన్న స్నేహ కలయికలు పెట్టుకోండి లేక చిన్న యోగశిబిరం యొక్క కార్యక్రమం పెట్టుకోండి. దానితోపాటు సమయం సహజంగా లభించినప్పుడు అంటే వాతావరణం అనుసరించి, సౌకర్యాలను అనుసరించి సహజ సమయంలో ఒక నెల ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క స్వ ఉన్నతి గురించి, సర్వ ఖజానాలను జమ చేసుకునే అభ్యాసం యొక్క భట్టీ పెట్టుకోవాలి. ఒక నెల స్వ ఉన్నతి కోసం కేటాయించుకోవటం చాలా అవసరం. దీనిలో కొంచెం నవీనత ఉండాలి. ఇప్పటి వరకు జరిగిన భట్టీలు మంచిగానే జరిగాయి, కానీ ఇప్పుడు వాటిలో ఏదోక కొత్తదనాన్ని జోడించండి కొంచెం సమయం అంతర్ముఖత యొక్క మౌనం, మనసు యొక్క మౌనం కూడా ఉండాలి. నోటి యొక్క మౌనం అయితే ప్రపంచం వారు కూడా పెట్టుకుంటున్నారు కానీ వ్యర్థ సంకల్పాల నుండి మనస్సు మౌనంగా ఉండాలి. ట్రాఫిక్ కంట్రోల్ చేసేటప్పుడు వ్యర్థాన్ని ఎలాగైతే కంట్రోల్ చేస్తున్నారో అదేవిధంగా మధ్యమధ్యలో ఒకరోజు మనస్సు యొక్క వ్యర్థం యొక్క ట్రాఫిక్ కంట్రోల్ చేయండి.

జ్ఞాన మననంతో పాటు, శుభభావన, శుభకామన యొక్క సంకల్పాలు, శక్తి నిచ్చే అభ్యాసం ఈ మనస్సు యొక్క మౌనం లేదా ట్రాఫిక్ కంట్రోల్ మధ్యమధ్యలో ఒకరోజు విశేషంగా చేయండి. ఒకవేళ ఎవరికైనా శెలవు దొరకకపోయినా వారంలో ఒక రోజు శెలవు ఉంటుంది కదా దానిని అనుసరించి మీ మీ స్థానాలలో ప్రోగ్రామ్ నిర్ణయించుకోండి. కానీ ఒక నెల విశేషంగా ఏకాంతవాసి మరియు ఖజానాల పొదుపు యొక్క ప్రోగ్రామ్ తప్పక చేయండి. ఏక్‌నామీ మరియు ఎకానమీ. బాప్‌దాదా తన నియమ ప్రమాణంగా నవంబర్ నుండి వస్తారు. ఈ రథం యొక్క ధృఢసంకల్పం, ధైర్యం మరియు సంభాళన ద్వారా ఈ సంవత్సరం నిర్విఘ్నంగా సమాప్తి అయిపోయింది మరియు ఇంకా అవుతుంది. ఇప్పుడు కూడా పిల్లలకు ఉత్సాహం ఉంది, రథం తయారుగా ఉంటే రథికుడు రావడానికి ఏమిటి! కానీ మధ్యమధ్యలో విశ్రాంతి కూడా తీస్కోకోవాలి. రథానికి విశ్రాంతి కూడా ఇవ్వాలి అంతే కానీ ఎక్కువ పనిలో ఉపయోగించకూడదు. విశ్రాంతి సమయంలో విశ్రాంతి, సేవ సమయంలో సేవ చేయాలి. అమృతవేళ ముఖ్యంగా ప్లానింగ్ బుద్ధి గల ఆత్మలను బాప్‌దాదా కార్యానికి నిమిత్తం చేస్తారు, వారికి కొత్త, కొత్త సేవా విధులు టచ్ అవుతాయి. కేవలం మీ బుద్ధిని బాబాకి అర్పణ చేసి కూర్చోండి. బుద్ధివాన్ అయిన బాబా మీ బుద్ధికి టచ్ చేస్తారు. ప్లానింగ్ బుద్ధి ఆత్మలకు ఈ వరదానం లభించవలసిందే. కనుక నిమిత్తంగా అవ్వండి.

**నలువైపుల ఉన్న పరమాత్మ పాలన, చదువు మరియు శ్రీమతం యొక్క భాగ్యాన్ని అధికారులైన విశేష ఆత్మలకు, సదా ఆలోచించడం మరియు స్వరూపంగా అవ్వటం రెండింటినీ సమానంగా చేసే బాబా సమాన ఆత్మలకు, సదా పరమాత్మ యొక్క శక్తి ద్వారా స్వయంలో, సేవలో సహజ సఫలత పొందే నిమిత్త సేవాధారి పిల్లలకు, సదా బాబాని కంబైండ్‌గా అనుభవం చేసుకునేవారికి, సదా తోడుని నిలుపుకునే సహచరి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

## బాబాతో, సేవతో, పరివారంతో ప్రేమ పెట్టుకోండి అప్పుడు శ్రమ నుండి విడిపించబడతారు ..... 24-2-98

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరు తమ తండ్రి యొక్క జయంతిని జరుపుకోవడానికి వచ్చారు. సన్ముఖంగా కూర్చున్నా, ఆకారీ రూపంలో బాబా ఎదురుగా ఉన్నా కానీ బాబా పిల్లలందరినీ చూస్తున్నారు - ఒకవైపు బాబా మిలనం యొక్క సంతోషం; రెండవవైపు త్వరత్వరగా బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూస్తూ కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎలా అయితే పిల్లలు బాబా యొక్క జయంతి జరుపుకోవడానికి మూలమూలల నుండి, దూరదూరాల నుండి వచ్చారో అదేవిధంగా బాబా కూడా పిల్లల యొక్క జన్మదినం జరుపుకోవడానికి వచ్చారు. అందరికంటే దూరదేశం వారు ఎవరు? బాబాయా లేక మీరా? మీరు అంటారు - మేము చాలా దూరదేశం నుండి వచ్చాము అని, కానీ నేను మీ కంటే దూరదేశం నుండి వచ్చాను అని బాబా అంటారు. మీకు సమయం పడుతుంది కానీ బాబాకి సమయం పట్టదు. మిమ్మలందరినీ రైలు లేదా విమానం తీసుకురావాలి కానీ బాబా కేవలం రథం ఆధారం తీసుకోవలసి ఉంటుంది. కేవలం మీరే బాబా యొక్క పుట్టినరోజు జరుపుకోవడానికి రాలేదు,బాబా కూడా ఆది సహయోగి బ్రాహ్మణ ఆత్మల యొక్క, వెంటే జన్మ తీసుకున్న పిల్లల యొక్క పుట్టినరోజు జరుపుకోవడానికి వచ్చారు. ఎందుకంటే బాబా ఒంటరిగా అవతరించరు, బ్రహ్మ మరియు బ్రాహ్మణపిల్లలతో కలిసి దివ్యజన్మ తీసుకుంటారు అంటే అవతరిస్తారు. బ్రాహ్మణులు లేకుండా బాబా ఒక్కరే యజ్ఞాన్ని రచించలేరు. యజ్ఞం రచించి, బ్రహ్మ ద్వారా బ్రాహ్మణులను రచించారు, అప్పుడే మీరందరు జన్మించారు. కనుక రెండు సంవత్సరాల వారైనా, రెండునెలలు వారైనా మీ అందరికీ కూడా దివ్య బ్రాహ్మణజన్మ యొక్క శుభాకాంక్షలు. ఈ దివ్యజన్మ ఎంతో శ్రేష్ఠమైనది! ప్రతి ఒక్క దివ్య బ్రాహ్మణ ఆత్మ యొక్క మెరిసే భాగ్యరేఖను చూసి బాబా కూడా సంతోషిస్తున్నారు. ఓహో! వజ్రతుల్య జీవితం కలిగిన బ్రాహ్మణ ఆత్మలు ఓహో!! అని పాడుతున్నారు. ఓహో! ఓహో!! కదా. ఓహో పిల్లలుగా బాబా తయారుచేసారు. ఈ అలౌకిక జన్మ బాబాకి కూడా అతీతమైనది మరియు పిల్లలైన మీకు కూడా అతీతం మరియు ప్రియమైనది కదా! బాబా ఒక్కరికే ఈవిధమైన జన్మ మరియు జయంతి ఉంటుంది, మరెవ్వరికీ ఈవిధమైన జన్మదినం లేదు మరియు ఉండదు. నిరాకారుడు మరియు తీసుకునేది దివ్యజన్మ. మిగిలిన ఆత్మలందరు తమ తమ సాకార శరీరాలతో జన్మ తీసుకుంటారు. కానీ నిరాకారి తండ్రి యొక్క జన్మ పరకాయ ప్రవేశం ద్వారా జరుగుతుంది. కల్పమంతటిలో ఇటువంటి విధితో ఎవరి జన్మ అయినా ఉందా? బాబా ఒక్కరికే ఇటువంటి అతీత జన్మ ఉంటుంది. దీనిని శివజయంతి రూపంలో భక్తాత్మలు కూడా జరుపుకుంటూ వస్తున్నారు. ఈ దివ్య జన్మ యొక్క గొప్పతనం మీకే తెలుసు, భక్తులకు కూడా తెలియదు. కానీ వారు విన్న దానిని అనుసరించి ఉన్నతోన్నతంగా భావించి జరుపుకుంటూ వస్తున్నారు. పిల్లలైన మీరు కేవలం జరుపుకోవడమే కాదు, జరుపుకోవటంతో పాటు స్వయాన్ని బాబా సమానంగా కూడా తయారు చేసుకుంటున్నారు. అలౌకిక దివ్యజన్మ యొక్క గొప్పతనాన్ని తెలుసుకుంటున్నారు! మరెవ్వరికీ కూడా తండ్రితో పాటు పిల్లల యొక్క జన్మ జరగదు కానీ శివజయంతి అంటే బాబా యొక్క దివ్యజన్మతో పాటు పిల్లల యొక్క జన్మ కూడా! అలాగే

Created by Universal Document Converter

వజ్రోత్సవం జరుపుకున్నారు కదా! అంటే తండ్రితో పాటూ పిల్లల యొక్క దివ్యజన్మ కూడా. కేవలం ఈ జయంతినే వజ్రతుల్య జయంతి అంటారు కానీ వజ్రతుల్య జయంతి జరుపుకుంటూ స్వయం కూడా వజ్రతుల్య జీవితంలోకి వస్తున్నారు. ఈ రహస్యం పిల్లలందరికీ బాగా తెలుసు మరియు ఇతరులకు కూడా చెప్తూ ఉంటారు. బాబా యొక్క దివ్యజన్మ యొక్క గొప్పతనాన్ని ఎంత ఉత్సాహ ఉల్లాసాలతో జరుపుకుంటూ ఉన్నారో బాప్‌దాదా వార్తలు వింటూ ఉంటారు, చూస్తూ ఉంటారు కూడా. నలువైపుల ఉన్న సేవాధారి పిల్లల యొక్క ధైర్యానికి ఫలితంగా బాప్‌దాదా సహాయం చేస్తూ ఉంటారు. పిల్లల యొక్క ధైర్యం మరియు బాబా యొక్క సహాయం.

ఈరోజుల్లో బాప్‌దాదా దగ్గరికి పిల్లలందరి యొక్క ఒక స్నేహ సంకల్పం ఎక్కువగా చేరుకుంటుంది అది ఏమిటంటే ఇప్పుడు త్వరత్వరగా బాబా సమానంగా తయారు అవ్వాల్సిందే అని. బాబా కూడా చెప్తున్నారు – ఏ మధురమైన పిల్లలూ! తయారవ్వవలసిందే. ప్రతి ఒక్కరికి ఈ దృఢ నిశ్చయం ఉంది కానీ మేము తయారవ్వకపోతే ఇంకెవ్వరు అవుతారు అని దానిపై మరింత ధ్యాస పెట్టండి. మేమే అయ్యాము, మేమే అవుతాము మరియు ప్రతి కల్పం మేమే తయారవుతాం అని పక్కా నిశ్చయం ఉంది కదా?

డబల్ విదేశీయులు కూడా శివజయంతి జరుపుకోవడానికి వచ్చారా? మంచిది, డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి! బాప్‌దాదా చూస్తున్నారు – విశ్వంలో ఏ మూల మిగిలిపోకూడదు అని డబల్ విదేశీయులకు ఇదే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. భారతదేశం వారికి అయితే సేవ కొరకు చాలా సమయం లభించింది మరియు భారతవాసీయులు గ్రామగ్రామానికి సందేశం ఇచ్చారు. కానీ డబల్ విదేశీయులకు సేవా సమయం భారతవాసీయుల కంటే తక్కువ లభించింది. అయినా కానీ ఉత్సాహ ఉల్లాసాల కారణంగా బాప్‌దాదా ఎదురుగా సేవ యొక్క మంచి రుజువుని చూపించారు మరియు చూపిస్తారు. భారతదేశంలో వర్తమాన సమయంలో వర్గీకరణ సేవలు ప్రారంభమయ్యాయి. దాని కారణంగా కూడా అన్ని వర్గాల వారికి సందేశం లభించటం సమజం అయిపోయింది ఎందుకంటే ప్రతి వర్గం తమ వర్గంలో ముందుకి వెళ్ళాలని అనుకుంటున్నారు కనుక ఈ వర్గీకరణ సేవ యొక్క విధానం బావుంది. దీని ద్వారా భారతదేశం యొక్క సేవలో కూడా విశేషాత్మలు రావటం ద్వారా మంచి మెరుపు వచ్చింది. మంచిగా అనిపిస్తుంది కదా! వర్గీకరణ సేవ మంచిగా అనిపిస్తుందా? విదేశీయులు కూడా తమ యొక్క మంచి, మంచి గ్రూప్‌లను తీసుకువస్తున్నారు, మంచి పద్ధతి పెట్టారు. ఎలా అయితే భారతదేశంలో వర్గీకరణ ద్వారా సేవలో అవకాశం లభించిందో, అదేవిధంగా వీరి యొక్క ఈ పద్ధతి కూడా బావుంది. బాప్‌దాదాకి రెండు రకాల సేవ ఇష్టమే. మంచిది. జగదీష్ పిల్లవాడు మంచి పద్ధతి ప్రారంభించారు. విదేశాలలో రీట్రీట్ అనే మాట ఎవరు ప్రారంభించారు? (అందరు కలిసి చేసారు) భారతదేశంలో కూడా కలిసే చేసారు కానీ నిమిత్తంగా అయ్యారు.మంచిది. రెండువైపుల సేవ ద్వారా అనేక ఆత్మలను సమీపంగా తీసుకువచ్చే అవకాశం లభిస్తుంది. ఫలితం మంచిగా అనిపిస్తుంది కదా? రిట్రీట్ యొక్క ఫలితం బావుందా? వర్గీకరణ యొక్క ఫలితం కూడా బావుంది. దేశ విదేశాలలో ఏదొక క్రొత్త ఆవిష్కరణ చేస్తూ ఉంటారు మరియు ఇక ముందు కూడా చేస్తూ ఉంటారు. విదేశాలలో అయినా, భారతదేశంలో అయినా సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు బాగా ఉన్నాయి. బాప్‌దాదా చూస్తున్నారు – ఎవరైతే సత్యమైన మనస్సుతో, నిస్వార్థంగా సేవలో సమయము పెడుతున్నారో వారి

Created by Universal Document Converter

ఖాతాలో పుణ్యఖాతా చాలా బాగా జమ అవుతూ ఉంది. కొంతమంది పిల్లలకు 1.తమ పురుషార్థం ద్వారా ప్రాలబ్ధం యొక్క ఖాతా 2. సంతుష్టంగా ఉంటూ, ఇతరులను సంతుష్టం చేయటం ద్వారా ఆశీర్వాదాల యొక్క ఖాతా, 3. యథార్థ, యోగయుక్త, యుక్తీయుక్త సేవకి ఫలితంగా పుణ్యఖాతా జమ అవుతుంది. ప్రతి ఒక్కరి ఈ మూడు ఖాతాలను బాప్‌దాదా చూస్తూ ఉంటారు. ఈ మూడు ఖాతాలు జమ అయినవారి గుర్తు – వారు సదా స్వయాన్ని సహజపురుషార్థిగా అనుభవం చేసుకుంటారు మరియు ఇతరులకు కూడా ఆ ఆత్మ ద్వారా స్వతహాగానే సహజపురుషార్థిగా అయ్యే ప్రేరణ లభిస్తుంది. అటువంటి వారు సహజపురుషార్థానికి ఒక గుర్తు. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. బాబాతో, సేవతో, పరివారం అందరితో ప్రేమ ఉంటే ఈ మూడు రకాల ప్రేమ అనేది శ్రమ నుండి విడిపిస్తుంది.

బాప్‌దాదా పిల్లలందరిపై ఇదే శ్రేష్ట ఆశ పెట్టుకుంటున్నారు – పిల్లలందరూ సహజంగా పురుషార్థిగా సదా ఉండాలి అని. 63 జన్మలు భక్తిలో, అలజడులలో భ్రమించే శ్రమ చేసారు. ఇప్పుడు ఈ ఒక్క జన్మ శ్రమ నుండి విడిపించుకోవాలి. ఒకవేళ చాలాకాలం నుండి శ్రమ చేస్తూ ఉంటే ప్రేమ ద్వారా సహజపురుషార్థం అనే సంగమయుగి వరదానాన్ని ఎప్పుడు తీసుకుంటారు? యుగం సమాప్తి అయిపోతే వరదానం కూడా సమాప్తి అయిపోతుంది. కనుక ఈ వరదానాన్ని త్వరత్వరగా తీసుకోండి. ఎంత పెద్ద కార్యం అయినా, ఎంత పెద్ద సమస్య అయినా కానీ ఆ కార్యాన్ని, సమస్యను ఎలా దాటాలంటే, మీరు అంటారు కదా – వెన్నలో వెంట్రుక తీసినంత సహజంగా దాటేయాలి. కొంతమంది పిల్లల యొక్క ఆట బాబా చూస్తున్నారు, సంతోషిస్తున్నారు కూడా మరియు పిల్లలను చూసి దయ కూడా వస్తుంది. ఏదైనా పెద్ద కార్యం లేదా ఏదైనా పెద్ద సమస్య ఎదురుగా వస్తే పిల్లల ముఖంలో అప్పుడప్పుడు కొద్దిగా ఆ సమస్య యొక్క లేదా ఆ కార్యం యొక్క అల కనిపిస్తుంది. కొద్దిగా ముఖం మారిపోతుంది.ఎవరైనా కానీ ఏమైంది? అని అడిగితే; చాలా పని ఉంది కదా అని చెప్తున్నారు. విఘ్నవినాశకుల ముందు విఘ్నాలు రాకపోతే విఘ్నవినాశకులు అనే బిరుదు యొక్క మహిమను ఎలా పొందగలరు? కొద్దిగా కూడా ముఖంలో అలసట, లేదా కొద్దిగా మూడ్ మారిన గుర్తులు కనిపించ కూడదు. ఎందుకు? మీ జడచిత్రాలు అర్ధకల్పం నుండి పూజింప బడుతున్నాయి, వాటిలో ఎప్పుడైనా కొద్దిగా అలసట లేక మూడ్ మారిన గుర్తులు కనిపిస్తాయా? మీ జడచిత్రాలు సదా నవ్వుతూ ఉంటాయి, మరి అయితే ఆ చిత్రాలు ఎవరివి? మీవే కదా? చైతన్యానికే స్మృతిచిహ్నమే చిత్రాలు. అందువలన కొద్దిగా కూడా అలసట లేదా మీరు చిటపటలు అంటారు కదా, ఆ గుర్తులు కనిపించకూడదు. సదా నవ్వుతూ ఉండే ముఖం బాప్‌దాదాకి మరియు అందరికీ ఇష్టమనిపిస్తుంది. ఎవరైనా చిటపటలతో ఉంటే వారి ముందుకు ఎవరైనా వెళ్తారా? ఇప్పుడు చెప్దామా, వద్దా అని ఆలోచిస్తారు. మీ జడచిత్రాల దగ్గరకి అయితే భక్తులు చాలా ఉత్సాహ ఉల్లాసాలతో వస్తారు కానీ చైతన్యంలో మీరు బరువుగా ఉంటే బావుంటుందా? ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరి ముఖంలో సదా ఫరిస్తా రూపం, వరదానీ రూపం, దాత రూపంగా, దయాహృదయులుగా, అలసిపోని, సహజయోగి లేదా సహజ పురుషార్థి రూపాన్ని చూడాలనుకుంటున్నారు. విషయమే అలాంటిది కదా అని చెప్పకండి. ఎలాంటి విషయం అయినా కానీ రూపం నవ్వుతూ ఉండాలి. శీతలంగా, గంభీరంగా మరియు రమణీయత రెండింటి సమానత ఉండాలి. ఎవరైనా అకస్మాత్తుగా వచ్చారనుకోండి, మీరు ఏదో సమస్య కారణంగా

Created by Universal Document Converter

లేదా పని కారణంగా సహజపురుషార్థ రూపంలో లేకపోతే వారు ఏమి చూస్తారు? మీరు ఎలా ఉన్నారో ఆ చిత్రాన్నే వారు తీసుకుంటారు. కనుక ఏ సమయంలో అయినా, ఒక నెల అయినా, రెండు నెలలు అయినా, అకస్మాత్తుగా మీ ముఖాన్ని చిత్రం తీస్తే నేను చెప్పిన విధంగా మీ చిత్రం ఉండాలి. దాత అవ్వండి, తీసుకునేవారిగా కాదు, దాత అవ్వాలి. ఎవరు ఏమి ఇచ్చినా కానీ అంటే మంచి ఇచ్చినా, చెడు ఇచ్చినా కానీ మీరు ఉన్నతోన్నతమైన తండ్రి యొక్క పిల్లలు, విశాలహృదయులు కనుక ఒకవేళ వారు చెడు ఇచ్చినా కానీ విశాల హృదయంతో ఆ చెడుని స్వయం స్వీకరించకుండా, దాత అయ్యి మీరు వారికి సహయోగం ఇవ్వండి, స్నేహం ఇవ్వండి, శక్తి ఇవ్వండి. ఏదోక గుణాన్ని మీ స్థితి ద్వారా వారికి బహుమతిగా ఇవ్వండి. ఇంత విశాలహృదయం కలిగిన ఉన్నతోన్నత తండ్రి యొక్క పిల్లలు మీరు. దయ చూపండి. హృదయంలో ఆ ఆత్మ పట్ల మరింత స్నేహాన్ని పెట్టుకోండి. ఆ స్నేహశక్తి ద్వారా వారు స్వయం పరివర్తన అయిపోవాలి. ఇలా విశాలహృదయం కలిగినవారా లేక చిన్న హృదయం కలిగినవారా? ఇముడ్చుకునేశక్తి ఉందా? ఇముడ్చుకోండి. సాగరంలో ఎంతో చెత్త వేస్తారు కానీ ఆ చెత్త వేసినవారికి తిరిగి చెత్త ఇవ్వదు. మీరు అయితే జ్ఞానసాగరుడు, శక్తిసాగరుని పిల్లలు, మాస్టర్‌లు మీరు. కనుక బాప్‌దాదా ఏమి చూడాలి అనుకుంటున్నారో విన్నారా? ఎక్కువమంది పిల్లలు ఇదే లక్ష్యం పెట్టుకున్నారు - ఈ సంవత్సరంలో పరివర్తన అవ్వవలసిందే అని. చేస్తాము, ఆలోచిస్తాము అని కాదు చేయవలసిందే. చేయవలసిందేనా లేక అక్కడికి వెళ్ళి ఆలోచిస్తారా? ఎవరైతే చేయవలసిందే అని భావిస్తున్నారో వారు ఒక చేతితో చప్పట్లు కొట్టండి. (అందరు చేతులు ఊపారు) చాలా మంచిది. కేవలం ఈ చేతులు ఎత్తడం కాదు, మనస్సు ద్వారా ధృఢసంకల్పం అనే చేయి ఎత్తాలి. ఈ చేయి ఎత్తడం అయితే సహజం కదా! మనస్సుతో ధృఢసంకల్పం అనే చేయి సదా సఫలతా స్వరూపంగా తయారుచేస్తుంది. ఆలోచించినది జరగాల్సిందే. ఆలోచన అయితే శుభంగానే ఆలోచిస్తారు కదా! అశుభంగా ఆలోచించరు కదా! అశుభం ఆలోచించే మార్గం సదాకాలికంగా బంద్ అయిపోయింది. బంద్ చేయటం వస్తుందా లేక తెరుచుకుంటుందా? ఇప్పుడు తుఫాను వచ్చింది కదా అప్పుడు తలుపు దానంతటదే తెరుచు కుంటుంది, అలా అవ్వటంలేదు కదా? తలుపు మూసి వచ్చాం అని మీరు అనుకుంటారు కానీ తుఫాను తెరిచే విధంగా డీలాగా వేయకూడదు.

అందరిలో రూలింగ్ పవర్ ఉందా? కర్మేంద్రియాలపై ఎప్పుడు కావాలంటే అప్పుడు రూల్ చేయగలుగుతున్నారా? స్వరాజ్యాధికారియే విశ్వరాజ్యాధికారి అవుతారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, వాతావరణం ఎలా ఉన్నా కానీ మనస్సు, బుద్ధికి స్టాప్ అని ఆర్డర్ ఇవ్వగానే స్టాప్ అవుతున్నాయా లేక సమయం పడుతుందా? ప్రతి ఒక్కరు రోజంతటిలో మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేయటం చాలా అవసరం. ఏ సమయంలో మనస్సు, బుద్ధి బిజీగా ఉన్నాయో అటువంటి సమయంలో కూడా స్టాప్ అనగానే ఒక సెకనులో స్టాప్ అవుతున్నాయా? ఈ అభ్యాసం అంతిమంలో చాలా పనికొస్తుంది. స్టాప్ అనుకోగానే స్టాప్ అవ్వటంలో 3 లేక 5 నిమిషాలు పడుతుందా! ఈ అభ్యాసం ఆధారంగానే పాస్‌విత్‌ఆనర్ కాగలరు.

సదా మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాల ఉత్సవాన్ని జరుపుకునే స్నేహి ఆత్మలకు, సదా వజ్రతుల్య జీవితాన్ని అనుభవం చేసుకునేవారికి, అనుభవం యొక్క అథార్టీ గల విశేష ఆత్మలకు, సదా తమ ముఖం ద్వారా బాబా పరిచయాన్నిచ్చి బాబాని ప్రత్యక్షం చేసే సేవాధారి పిల్లలకు, సదా

Created by Universal Document Converter

గంభీరత, రమణీయత రెండింటి సమానత ఉంచుకుని సర్వుల ఆశీర్వాదాలకు అధికారి అయ్యే ఆత్మలకు, ఇలా నలువైపుల ఉన్న దేశ, విదేశ పిల్లలకు శివరాత్రి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు! వెనువెంట బాప్‌దాదా యొక్క, మనోభిరాముని యొక్క, మనస్పూర్వక, ప్రాణసహిత దయ, ప్రేమతో ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ అనే మాట యొక్క అర్ధస్వరూపంలో స్థితులవ్వటం అంటే బాబా సమానంగా అవ్వటం ..... 13-3-98

ఈరోజు బాప్‌దాదా తన యొక్క హోలీయస్ట్ (పవిత్రమైన), హైయస్ట్ (ఉన్నతమైన) మరియు రిచెస్ట్ (ధనవంతమైన) పిల్లలను నలువైపుల చూస్తున్నారు. సాకారంలో సమ్ముఖంగా కూర్చున్నా, దూరంగా కూర్చున్నా మనస్సుతో సమీపంగా ఉన్న నలువైపుల పిల్లలను చూసి బాబా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ ఎంత పవిత్రంగా అవుతున్నారంటే కల్పమంతటిలో మరెవ్వరూ కూడా ఇటువంటి మహాన్ పవిత్రాత్మగా కాలేదు మరియు కాలేరు కూడా. సమయం అనుసరించి ధర్మాత్మలు, మహానాత్మలు పవిత్రంగా ఉన్నారు కానీ వారి యొక్క పవిత్రత మరియు మీ యొక్క పవిత్రతలో తేడా ఉంది. ఈ సమయంలో మీరు పవిత్రంగా అవుతున్నారు, ఈ పవిత్రత యొక్క ప్రాప్తి లేక ప్రాలబ్ధమే భవిష్యత్తులో అనేక జన్మల వరకు తనువు, మనస్సు, ధనం, సంబంధం, సంపర్కం మరియు వెనువెంట ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది. శరీరం కూడా పవిత్రం మరియు ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది – ఈవిధమైన పవిత్రత మీరే పొందుతున్నారు. మనసా, వాచా, కర్మణా మూడూ పవిత్రంగా అవ్వటం ద్వారా ఈవిధమైన ప్రాలబ్ధం ప్రాప్తిస్తుంది. ఇటువంటి పవిత్రాత్మలు. స్వయాన్ని ఈవిధమైన పవిత్ర ఆత్మలుగా భావిస్తున్నారా? ఆవిధంగా ఇప్పుడు తయారయ్యారా లేక తయారవుతూ ఉన్నారా? తయారవ్వటం సహజమా లేక కొంచెం కొంచెం కష్టమా? కల్పపూర్వం కూడా తయారయ్యారు మరియు ఇప్పుడు కూడా తయారవ్వాల్సిందే. పక్కాయేనా లేక కొంచెం కొంచెం ఉందా? లేదు. స్వప్నమాత్రపు అపవిత్రత కూడా సమాప్తి అవ్వాల్సిందే. ఈరోజు తయారవుతున్నాము మరియు రేపు తయారైపోతాం అని ఇంత నిశ్చయం ఉందా! పవిత్రాత్మలు మరియు ఉన్నత ఆత్మలు కూడా!

ఉన్నతోన్నతమైన బాబా యొక్క పిల్లలు ఉన్నతోన్నతులు. ఉన్నతంగా అవుతున్నారు కనుకే పూజింపబడుతున్నారు. ఈనాటి ఉన్నత ఆత్మలైనా, రాజులు అయినా, ఇప్పుడైతే లేరనుకోండి, ఇప్పుడు ఉన్న ప్రెసిడెంట్ అయినా, ముఖ్యమంత్రి అయినా కానీ పూజ్యులు అవ్వరు. పూజ్యులైన మీ ముందు పూజారి అయ్యి నమస్కరిస్తారు లేదా పూజిస్తారు. మీరు ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారి అవుతున్నారు, భవిష్యత్తులో కూడా రాజులకు రాజుగా అవుతున్నారు. ఇంత ఉన్నతపదవి పొందుతున్నారు. అంతేకాకుండా విశ్వమంతటిలో ధనవంతులు కూడా. మీ టైటిల్ – పదమాపదం పతి (కోటాను కోట్లకు అధిపతి) మీది ఎటువంటి ఖజానా అంటే కోటీశ్వరులు, కోటాను కోటీశ్వరులు

Created by Universal Document Converter

గంభీరత, రమణీయత రెండింటి సమానత ఉంచుకుని సర్వుల ఆశీర్వాదాలకు అధికారి అయ్యే ఆత్మలకు, ఇలా నలువైపుల ఉన్న దేశ, విదేశ పిల్లలకు శివరాత్రి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు! వెనువెంట బాప్‌దాదా యొక్క, మనోభిరాముని యొక్క, మనస్పూర్వక, ప్రాణసహిత దయ, ప్రేమతో ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ అనే మాట యొక్క అర్ధస్వరూపంలో స్థితులవ్వటం అంటే బాబా సమానంగా అవ్వటం ..... 13-3-98

ఈరోజు బాప్‌దాదా తన యొక్క హోలీయస్ట్ (పవిత్రమైన), హైయస్ట్ (ఉన్నతమైన) మరియు రిచెస్ట్ (ధనవంతమైన) పిల్లలను నలువైపుల చూస్తున్నారు. సాకారంలో సమ్ముఖంగా కూర్చున్నా, దూరంగా కూర్చున్నా మనస్సుతో సమీపంగా ఉన్న నలువైపుల పిల్లలను చూసి బాబా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ ఎంత పవిత్రంగా అవుతున్నారంటే కల్పమంతటిలో మరెవ్వరూ కూడా ఇటువంటి మహాన్ పవిత్రాత్మగా కాలేదు మరియు కాలేరు కూడా. సమయం అనుసరించి ధర్మాత్మలు, మహానాత్మలు పవిత్రంగా ఉన్నారు కానీ వారి యొక్క పవిత్రత మరియు మీ యొక్క పవిత్రతలో తేడా ఉంది. ఈ సమయంలో మీరు పవిత్రంగా అవుతున్నారు, ఈ పవిత్రత యొక్క ప్రాప్తి లేక ప్రాలబ్ధమే భవిష్యత్తులో అనేక జన్మల వరకు తనువు, మనస్సు, ధనం, సంబంధం, సంపర్కం మరియు వెనువెంట ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది. శరీరం కూడా పవిత్రం మరియు ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది - ఈవిధమైన పవిత్రత మీరే పొందుతున్నారు. మనసా, వాచా, కర్మణా మూడూ పవిత్రంగా అవ్వటం ద్వారా ఈవిధమైన ప్రాలబ్ధం ప్రాప్తిస్తుంది. ఇటువంటి పవిత్రాత్మలు. స్వయాన్ని ఈవిధమైన పవిత్ర ఆత్మలుగా భావిస్తున్నారా? ఆవిధంగా ఇప్పుడు తయారయ్యారా లేక తయారవుతూ ఉన్నారా? తయారవ్వటం సహజమా లేక కొంచెం కొంచెం కష్టమా? కల్పపూర్వం కూడా తయారయ్యారు మరియు ఇప్పుడు కూడా తయారవ్వాల్సిందే. పక్కాయేనా లేక కొంచెం కొంచెం ఉందా? లేదు. స్వప్నమాత్రపు అపవిత్రత కూడా సమాప్తి అవ్వాల్సిందే. ఈరోజు తయారవుతున్నాము మరియు రేపు తయారైపోతాం అని ఇంత నిశ్చయం ఉందా! పవిత్రాత్మలు మరియు ఉన్నత ఆత్మలు కూడా!

ఉన్నతోన్నతమైన బాబా యొక్క పిల్లలు ఉన్నతోన్నతులు. ఉన్నతంగా అవుతున్నారు కనుకే పూజింపబడుతున్నారు. ఈనాటి ఉన్నత ఆత్మలైనా, రాజులు అయినా, ఇప్పుడైతే లేరనుకోండి, ఇప్పుడు ఉన్న ప్రెసిడెంట్ అయినా, ముఖ్యమంత్రి అయినా కానీ పూజ్యులు అవ్వరు. పూజ్యులైన మీ ముందు పూజారి అయ్యి నమస్కరిస్తారు లేదా పూజిస్తారు. మీరు ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారి అవుతున్నారు, భవిష్యత్తులో కూడా రాజులకు రాజుగా అవుతున్నారు. ఇంత ఉన్నతపదవి పొందుతున్నారు. అంతేకాకుండా విశ్వమంతటిలో ధనవంతులు కూడా. మీ టైటిల్ - పదమాపదం పతి (కోటాను కోట్లకు అధిపతి) మీది ఎటువంటి ఖజానా అంటే కోటీశ్వరులు, కోటాను కోటీశ్వరులు

Created by Universal Document Converter

అయినా కానీ వారి కోట్లతో ఇటువంటి ఖజానా ప్రాప్తించదు. శ్రేష్ట ఆత్మలైన మీకు బాబా ద్వారా
ఎంత భాగ్యం తయారవుతుంది అంటే అడుగులో కోటానుకోట్లు అని వర్ణిస్తారు మరియు అనుభవం
కూడా చేసుకుంటున్నారు కదా! అడుగులో కోట్లా, వందలా, లేక వేలా? మిలీయనర్స్ కూడా
ఇంత సంపాదన చేసుకోలేరు. అడుగు వేయడానికి ఎంత సమయం పడుతుంది? అడుగు వేయండి,
ఎంత సమయం పడుతుంది? సెకండు. రెండు సెకండులు అయినా అనండి, ఆ రెండు సెంకడుల్లో
కోటానుకోట్లు అంటే రోజంతటిలో ఎన్ని కోటానుకోట్లు అయినట్లు! లెక్కించండి. ఒక్క రోజులో
ఇంత సంపాదించుకునే కోటానుకోటీశ్వరులు ఎవరైనా ఉన్నారా? ఇలా ఎవరైనా ఉంటారా? కనుక
విశ్వమంతటిలో మీరు ధనవంతులు. మరియు మీ ఖజానా ఎటువంటిదంటే నిప్పు కూడా కాల్చలేదు,
నీరు కూడా ముంచలేదు, దొంగలు దొంగిలించలేరు, రాజులు కూడా తినలేరు. ఇటువంటి
ఖజానా ఈ పురుషోత్తమ సంగమయుగంలోనే పొందుతున్నారు. మీ యొక్క ఈ స్వమానం
స్మృతిలో ఉంటుందా? ఉంటుందా, లేదా? వెనుక ఉన్నవారు చేతులు ఊపుతున్నారు. వెనుక
ఉన్నవారు విశ్రాంతిగా కూర్చున్నారు కదా? ప్రపంచంలోనే ధనవంతులు కనుక విశ్రాంతియే
విశ్రాంతి. పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాలలో కూడా చదువు చదువుకోవడానికి ఇటువంటి కుర్చీలలో
కూర్చోరు కానీ మీరు బీదవారి నుండి రాజులు (బెగ్గర్ టు ప్రిన్స్) బీదవారు కూడా మరియు
రాజులు కూడా. బీదవారు అంటే సర్వం త్యాగం. రాజు అంటే సర్వ ప్రాప్తులు. త్యాగం లేకుండా
ఇంత పెద్ద భాగ్యం లభించదు. త్యాగానికే భాగ్యం లభిస్తుంది. తనువు, మనస్సు, ధనం, సంబంధం
అన్నీ త్యాగం చేసారు అంటే పరివర్తన చేసారు. తనువు నాది అనేదానికి బదులు నీది అన్నారు.
మనస్సు, ధనం, సంబంధం అన్నింటిలో ఒక మాటను పరివర్తన చేయుటం ద్వారా నాది అనే
దానికి బదులు నీది అన్నారు, అవ్వడానికి ఒక మాట యొక్క పరివర్తనే కానీ ఈ త్యాగం ద్వారానే
భాగ్యానికి అధికారిగా అయిపోయారు. భాగ్యం ముందు ఈ త్యాగం ఎంత? చిన్న విషయమా లేక
కొంచెం పెద్దది కూడానా? అప్పుడప్పుడు పెద్దది అయిపోతుంది. నీది అనటం అంటే పెద్ద విషయాన్ని
చిన్నదిగా చేసుకోవటం, నాది అనటం అంటే చిన్న విషయాన్ని పెద్దగా చేసుకోవటం. ఏమైపోయినా
కానీ, 100 హిమాలయ పర్వతాల కంటే పెద్ద సమస్య వచ్చినా కానీ నీది అని అనటం అంటే
పర్వతాన్ని దూదిగా చేసుకోవటం. రాయిగా కాదు, దూదిగా చేసుకోవటం. కానీ కేవలం నీది అని
అనటమే కాదు, అంగీకరించాలి. కేవలం అంగీకరించటమే కాదు నడవాలి కూడా. ఒక్క మాట
యొక్క పరివర్తన అంతే, సహజమే కదా? మరియు లాభమే కానీ నష్టమేమీ లేదు కూడా. నీది అని
అనటం ద్వారా భారాన్నంతటినీ బాబాకి ఇచ్చేశారు. నీది కనుక నువ్వే చూస్కో. మీరు
నిమిత్తమాత్రులు. దీనిలో లాభమే ఉంది కదా? దీని ద్వారా మీరు అతీతం అయిపోయారు మరియు
బాబాకి ప్రియంగా అయిపోయారు. ఎవరైతే పరమాత్మకి ప్రియంగా అవుతారో వారు విశ్వానికి
ప్రియంగా అవుతారు. కేవలం భవిష్య ప్రాప్తియే కాదు వర్తమానంలో కూడా ప్రాప్తి లభిస్తుంది.
ఒక సెకనులో అనుభవం చేసుకున్నారు కూడా మరియు ఇంకా చేసుకుని చూడండి. ఏ విషయం
వచ్చినా కానీ నీది అని అనండి, అంగీకరించండి మరియు నీది అని భావించి చేయండి అప్పుడు
చూడండి, బరువు తేలిక అవుతుందో, లేదో! అనుభవం ఉంది కదా? అందరూ అనుభవీలే
కూర్చున్నారు కదా! కానీ ఏమౌతుందంటే నాది, నాది అనటం బాగా అలవాటు కదా, 63 జన్మల
నుండి అలవాటు అందువలన నీది, నీది అంటూనే మరలా నాది అనేస్తున్నారు, నాది అన్నారంటే

Created by Universal Document Converter

పోయింది అంతే. ఆ విషయం అయితే ఒక గంటలో లేదా రెండు గంటలలో లేదా ఒక రోజులో సమాప్తి అయిపోతుంది కానీ నీది అనేదాని నుండి నాది అన్నారు కదా దాని ఫలితం మాత్రం చాలాకాలం ఉంటుంది. విషయం అరగంటే ఉంటుంది కానీ పశ్చాత్తాపం రూపంలో లేదా పరివర్తన అవ్వాలి అనే లక్ష్యంతో ఆ విషయం మాటిమాటికీ స్మృతి వస్తూ ఉంటుంది. అందువలనే బాబా పిల్లలందరికీ చెప్తారు – ఒకవేళ “ నాది ” అనే మాటతో మీకు ప్రేమ ఉంటే, అలవాటు, సంస్కారం కనుక అనాల్సిందే అని అనుకుంటే నా బాబా అని అనండి. అలవాటు కారణంగా బలహీనం అవుతున్నారు కదా! కనుక ఎప్పుడైనా కానీ నాది, నాది అని వస్తే నా బాబా అని అనుకుని సమాప్తి చేసేయండి. నాది అనే అనేకమైనవాటిని నా బాబాలో కలిపేయండి.

రష్యావారు ఒక బొమ్మ తెస్తారు కదా, బొమ్మలో బొమ్మ ఉంటూ, అన్నీ కలిసి ఒక బొమ్మగా ఉంటుంది. అదేవిధంగా మీరు కూడా నా బాబా అనే ఒకదానిలో అనేక రకాలైనా నాది అనేవి కలిపేయండి, సమాప్తి అయిపోతాయి. ఇలా చేయగలరా? చేస్తున్నారు కానీ ఒకొక్కసారి నాది అనే దాని యొక్క విస్తారంలోకి వెళ్ళిపోతున్నారు. ఇప్పుడు ఒకొక్కసారి అంటున్నారు. కానీ సదా నాది అనేది నీది అయిపోవాలి, దీనిలో నెంబరువారీగా ఉన్నారు. నెంబర్‌వన్, ఎ వన్ అయిన వారు కూడా ఉన్నారు మరియు వెనుక నెంబర్ వారు కూడా ఉన్నారు. హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా? సదా ఇదే మంత్రం గుర్తు పెట్టుకోండి – నేను బాబా వాడిగా అయిపోయాను (బాప్ కీ హో లీ), పరమాత్మ పరివారం అయిపోయాను. ఇటువంటి హోలీ జరుపుకున్నారా? ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు కాల్చాలి, లేదా కాల్చేశారా? కాల్చేశాం అని అనటం లేదు, ఆలోచిస్తున్నారా?

భక్తిమార్గంలో జరుపుకునే ఉత్సవాలన్నీ స్మృతిచిహ్నాలు కానీ అవి కూడా కొన్ని కొన్ని అర్థాలతో పెట్టారు. హోలీకి మొదట కాల్చాలి తర్వాత జరుపుకోవాలి, మొదట జరుపుకుని తర్వాత కాల్చటం కాదు. అంటే మొదట అశుద్ధాన్ని, బలహీనతను, చెడుని కాల్చండి తర్వాత జరుపుకోండి అని అర్థం. మీరయితే చాలా ముందుగానే కాల్చేశారు కదా లేక ఇప్పుడు కూడా కొద్దిగా దుప్పటి ముక్క ఏదైనా మిగిలిఉందా? పాండవులు ధరించే వస్త్రం (షర్ట్) యొక్క ముక్క ఏదైనా మిగిలి ఉందా? చీర ముక్క ఏదీ మిగిలిపోలేదు కదా! వాస్తవంలో కూడా మొదట పూర్తిగా కాల్చిన తర్వాత ఆత్మికంగా జరుపుకోవటం ద్వారానే శక్తి లేదా అతీంద్రియ సుఖం యొక్క అనుభూతి అవుతుంది. మనోరంజన రూపంగా జరుపుకోవటం అనేది వేరే విషయం. సంగమయుగం అంటే మజాల యుగం కనుక మనోరంజన రూపంగా కూడా జరుపుకుంటారు మరియు జరుపుకోండి, బాగా జరుపుకోండి. కానీ పరమాత్మ యొక్క రంగులో రంగరించబడటం అంటే బాబా సమానంగా అవ్వటం. రంగుతో రంగరించ బడటం ఇదే. ఏవిధంగా అయితే బాబా అశరీరి మరియు అవ్యక్తుడో అదేవిధంగా అశరీరి స్థితిని అనుభవం చేసుకోవటం లేదా అవ్యక్త ఫరిస్తాస్థితిని అనుభవం చేసుకోవటమే రంగుతో రంగరించబడటం. కర్మ చేయండి కానీ అవ్యక్త ఫరిస్తా అయ్యి పని చేయండి. ఎప్పుడు కావాలంటే అప్పుడు అశరీరి స్థితిని అనుభవం చేసుకోండి. ఇలా మనస్సు, బుద్ధి మీ అదుపులో ఉండాలి. ఆజ్ఞాపించండి మరియు అశరీరి అయిపోండి. ఆజ్ఞాపించగానే అయిపోవాలి, ఫరిస్తాగా అయిపోవాలి. మనస్సుని ఏవిధంగా, ఏ స్థితిలో స్థితులు చేయాలనుకుంటే అక్కడ మరియు ఆవిధంగా సెకండులో స్థితులైపోండి. ఎక్కువ సమయం పట్టకూడదు 5 సెకండులు

Created by Universal Document Converter

పట్టింది, రెండు సెకండులు పట్టింది అనకూడదు. ఇలా జరిగినా కానీ అదుపాజ్ఞల్లో లేనట్లే. ఎటువంటి పరిస్థితి అయినా కానీ, అలజడి అయినా కానీ అలజడిలో అచంచలం అవ్వండి. ఇలా కంట్రోలింగ్ పవర్ ఉందా? లేక అశరీరి అవ్వాలి, అశరీరి అవ్వాలి... ఇలా ఆలోచించడంలోనే సమయం అయిపోతుందా? కొంతమంది పిల్లలు రకరకాల ఫోజులు మారుస్తూ ఉంటారు, బాబా చూస్తూ ఉంటారు. అశరీరి అవ్వాలి అని అనుకుంటారు అనుకుని అశరీరి అంటే ఆత్మ రూపంలో స్థితులవ్వాలి కదా, అంటే నేను ఆత్మను, శరీరాన్ని కానే కాదు, ఆత్మను, నేను వచ్చిందే ఆత్మగా, అవ్వాల్సింది కూడా ఆత్మగా.... ఇలాంటి ఆలోచనల్లో ఉంటారు అంటే ఇది అశరీరి అయినట్లా లేక అశరీరిగా అయ్యేటందుకు యుద్ధం చేసినట్లా? సెకనులో అశరీరి అవ్వమని మీరు మనస్సుని ఆజ్ఞాపించారే కానీ అశరీరి అంటే ఏమిటి? ఎప్పుడు అశరీరి అవుతారు? ఏవిధంగా అవుతారు అని ఆలోచించమని ఆజ్ఞాపించలేదు కదా? ఇలా ఆలోచించటం అంటే ఆజ్ఞను అంగీకరించనట్లే కదా! ఇది నియంత్రణా శక్తి అవ్వలేదు కదా! ఇప్పుడు సమయాన్ని అనుసరించి ఈ అభ్యాసమే అవసరం. ఒకవేళ కంట్రోలింగ్ పవర్ లేకపోతే ఏ పరిస్థితులు అయినా అలజడిలోకి తీసుకురాగలవు. కనుక  హోలీ అనే ఒక మాటను జ్ఞాపకం ఉంచుకున్నా చాలు, హోలీ అంటే – జరిగిపోయిందేదో జరిగిపోయింది మరియు హోలీ అంటే బాబా వారిగా అయిపోయాము. ఇంకా ఎలా అయ్యారు? హోలీ అంటే పవిత్ర ఆత్మగా అయ్యారు. హోలీ అనే ఒక మాటను స్మృతి ఉంచుకోండి, ఆ మాటను మూడు అర్థాలతో ఉపయోగించండి. అవును హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది కదా అందువలన జరిగిపోయిందేదో జరిగిపోయింది ఇలా వర్ణించటం, ఆలోచిస్తూ ఉండటం కాదు, అర్ధ స్వరూపంలో స్థితులవ్వండి. ఆలోచించారు మరియు అయిపోయారు. అంతేకానీ ఆలోచిస్తూ ఆలోచనలోనే ఉండిపోవటం కాదు. ఆలోచించిన విధంగా అయిపోయారు, తయారైపోయారు,  స్థితులైపోయారు.

(బాప్‌దాదా వ్యాయామం చేయించారు) ఇప్పుడు సమయాన్ని అనుసరించి సదా స్మృతి మరియు సేవలో ఉండేవారు, నిమిత్త ఆత్మలైన మీరందరు స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన యొక్క తరంగాలను శక్తివంతంగా మరియు తీవ్ర వేగంతో పెంచాలి. నలువైపుల మానసిక దు:ఖ అశాంతులు, మానసిక అలజడులు తీవ్ర వేగంతో పెరిగిపోతున్నాయి. బాప్‌దాదాకి విశ్వంలోని ఆత్మలపై దయ వస్తుంది. దు:ఖం యొక్క అల ఎంత తీవ్రవేగంతో పెరిగిపోతూ ఉందో అంతగానే సుఖదాత యొక్క పిల్లలైన మీరు మీ మనసా శక్తితో, మనసా సేవ లేదా శక్తినిచ్చే సేవ ద్వారా, వృత్తి ద్వారా నలువైపుల సుఖం యొక్క సహాయాన్ని అనుభవం చేయించండి. బాబాని అయితే పిలుస్తూనే ఉంటారు కానీ పూజ్య దేవాత్మలను కూడా ఏదొక రూపంలో పిలుస్తూనే ఉన్నారు. కనుక ఓ దేవాత్మలూ! పూజ్యాత్మలూ! మీ భక్తాత్మలకు శక్తినివ్వండి. దు:ఖం సమాప్తి అయిపోయే ఆవిష్కరణను ఆవిష్కరించాలి అని వైజ్ఞానికులు కూడా అనుకుంటున్నారు. విజ్ఞాన సాధనాలు సుఖంతో పాటు దు:ఖాన్ని కూడా ఇస్తున్నాయి కానీ దు:ఖం ఉండకూడదు, కేవలం సుఖమే ప్రాప్తించాలి అని ఆలోచిస్తున్నారు. కానీ స్వయంలోనే అనగా ఆత్మలో అవినాశి సుఖం యొక్క అనుభూతి లేకపోతే ఇతరులకు ఎలా ఇవ్వగలరు? మీ అందరి దగ్గర సుఖం, శాంతి, నిస్వార్థ ప్రేమ యొక్క స్టాక్ జమ అయ్యి ఉంది. జమ ఉందా లేక ఎంత సంపాదించుకుంటున్నారో అంత ఖర్చు పెట్టేస్తున్నారా? కనుక ఇది కూడా పరిశీలన చేసుకోండి - జమ అయితే అవుతుంది కానీ

Created by Universal Document Converter

జమతో పాటు ఖర్చు కూడా అయిపోవటం లేదు కదా? జ్ఞాన ఖజానా అయితే ఖర్చు చేయటం ద్వారా పెరుగుతుందే కానీ తరగదు. మాటిమాటికి మీ యొక్క స్వభావ, సంస్కారాలకు లేక మాయ ద్వారా వచ్చే సమస్యలలో మీ శక్తులను ఉపయోగిస్తే జమ ఖాతా తక్కువ అయిపోతుంది. కనుక పరిశీలించుకోండి - జమ చేసుకున్నాను. కానీ ఖర్చు చేసేసాను, ఇక ఎంత మిగిలింది? అని. సంపాదించుకున్నారు మరియు తినేశారు ఇలా లేరు కదా? రెండు రోజులు సంపాదించారు, జమ చేసారు కానీ ఒక్క రోజులో జమ చేసుకున్నదంతా ఖర్చు చేయవలసి రావటం లేదు కదా? ఇలా సంపాదించుకుని తినేస్తే లేక స్వయం పట్ల ఉపయోగించి సమాప్తి చేసేసుకుంటే ఇక 21 జన్మలకు ఏమి జమ చేసుకున్నట్లు? జమ చేసుకున్నాము అనే ఆనందం అయితే ఉంటుంది కానీ ఖర్చు యొక్క ఖాతా చూసుకోకపోతే సమయానికి మోసపోతారు. జమఖాతాను చూసుకోండి దానితో పాటు ఖర్చు యొక్క ఖాతా కూడా చూసుకోండి. ఇతరులకి ఏదైనా శక్తి ఇచ్చారు, గుణం ఇచ్చారు, జ్ఞాన ఖజానా ఇచ్చారు అంటే ఇది ఖర్చు కాదు, జమ ఖాతాలోనే జమ అవుతుంది. కానీ మీ కోసం ఖర్చు చేస్తే ఖాతా ఖాళీ అయిపోతుంది. అందువలన మంచి విశాలబుద్ధితో పరిశీలించుకోండి. జమఖాతా చాలా ఎక్కువ ఉండాలి. అవ్వడానికి ఇది సహజమే, ప్రతి అడుగులో కోటానుకోట్లు జమ చేసుకుంటే వెళ్ళండి అప్పుడు జమ ఖాతా చాలా పెరిగిపోతుంది. ప్రతి అడుగు లేదా కర్మ బ్రహ్మాబాబా సమానంగా ఉందా? అని పరిశీలించుకోండి. అనుభవీలు కదా! ఏదైనా మంచి కర్మ చేస్తే ఆ కర్మ  ఫలంగా ఆ సమయంలోనే ప్రత్యక్షరూపంలో సంతోషం, శక్తి, మరియు సఫలత కారణంగా డబల్‌లైట్‌గా ఉంటారు ఎందుకంటే బాబాని తోడుగా పెట్టుకుని కర్మ  చేశాం  అనే  స్మృతి ఉంటుంది. అలాగే ఒకవేళ వికర్మ చేస్తే దాని పశ్చాత్తాపం చాలా ఎక్కువ ఉంటుంది. వాస్తవానికి ఇప్పుడు వికర్మలు జరగకూడదు, ఆ సమయం గడిచిపోయింది. కానీ ఇప్పుడు ఏ వ్యర్థసంకల్పం, లేదా వ్యర్థకర్మ, వ్యర్థ మాటలు, వ్యర్థ సంబంధ, సంపర్కాలు కూడా ఉండకూడదు. ఎందుకంటే వ్యర్థ సంబంధ, సంపర్కాలు కూడా చాలా మోసం చేస్తాయి. ఎలాంటి సాంగత్యమో అలాంటి రంగు అంటుకుంటుంది. కొంతమంది పిల్లలు చాలా చతురంగా అంటున్నారు - మేము వారితో సాంగత్యం చేయటంలేదు కానీ వారు నన్ను వదలటం లేదు. నేను చేయటంలేదు కానీ వారు వదలటంలేదు అంటున్నారు. వారిని వదిలించుకోవటం రావటంలేదా? ఒకవేళ ఎవరైనా చెడ్డ వస్తువు ఇస్తుంటే మీరు ఎందుకు తీసుకుంటున్నారు! తీసుకునేవారు తీసుకోకపోతే ఇచ్చేవారు ఎలా ఇస్తారు? అందువలన వ్యర్థ సంబంధ, సంపర్కాలు కూడా ఖాతాని ఖాళీ చేసేస్తాయి. ఆ సమయంలోనే మనస్సులో అనిపిస్తుంది లేదా మనస్సు తినేస్తూ ఉంటుంది - ఇది చేయకూడదు అని. చేయకూడదు కానీ మరలా చేసేస్తున్నారు. వినాలనుకోవటంలేదు కానీ వినిపిస్తుంటే ఏమి చేయము అంటున్నారు! కానీ అసలు పురుషార్థి అంటే వ్యర్థకర్మ ఉండకూడదు. సోమరులు అయితే ఇక ఈ విషయమే వదిలేయండి, విశ్రాంతిగా నిద్రపోండి, త్రేతాయుగంలోకి రండి. కానీ పురుషార్థం ఉంటే ఆ సమయంలోనే మనస్సులో అనిపిస్తుంది లేదా మనస్సు తినేస్తుంది - ఇది చేయకూడదు అని అయినా కానీ చేస్తుంటారు, అప్పుడు ఈ పిల్లలది అద్భుతం అని బాప్‌దాదా అంటారు. వద్దనుకుంటూనే చేస్తూ ఉంటారు, మనస్సు తినేస్తూ ఉంటుంది, వింటూ ఉంటారు మరియు చేస్తూ ఉంటారు కూడా అంటే చాలా శక్తిశాలి ఆత్మలు కదా! అందువలన వ్యర్థం విషయంలో కూడా ధ్యాసగా పరిశీలించుకోండి. ఆ పర్సనాలిటీ, ఇది అయితే ఇలా జరుగుతూనే

Created by Universal Document Converter

ఉంటుంది, ఇలా నడుస్తూనే ఉంటుంది, ఇప్పుడు సంపూర్ణంగా ఎక్కడ అయ్యాం, అయిపోతాం.... ఈ నిర్లక్ష్యం ఉండకూడదు. చేయాలి మరియు తీవ్ర వేగంతో చేయాలి అని అనుకోవటమే హోలీ జరుపుకోవటం.

బాప్‌దాదాకి పిల్లల యొక్క రకరకాల ఆటలను చూసి నవ్వు కూడా వస్తుంది, దయ కూడా వస్తుంది మరియు బాబా ఆ సమయంలో టచ్ చేస్తారు, అది కూడా అనుభవం అవుతుంది. ఇలా చేయకూడదు, ఇది శ్రీమతం కాదు. ఇది బాబా సమానంగా అవ్వటం కాదు అని టచ్ అవుతుంది కానీ సోమరితనం నిద్రింపచేస్తుంది. అందువలన ఇప్పుడు స్వయం కోసం ఖజానాలను ఎక్కువ ఖర్చు పెట్టకండి. జమ చేసుకోండి కానీ ఖర్చు పెట్టకండి. సేవ చేయండి కానీ వ్యర్థంగా ఖర్చు చేయకండి. చాలా జమ చేసుకోవాలి కదా! డబల్ విదేశీయులకు ఇలా జమ చేసుకునే అలవాటు ఉండదు, సంస్కారం లేదు, లభించగానే ఖర్చు చేసేస్తారు. తినాలి, త్రాగాలి, మజాగా ఉండాలి అని అనుకుంటారు కానీ ఈ సంపాదనలో ఆవిధంగా చేయకండి, దీనిలో అన్నింటికంటే ఎక్కువ జమ చేసుకోండి.

నలువైపుల ఉన్న పవిత్రాత్మలకు, సదా ఉన్నత స్థితిలో స్థితులయ్యే ఉన్నత ఆత్మలకు, సదా సర్వఖజానాలతో సంపన్నంగా ఉండే ధనవంత ఆత్మలకు, సదా ప్రతి అడుగులో కోటానుకోట్లు జమ చేసుకునేవారికి, బాబా సమానంగా అయ్యే శ్రేష్ఠ ఆత్మలకు, సదా దయాహృదయుడు, క్షమాసాగరుని పిల్లలు మాస్టర్ క్షమాసాగరులుగా క్షమించే ఆత్మలకు, విశ్వంలో దు:ఖీ ఆత్మలకు శక్తి ద్వారా సుఖం, శాంతి యొక్క సహాయం ఇచ్చే ఆత్మలకు, ప్రతి సమయం స్వయం యొక్క జమాఖాతాలో సంపన్నంగా ఉండే పురుషార్థి ఆత్మలకు ప్రియస్మృతులు, నమస్తే.

## సర్వప్రాప్తుల యొక్క స్మృతిని ప్రత్యక్షం చేసి అచంచల స్థితిని అనుభవం చేసుకోండి మరియు జీవన్ముక్తులు అవ్వండి ..... 30-3-98

ఈరోజు భాగ్యవిధాత బాబా తన యొక్క విశ్వంలో కెల్లా సర్వ శ్రేష్ఠభాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క, భాగ్యం యొక్క మహిమ స్వయం భగవంతుడు పాడుతున్నారు. బాబా యొక్క మహిమ అయితే ఆత్మలు పాడతారు కానీ పిల్లలైన మీ యొక్క మహిమ స్వయం బాబా పాడుతున్నారు. మాకు ఇంత శ్రేష్ఠ భాగ్యం తయారై ఉంది అని ఎప్పుడైనా కలలోనైనా ఆలోచించారా! అయినా కానీ భాగ్యం తయారై ఉంది మరియు తయారైంది. ప్రపంచంలోని వారు అంటారు - మమ్మల్ని భగవంతుడు రచించారు అని కానీ వారికి భగవంతుని గురించి తెలియదు, భగవంతుని రచన గురించి కూడా తెలియదు. భాగ్యవంత పిల్లలైన మీరు ప్రతి ఒక్కరు అనుభవం మరియు నషాతో చెప్తారు - మేము శివవంశీ బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులం అని. మనల్ని భగవంతుడు ఎలా రచించారు అనేది మీకు తెలుసు. చిన్న పిల్లవాడైనా, ముసలి అన్నయ్య అయినా, శక్తులైనా కానీ ఎవరిని అయినా కానీ మీ తండ్రి ఎవరు అని అడిగితే, ఏమి చెప్తారు? నిశ్చయంగా

Created by Universal Document Converter

ఉంటుంది, ఇలా నడుస్తూనే ఉంటుంది, ఇప్పుడు సంపూర్ణంగా ఎక్కడ అయ్యాం, అయిపోతాం.... ఈ నిర్లక్ష్యం ఉండకూడదు. చేయాలి మరియు తీవ్ర వేగంతో చేయాలి అని అనుకోవటమే హోలీ జరుపుకోవటం.

బాప్‌దాదాకి పిల్లల యొక్క రకరకాల ఆటలను చూసి నవ్వు కూడా వస్తుంది, దయ కూడా వస్తుంది మరియు బాబా ఆ సమయంలో టచ్ చేస్తారు, అది కూడా అనుభవం అవుతుంది. ఇలా చేయకూడదు, ఇది శ్రీమతం కాదు. ఇది బాబా సమానంగా అవ్వటం కాదు అని టచ్ అవుతుంది కానీ సోమరితనం నిద్రింపచేస్తుంది. అందువలన ఇప్పుడు స్వయం కోసం ఖజానాలను ఎక్కువ ఖర్చు పెట్టకండి. జమ చేసుకోండి కానీ ఖర్చు పెట్టకండి. సేవ చేయండి కానీ వ్యర్థంగా ఖర్చు చేయకండి. చాలా జమ చేసుకోవాలి కదా! డబల్ విదేశీయులకు ఇలా జమ చేసుకునే అలవాటు ఉండదు, సంస్కారం లేదు, లభించగానే ఖర్చు చేసేస్తారు. తినాలి, త్రాగాలి, మజాగా ఉండాలి అని అనుకుంటారు కానీ ఈ సంపాదనలో ఆవిధంగా చేయకండి, దీనిలో అన్నింటికంటే ఎక్కువ జమ చేసుకోండి.

నలువైపుల ఉన్న పవిత్రాత్మలకు, సదా ఉన్నత స్థితిలో స్థితులయ్యే ఉన్నత ఆత్మలకు, సదా సర్వఖజానాలతో సంపన్నంగా ఉండే ధనవంత ఆత్మలకు, సదా ప్రతి అడుగులో కోటానుకోట్లు జమ చేసుకునేవారికి, బాబా సమానంగా అయ్యే శ్రేష్ట ఆత్మలకు, సదా దయాహృదయుడు, క్షమాసాగరుని పిల్లలు మాస్టర్ క్షమాసాగరులుగా క్షమించే ఆత్మలకు, విశ్వంలో దు:ఖీ ఆత్మలకు శక్తి ద్వారా సుఖం, శాంతి యొక్క సహాయం ఇచ్చే ఆత్మలకు, ప్రతి సమయం స్వయం యొక్క జమాఖాతాలో సంపన్నంగా ఉండే పురుషార్థి ఆత్మలకు ప్రియస్మృతులు, నమస్తే.

## సర్వప్రాప్తుల యొక్క స్మృతిని ప్రత్యక్షం చేసి అచంచల స్థితిని అనుభవం చేసుకోండి మరియు జీవన్ముక్తులు అవ్వండి ..... 30-3-98

ఈరోజు భాగ్యవిధాత బాబా తన యొక్క విశ్వంలో కెల్లా సర్వ శ్రేష్టభాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క, భాగ్యం యొక్క మహిమ స్వయం భగవంతుడు పాడుతున్నారు. బాబా యొక్క మహిమ అయితే ఆత్మలు పాడతారు కానీ పిల్లలైన మీ యొక్క మహిమ స్వయం బాబా పాడుతున్నారు. మాకు ఇంత శ్రేష్ట భాగ్యం తయారై ఉంది అని ఎప్పుడైనా కలలోనైనా ఆలోచించారా! అయినా కానీ భాగ్యం తయారై ఉంది మరియు తయారైంది. ప్రపంచంలోని వారు అంటారు - మమ్మల్ని భగవంతుడు రచించారు అని కానీ వారికి భగవంతుని గురించి తెలియదు, భగవంతుని రచన గురించి కూడా తెలియదు. భాగ్యవంత పిల్లలైన మీరు ప్రతి ఒక్కరు అనుభవం మరియు నషాతో చెప్తారు - మేము శివవంశీ బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులం అని. మనల్ని భగవంతుడు ఎలా రచించారు అనేది మీకు తెలుసు. చిన్న పిల్లవాడైనా, ముసలి అన్నయ్య అయినా, శక్తులైనా కానీ ఎవరిని అయినా కానీ మీ తండ్రి ఎవరు అని అడిగితే, ఏమి చెప్తారు? నిశ్చయంగా

Created by Universal Document Converter

చెప్తారు కదా – మమ్మల్ని శివబాబా, బ్రహ్మాబాబా ద్వారా రచించారు అందువలన మేము భగవంతుని పిల్లలం అని. స్వయం భగవంతునితో కలుసుకుంటున్నారు. పరమాత్మ లేదా భగవంతుడు మాకు తండ్రియే కాదు, టీచర్, సద్గురువు కూడా. అందరికీ ఈ నషా ఉందా? (చప్పట్లు కొట్టారు) ఒక చేతితో చప్పట్లు కొట్టండి. ఈ వ్యాయామాన్ని కూడా వృద్ధులకు నేర్పించాలి. పిల్లలు సంతోషంగా ఉండటం చూసి బాప్‌దాదా కూడా సంతోషంలో ఊగుతున్నారు మరియు ఓహో నా శ్రేష్ఠభాగ్యవాన్ విశేషాత్మలూ! అంటున్నారు. తండ్రి రూపంలో పరమాత్మ పాలనను అనుభవం చేసుకుంటున్నారు. పరమాత్మని ఈ పాలన కల్పమంతటిలో ఈ బ్రాహ్మణ జన్మలో పిల్లలైన మీకే ప్రాప్తిస్తుంది. ఈ పరమాత్మని పాలనలో ఆత్మకు సర్వప్రాప్తి స్వరూపం అనభవం అవుతుంది. పరమాత్మ ప్రేమ సర్వసంబంధాలను అనుభవం చేయిస్తుంది. పరమాత్మ ప్రేమ మీ దేహాన్ని కూడా మరిపిస్తుంది అంతేకాకుండా అనేక స్వార్థ ప్రేమలను కూడా మరిపిస్తుంది. ఇటువంటి పరమాత్మ ప్రేమ, పరమాత్మ పాలనలో పాలింపబడే భాగ్యవాన్ ఆత్మలు. మీకు ఎంత భాగ్యం లభించిందంటే స్వయం బాబా తన వతనాన్ని వదిలి ఈశ్వరీయ విద్యార్థులు అయిన మిమ్మల్ని చదివించడానికి వస్తున్నారు. రోజు ఉదయమే దూరదేశం నుండి చదివించడానికి వచ్చే టీచర్‌ని చూసారా? ఇటువంటి టీచర్‌ని ఎప్పుడైనా చూసారా? పిల్లలైన మీ కోసం బాబా శిక్షకుడు అయ్యి చదివించడానికి మీ దగ్గరకి వస్తున్నారు మరియు ఎంత సహజంగా చదివిస్తున్నారు! చదువు అంతా రెండు మాటల్లోనే – మీరు మరియు బాబా, ఈ రెండు మాటలలోనే సృష్టిచక్రం అనండి, డ్రామా అనండి, కల్పవృక్షం అనండి ఏదైనా కానీ మొత్తం జ్ఞానం అంతా నిండి ఉంది. ఇతర చదువులలో అయితే బుద్ధిపై ఎంత భారం పడుతుంది కానీ బాబా చదివించే చదువు ద్వారా బుద్ధి తేలిక అయిపోతుంది. తేలికతనానికి గుర్తు – పైకి ఎగరటం. తేలికైన వస్తువు స్వతహాగానే ఉన్నతంగా ఉంటుంది. ఈ చదువు ద్వారా మనస్సు, బుద్ధి ఎగిరేకళను అనుభవం చేసుకుంటాయి. బుద్ధి తేలిక అయ్యింది కదా! మూడులోకాల జ్ఞానం లభిస్తుంది. ఇటువంటి చదువు మొత్తం కల్పంలో ఎవరైనా చదువుకున్నారా? ఇలా చదివించేవారు కూడా ఎవరైనా దొరికారా! అంటే ఇది భాగ్యం కదా!

సద్గురువు ద్వారా శ్రీమతం ఎలా లభిస్తుందంటే – ఏమి చేయను? ఏవిధంగా నడవను? ఇలా చేయానా, వద్దా? ఇలా చేయనా లేక అలా చేయనా?.... ఇటువంటి ప్రశ్నలన్నీ సదాకాలికంగా సమాప్తి అయిపోతాయి. ఏమి చేయను, ఏవిధంగా చేయను, ఇలా చేయనా, అలా చేయనా.... ఇలాంటి ప్రశ్నలన్నింటికీ సమాధానం ఒకే మాట – తండ్రిని అనుసరించండి. సాకార కర్మలో బ్రహ్మాబాబాని అనుసరించండి, నిరాకారి స్థితిలో, అశరీరి అవ్వటంలో శివబాబాను అనుసరించండి. బాబా మరియు దాదా ఇద్దరిని అనుసరించటం అంటే ప్రశ్నార్థకం సమాప్తి అవ్వటం లేదా శ్రీమతంపై నడవటం. ఇది కష్టమా? ఏదైనా అడగవలసిన అవసరంఉంటుందా? కాపీ చేయాలి అంతే, మీ బుద్ధిని ఉపయోగించనవసరం లేదు. బాబా సమానంగా అవ్వటం అంటే ఫాలోఫాదర్ చేయటం. కష్టమా, సహజమా? సహజం కదా? 30 సంవత్సరాల నుండి ఉన్న వారు చేతులు ఎత్తండి! మంచిది, 30 సంవత్సరాలలో కష్టం అనిపించిందా లేక సహజం అనిపించిందా? 30 సంవత్సరాల నుండి ఉన్నవారికి సహజం, అయితే తర్వాత వచ్చిన వారికి సహజమా లేక కష్టమా? సహజమే కదా? (వేడి కారణంగా అందరూ చేతులతో రంగురంగుల వినసకర్రలతో విసురుకుంటున్నారు) మంచిది, వినసకర్రల మెరుపు కూడా బావుంది, దృశ్యం బావుంది. ఏదో నవీనత కావాలి కదా!

Created by Universal Document Converter

ఈ గ్రూప్‌కి ఇది కూడా నవీనత, ఇది కూడా టి.విలో వచ్చింది. మంచిది, అందరు పరుగుపరుగున వచ్చారు. బాప్‌దాదా కూడా స్నేహానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. హద్దు గురువులు ఎన్ని వరదానాలు ఇస్తారు? ఒకటి లేదా పది ఇస్తారు అంతకంటే ఎక్కువ ఇవ్వరు కానీ మీకు రోజూ సద్గురువు ద్వారా వరదానం లభిస్తుంది. ఇలాంటి గురువుని ఎప్పుడైనా చూసారా? చూడలేదు కదా! మీరే చూసారు మరియు కల్పకల్పం చూసారు. ఈవిధంగా సదా మీ భాగ్యం యొక్క ప్రాప్తులను ఎదురుగా ఉంచుకోండి. కేవలం బుద్ధిలో గుప్తంగా ఉంచుకోవటం కాదు, ప్రత్యక్షం చేయండి. గుప్తంగా ఉంచుకునే సంస్కారాన్ని మార్చుకుని ప్రత్యక్షం చేయండి. మీ ప్రాప్తుల యొక్క జాబితాను సదా బుద్ధిలో ప్రత్యక్షం చేసుకోండి. ప్రాప్తుల యొక్క జాబితా ప్రత్యక్షంగా ఉంటే అప్పుడు ఏ రకమైన విఘ్నం యుద్ధం చేయదు. అది గుప్తం అయిపోతుంది మరియు ప్రాప్తులు ప్రత్యక్షంగా ఉంటాయి.

కొంతమంది పిల్లలు శ్రమ చేస్తున్నారు, యుద్ధం చేస్తున్నారు, యోగం చేయాలని అనుకుంటున్నారు కానీ చేయలేకపోతున్నారు, ఆత్మాభిమాని స్థితికి బదులు దేహాభిమానంలోకి వచ్చేస్తున్నారు అని విన్నప్పుడు అది బాబాకి ఇష్టం అనిపించటంలేదు. దీనికి కారణం ఏమిటి? మీ భాగ్యం యొక్క ప్రాప్తులు ప్రత్యక్షంగా ఉండటం లేదు, గుప్తంగా ఉంటున్నాయి మరలా ఎవరైనా స్మృతి ఇప్పిస్తే అప్పుడు ఇలా జరగాలి కదా అని ఆలోచిస్తున్నారు. అందువలన చాలా సహజమైన పురుషార్థం ఏమిటంటే ప్రాప్తులను ప్రత్యక్షంగా ఉంచుకోండి. బ్రాహ్మణులుగా అయినప్పటి నుండి మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి. అలజడిలోకి రాకండి, అచంచలంగా అవ్వండి, ఎందుకంటే ఆబూలో మీ స్మృతిచిహ్నం ఏమిటి? అచల్‌ఘర్‌యా లేక అలజడి ఘరా? అచల్‌ఘర్ కదా? ఇది ఎవరి స్మృతిచిహ్నం? మీ స్మృతిచిహ్నమే కదా? ఎప్పుడైనా సూక్ష్మంగా పురుషార్థం యొక్క మార్గం కష్టంగా అనిపించినప్పుడు, బుద్ధి ఎక్కువ అలజడిలో ఉన్నప్పుడు మీ యొక్క ఈ స్మృతిచిహ్నాన్ని స్మృతిలోకి తెచ్చుకోండి. కొన్నిసార్లు పిల్లలు జ్ఞానం యొక్క విషయాలు మాట్లాడుతూ ఉంటారు – నేను ఆత్మ, ఇది డ్రామా, ఇది విఘ్నం, ఇది సైడ్ సీన్ అని ఇలా అంటూ ఉంటారు మరియు చలిస్తూ ఉంటారు కూడా. చలిస్తూ, చలిస్తూనే మాట్లాడుతూ ఉంటారు. ఇలా బుద్ధి చంచలంగా ఉండి అచంచలం కానప్పుడు మధువనంలోని అచల్‌ఘర్ యొక్క స్మృతిచిహ్నం స్మృతి తెచ్చుకోండి. ఇది స్థూలమైనది కదా! సూక్ష్మమైనది కాదు, కళ్ళతో చూడదగినది. నా యొక్క స్మృతిచిహ్నం అచల్ ఘర్ కానీ అలజడి ఘర్ కాదు అని స్మృతి ఉంచుకోండి. ఎందుకంటే బాప్‌దాదా ఈ సంవత్సరాన్ని పిల్లలందరు ముక్తి సంవత్సరంగా జరుపుకోవాలి అని కోరుకుంటున్నారు. చేతులు ఎత్తిస్తే కొంతమంది ఎత్తుతున్నారు, కొంతమంది ఎత్తడంలేదు. కనుక ఇలా కాదు అందరూ సంతోషంతో చప్పట్లు కొట్టండి (అందరు కొట్టడం మొదలుపెట్టారు) ఇప్పుడు కొట్టారు మంచిదే, కానీ ఇలాగే ఈ సంవత్సరం చివర్లో ఇంత గట్టిగా చప్పట్లు కొట్టడం బాబా చూడాలి. ఇప్పుడు కొట్టారు మంచిదే కానీ అప్పుడు కూడా కొట్టాలి, కొడతారా? చేతులతో చప్పట్లు కొట్టి సంతోషం అయితే చేసారు, జనవరి18వ తారీఖు విశేషంగా బ్రహ్మాబాబా శరీరం నుండి ముక్తి అయిన రోజు కనుక కానీ బాప్‌దాదా ఈ క్రొత్త సంవత్సరంలో మరలా చేతులు ఎత్తిస్తారు – ముక్తి సంవత్సరం జరుపుకున్నారా లేదా కేవలం ఆలోచించారా? జరుపుకోవాలి, జరుపుకోవాలి అని ఆలోచిస్తూ ఉండిపోలేదు కదా! స్వరూపంలోకి తీసుకువచ్చారా, ఇలా ఆలోచిస్తూ, ఆలోచిస్తూ అంతిమంలో కూడా ఆలోచిస్తూనే ఉండిపోతారా! బాప్‌దాదా ఈ ఫలితాన్ని చూడాలనుకుంటున్నారు. చూపిస్తారా? మంచిది, జ్ఞాపకం

Created by Universal Document Converter

ఉంటుంది కదా! ప్రాప్తులను ఎదురుగా ఉంచుకోండి. బాబా స్మృతితో పాటు బాబా ఏదైతే ఇచ్చారో ఆ స్మృతిని కూడా ప్రత్యక్షం చేయండి – ఏవిధంగా తయారుచేశారు మరియు ఏమి లభించింది!

బాప్‌దాదా ఈ సంవత్సరం తర్వాత ప్రతి ఒక బిడ్డను జీవన్ముక్తి స్థితిలో చూస్తారు. భవిష్యత్తులో జీవన్ముక్తులు అవుతారు కానీ ఆ జీవన్ముక్త సంస్కారాన్ని ఇప్పటి నుండే నింపుకోవాలి మరియు నిరంతర కర్మయోగి, నిరంతర సహజయోగి, నిరంతర ముక్తి ఆత్మ యొక్క సంస్కారాన్ని ఇప్పటినుండే అనుభవంలోకి తీసుకురండి, ఎందుకు? బాప్‌దాదా ఇంతకు ముందు కూడా సైగ చేశారు – సమయం యొక్క పరివర్తన అనేది విశ్వపరివర్తక ఆత్మలైన మీ కోసం ఎదురుచూస్తుంది అని. ప్రకృతి, ప్రకృతి పతులైన మీ కోసం విజయీమాల పట్టుకుని ఆహ్వానిస్తుంది. సమయం విజయీ గంట మ్రోగించడానికి భవిష్యరాజ్యాధికారులైన మీరు ఎప్పుడు వస్తారు, గంట ఎప్పుడు మ్రోగించాలి అని ఎదురుచూస్తుంది. భక్తాత్మలు, మా యొక్క పూజ్య దేవాత్మలు ఎప్పుడు ప్రసన్నమై మాకు ముక్తి యొక్క వరదానం ఇస్తారు అని ఆరోజు కోసం ఎదురు చూస్తున్నారు. దు:ఖీ ఆత్మలు, మా యొక్క దు:ఖహర్త, సుఖకర్త ఆత్మలు ఎప్పుడు ప్రత్యక్షం అవుతారు అని పిలుస్తున్నారు. వీరందరు మీ కోసం ఎదురుచూస్తున్నారు, ఆహ్వానం చేస్తున్నారు. అందువలన ఓ దయాహృదయ, విశ్వకళ్యాణకారి ఆత్మలూ! ఇప్పుడు వీరి నిరీక్షణను పూర్తి చేయండి. అందరూ మీ కోసం ఆగి ఉన్నారు. మీరందరు ముక్తి అయిపోతే సర్వాత్మలు, భక్తులు, ప్రకృతి అన్నీ ముక్తి అయిపోతాయి. కనుక ముక్తులుగా అవ్వండి, ముక్తి ఇచ్చే మాస్టర్‌దాత అవ్వండి. ఇప్పుడు విశ్వపరివర్తన యొక్క బాధ్యతా కిరీటధారులుగా అవ్వండి. భాధ్యతాదారులు ఉంది కదా! బాబాతో పాటు మీరు సహాయకారులు. మీకు దయ రావటంలేదా? మనస్సులో దు:ఖం యొక్క విలాపం అనుభవం అవ్వటంలేదా? ఓ విశ్వపరివర్తక ఆత్మలూ! ఇప్పుడు మీ భాధ్యతా కిరీటధారి అయ్యే మహోత్సవాన్ని జరుపుకోండి. ఇప్పుడు ఫంక్షన్స్ అయితే చాలా, కానీ ఫంక్షన్స్ యొక్క ఫలితం ఏమిటి? గోల్డెన్ చున్నీ వేసుకున్నారు మరియు కిరీటం పెట్టుకున్నారు, జరుపుకున్నారు...... దీనికి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కానీ చున్నీ ధరించడం, మాల ధరించడం, గంధం పెట్టుకోవటం, పాండవులు కిరీటం వలె తలపాగా ధరించడం ఇలా జరుపుకోవడం అంటే బాధ్యతను సంభాళించడం. పిల్లలు సంతోషపడ్డారు మరియు బాబా ఇంకా సంతోషపడ్డారు కానీ భవిష్యత్తు ఏమిటి? వీటన్నింటినీ బీరువాలో పెట్టుకోవటమే జరుపుకోవటం కాదు, ఈ చున్నీ స్వర్ణిమ స్థితికి గుర్తు. కేవలం అలమారులో పెట్టి ఉంచడం కాదు, మనస్సులో స్మృతి ఉంచుకోవాలి. జరుపుకోవటం అంటే బాబా యొక్క కార్యంలో బాధ్యతాధారి అవ్వటం. ఇష్టమే కదా! చున్నీ ధరిస్తే చాలా, ఇది మంచిదే, బాప్‌దాదా కూడా మంచిగా భావిస్తున్నారు, కానీ అవినాశి సహయోగిగా అవ్వాలి.

ఈ సంవత్సరం కోసం బాప్‌దాదా సైగ చేసారు – ఈ సంవత్సరం చివర్లో జనవరి 18 వ తారీఖుకి ముక్తి సంవత్సరం జరుపుకోవాలి అని. చప్పట్లు కొట్టేవారు మేము తయారవుతాము అని అనుకుంటున్నారా? ఇక మరలా బాబా మేము తయారవుదాము అనుకుంటున్నాము కానీ ఏమి చేయము, ఇది అయిపోయింది, అది అయిపోయింది అని చెప్పకండి. ఇలాంటి విషయాల నుండి కూడా ముక్తి అవ్వాలి, ఏమి చేయము అని అనటంకాదు, తయారవ్వవలసిందే. ఈ భాష నుండి కూడా ముక్తి అవ్వాలి. ఏది ఏమైనా జరగవలసిందే, తయారవ్వవలసిందే అని అనుకోవాలి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – 100 హిమాలయ పర్వతాలతో సమానమైన యుద్ధ

Created by Universal Document Converter

పెద్ద విఘ్నాలు వచ్చినా కానీ తొలగిపోము, ఓడిపోము, కిరీటధారణా మహోత్సవాన్ని, ముక్తి సంవత్సరాన్ని తప్పక జరుపుకుంటాం అని అనాలి. బాప్‌దాదా రోజూ చార్ట్ చూస్తారు. ఇక్కడి నుండి వెళ్ళగానే మరలా ట్రైన్‌లోనే ఏమయ్యిందో తెలియదు అనకండి, మరలా ఇంటికి వెళ్ళిన తర్వాత ఇంటిలో కొంగలు హంసలు ఇద్దరం ఉన్నాము కదా కనుక యుద్ధం జరిగి ఇది అయిపోయింది, అది అయిపోయింది.... ! ఇవన్నీ వినను. మీ ఉత్తరం వేస్ట్ పేపర్ బాక్స్‌లో వేసేస్తారు, వినేది లేదు. కనుక తయారవ్వవలసిందే అనే ధృడసంకల్పం పెట్టుకోండి. ఎక్కడ ధృడత ఉంటుందో అక్కడ సఫలత లేకపోవటం అనేది అసంభవం. అందరూ ధృఢసంకల్పం గల వారే కదా! టీచర్స్ చేతులు ఎత్తండి? టీచర్స్ చాలామంది ఉన్నారు. మొత్తం సెంటర్స్ అన్నీ ఖాళీ చేసి వచ్చేసారా ఏమిటి?

ఒక శుభవార్త చెప్తున్నాను - బాప్‌దాదా ఇప్పుడు చూసారు మరియు విన్నారు, మధువనం వారందరూ తమ పరివర్తన యొక్క లక్ష్యం చాలా బాగా పెట్టుకున్నారు. లక్షణాలు అయితే చూస్తాను కానీ లక్ష్యం బాగా పెట్టుకున్నారు. తమలో వచ్చిన పరివర్తన గురించి కూడా వ్రాసారు. పరివర్తన రావటం అనేది మొదలైంది, ఇక ముందు కూడా వస్తుంది అని బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. అందరూ తమ ధృడసంకల్పం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు బాగా చూపించారు. ఇప్పుడు కాగితంపై వ్రాసారు కానీ కాగితంపై వ్రాయడానికి ముందు మొదట అడుగు వేసారు. బాప్‌దాదాకి ఆనందం అనిపించింది ఎందుకు? మొత్తం ప్రపంచానికి అర్జునులు మధువన నివాసీలు. మొదట నిమిత్తులు మధువననివాసీలు, రెండవ నెంబర్ నిమిత్తులు - దేశ, విదేశాలలోని నిమిత్త టీచర్స్ మరియు మొత్తం పరివారం యొక్క సర్వ సహయోగి బ్రాహ్మణాత్మలు. మధువనం యొక్క పటం చూస్తే చాలా మారిపోయినట్లు బాబాకి కనిపించాలి. మధువనంవారు తక్కువమంది వచ్చారు. కొంతమంది అసలు వ్రాయలేదు కూడా! ముందు కూర్చున్నవారు చాలా తక్కువమంది వ్రాసారు. చాలా బిజీగా ఉన్నట్లున్నారు కానీ బాబా చెప్పినప్పుడు వ్రాయటం వలన కూడా మార్కులు జమ అవుతాయి. ఒకవేళ వ్రాయకపోతే ఎగ్‌స్ట్రా మార్కులు తక్కువ అయిపోతాయి, నష్టపోతారు. స్వయంగా బాబా ద్వారా ఆజ్ఞ లభించినా, నిమిత్త ఆత్మలైన దాదీల ద్వారా లభించినా దానికి గౌరవం ఇవ్వటం చాలా అవసరం. దీనిలో సాకులు చెప్పకూడదు, సోమరితనంగా అవ్వకూడదు. మార్కులు జమ అవ్వవు. ఇక ముందు కోసం బాప్‌దాదా చెప్తున్నారు. అందువలన దీనికి గొప్పతనం ఇవ్వటం అంటే మహాన్‌గా అవ్వటం. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకండి. పిల్లలు చాలా చతురులు, బాప్‌దాదాకి తెలుసు కదా అంటారు, తెలుసు, అయినా కానీ ఎందుకు చెప్పారు? తెలిసి ఉండి కూడా చెప్పారు కదా! ఇలా చెప్పి తప్పించుకోకూడదు, కొన్ని పనులు చిన్నవి అయినా కానీ వాటిని చేయటంలో మరిన్ని మార్కులు జమ అవుతాయి. కొంతమంది విధ్యార్థులు గత సంస్కారానికి వశమై చాలా మంచి ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్తున్నారు కానీ ఏదొక బంగారు దారం, చాలా లోతైన దారం వారిని ముందుకి వెళ్ళనివ్వటం లేదు. ఈ లోతైన దారం మిగిలిపోయింది అని వారు అనుకుంటున్నారు కూడా కానీ... కానీ.... అని అంటారు. చిన్న చిన్న విషయాలలో కూడా అలాగే అనటం ద్వారా మార్కులు జమ చేసుకునే పురుషార్థీలు కూడా ఉన్నారు. ఇలా కొన్ని కొన్ని మార్కులను కలుపుకుంటూ ముందుకి కూడా వెళ్ళిపోతారు. ఇలాంటి వారు ఉదాహరణగా కూడా బాప్‌దాదా దగ్గర ఉన్నారు. అందువలన సహజ పద్ధతి ఏమిటంటే చిన్న చిన్న విషయాలను

Created by Universal Document Converter

అలాగే అని అనటం ద్వారా మార్కులు జమ చేసుకుంటూ వెళ్ళండి, కట్ చేయకండి, జమ చేసుకోండి చాలామంది మంచి ఉత్సాహ, ఉల్లాసాలను చూపించారు, ఇలా ధృడసంకల్పం పెట్టుకున్నవారికి విశేషంగా మధువన నివాసి పిల్లలకు అలాగే అని అనినందుకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రియస్మృతులు కూడా ఇస్తున్నారు. లక్షరెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకు? ఎందుకంటే మధువనం అంటే బాప్‌దాదా యొక్క స్వరూపాన్ని ప్రత్యక్షం చేసే అద్దాలమహల్ కాగితం వరకు వచ్చినందుకు సంతోషం, ఇక కర్మలోకి తీసుకురావాలి, సరేనా! మంచిది, శుభాకాంక్షలు.!

30 సంవత్సరాల నుండి ఉన్నవారు చాలా ఆనందంలో ఉన్నారు కదా! (1000 మంది వచ్చారు) లేచి నిల్చోండి అని బాప్‌దాదా అంటే మాతలు ముందుకు వచ్చేస్తారు అందువలన లేవమని అనటంలేదు. ఉత్సవం జరుపుకునేవారు చేతులు ఎత్తండి! బాప్‌దాదాకి ఈ గ్రూప్ అంటే చాలా, చాలా, చాలా హృదయపూర్వక గౌరవం, ఎందుకు? ఎందుకంటే ఈ పాండవులు, మరియు మాతలే సేవ యొక్క స్థాపనలో, ఆదిలో సేవాకేంద్రాలు తెరిచే సమయంలో, బీదజీవితం ఉన్నప్పుడు ఆ బీద జీవితంలో సేవాకేంద్రాలు తెరిచారు. అలాంటి అవసర సమయంలో ఈ సేన తమ తనువు, మనస్సు, ధనాలతో నిమిత్తమై సేవాస్థానాలను స్థాపించారు. అవసర సమయంలో ఎవరైతే సహయోగి అవుతారో వారి 8 అణాలు, 8 కోట్లు అయిపోతాయి. బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంది – వారు స్వయం బంధనాలలో ఉంటూ కూడా ఒక గిన్నెతో పిండి, ఒక గిన్నెతో పంచదార, ఒక గిన్నెతో నెయ్యి, ఇలా గిన్నెలు, గిన్నెలు తెచ్చేవారు. అంటే ఎంత సత్యమైన మనసో ఆలోచించండి! తమ ఇంటి ఖర్చుతో బాప్‌దాదా యొక్క సేవాకేంద్రం నడిపించేవారు. తమ వ్యక్తిగత జమఖాతా నుండి తమ ఖర్చులు తగ్గించుకుని సేవాకేంద్రాలను స్థాపించారు. అంటే వీరికి ఎంత భాగ్యం! ఆవిధంగా సమయానికి సహయోగి అయిన ఆత్మలకు బాప్‌దాదా కూడా నమస్తే చెప్తున్నారు. వీరి అనుభవం చాలా మంచిది, భాగవతం అంతా వీరిదే. అందువలన బాప్‌దాదా సంతోషిస్తున్నారు – అందరు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ప్రయత్నం చేసి చేరుకున్నారు. దీనికి కూడా బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కర్రలు పట్టుకుని నడుచుకుంటూ వచ్చారు. మీకు రెండు కాళ్ళే కానీ వీరికి మూడుకాళ్ళు. వారు నడుస్తుంటే దృశ్యం బావుంది కదా! వీరిని నడిపించి చూడండి! రేపు వీరిచే యాత్ర చేయించండి, క్లాస్ రూమ్ నుండి బండారీ వరకు నడిపించండి చాలు, ఎలా నడుస్తారో చూడండి, దృశ్యం చాలా బావుంటుంది. ఎవరూ పడిపోకూడదు. ఎవరైనా పడిపోయేవారుంటే కూర్చుండిపోండి, పడిపోకండి. బాప్‌దాదా వీరిచేత నాట్యం చేయించాలి అనుకుంటున్నారు కానీ మీరందరు అలజడి అయిపోతారు. అందువలన కూర్చునే నాట్యం చేయండి.చేతులతో, పాదాలతో కాదు. మంచిది! మీకు కూడా బావుంది కదా!వృద్ధుల ఆశీర్వాదాలు చాలా మంచిగా ఉంటాయి. పాండవులు కూడా మంచివారు, పాండవుల సహయోగం కూడా తక్కువ కాదు. బయటతిరిగేది పాండవులే. అందువలన పాండవులకు కూడా బాప్‌దాదా మరియు పరివారం అందరి నుండి చాలా, చాలా హృదయపూర్వక ఆశీర్వాదాలు. మంచిది!

**నలువైపుల ఉన్నటువంటి అతి శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు, పరమాత్మ పాలన యొక్క అధికారి ఆత్మలకు, పరమాత్మ చదువు యొక్క అధికారి ఆత్మలకు, పరమాత్మ సద్గురువు యొక్క వరదానాలకు అధికారి అయిన ఆత్మలకు, సదా ధృఢత ద్వారా సఫలత పొందే అధికారులకు,**

Created by Universal Document Converter

సదా అఖండ యోగి, అచంచల యోగి, సదా విశ్వపరివర్తన యొక్క బాధ్యతాకిరీటధారులకు, సదా సర్వ ప్రాప్తులను ప్రత్యక్షంగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సేవతో పాటు దేహంలో ఉంటూ విదేహిస్థితి యొక్క అనుభవం పెంచుకోండి ..... 21-11-98

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన పిల్లలని చూసి సంతోషిస్తున్నారు. ఎందుకంటే బాబాకి తెలుసు - చివరి పురుషార్థి అయినా కానీ నా యొక్క ప్రతి బిడ్డ విశ్వంలో అందరికంటే ఉన్నతోన్నత భాగ్యవంతులు అని. ఎందుకంటే భాగ్యవిధాత బాబాను తెలుసుకుని, గ్రహించి భాగ్యవిధాతకి స్వయంగా పిల్లలు అయ్యారు. ఈవిధమైన భాగ్యం కల్పమంతటిలో ఏ ఆత్మకి లేదు మరియు ఉండదు. వెనువెంట విశ్వమంతటిలో మీ కంటే సంపత్తి వంతులు, ధనవంతులు ఎవరు ఉండరు. ఎంత కోట్లాధిపతులైనా కానీ పిల్లలైన మీ యొక్క ఖజానాలతో సమానం కాలేరు. ఎందుకంటే పిల్లలైన మీకు ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన ఉంది. ప్రతి రోజూ రోజంతటిలో ఒకటి, రెండు అడుగులు అయినా కానీ బాబా స్మృతిలో ఉండి వేస్తే ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన అవుతుంది. అంటే రోజంతటిలో ఎన్ని కోట్లు జమ అయ్యాయి? ఒక రోజులో కోటానుకోట్లు సంపాదించుకునేవారు ఎవరైనా ఉంటారా! అందువలన బాప్‌దాదా చెప్తున్నారు - అందరికంటే భాగ్యవంతులను లేదా ప్రపంచంలోకెల్లా ధనవంతమైన ఆత్మని చూడాలంటే బాబా పిల్లలని చూడండి అని.

పిల్లలైన మీ దగ్గర కేవలం స్థూలధనం యొక్క ఖజానా ఒక్కటే కాదు; వారయితే కేవలం స్థూలధనంతో మాత్రమే ధనవంతులు. పిల్లలైన మీరు ఎన్ని ఖజానాలతో సంపన్నులు! ఖజానాల జాబితా తెలుసు కదా? స్థూలధనం అనేది గొప్పవిషయమేమి కాదు కానీ మీ దగ్గర జ్ఞానఖజానా, శక్తుల ఖజానా, సర్వ గుణాల ఖజానా, సంతోష ఖజానా, మరియు సర్వులకి సుఖం, శాంతి యొక్క మార్గం చెప్పటం ద్వారా లభించే ఆశీర్వాదాల ఖజానా... ఈ అవినాశి ఖజానాలన్నీ పరమాత్మ పిల్లల దగ్గర తప్ప మరెవ్వరి దగ్గర ఉండవు. బాప్‌దాదాకి ఇటువంటి ఖజానాలకి యజమానులైన పిల్లలంటే ఎంతో ఆత్మికగర్వంగా ఉంటుంది! బాప్‌దాదా సదా పిల్లలను ఈవిధంగా సంపన్నంగా చూసి - ఓహో పిల్లలూ! ఓహో!! అని పాడుతున్నారు. మీకు కూడా మీ గురించి ఇంత ఆత్మికగర్వం అంటే నషా ఉంది కదా! చేతులతో చప్పట్లు కొట్టగలరా! (అందరూ చప్పట్లు కొట్టారు) రెండు చేతులను ఎందుకు కష్టపెడతారు, ఒక చేతితో కొట్టండి (చేయి ఊపటం). ఒక చేతితో చప్పట్లు కొట్టడం వస్తుందా. బ్రాహ్మణుల పద్ధతులన్నీ ప్రత్యేకమైనవి. బ్రాహ్మణులు శాంతి ప్రియులు అందువలన చప్పట్లు కూడా శాంతిగా కొట్టడం సరైనది. కనుక నషా అయితే అందరికీ ఉంది

Created by Universal Document Converter

సదా అఖండ యోగి, అచంచల యోగి, సదా విశ్వపరివర్తన యొక్క బాధ్యతాకిరీటధారులకు, సదా సర్వ ప్రాప్తులను ప్రత్యక్షంగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సేవతో పాటు దేహంలో ఉంటూ విదేహిస్థితి యొక్క అనుభవం పెంచుకోండి ..... 21-11-98

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన పిల్లలని చూసి సంతోషిస్తున్నారు. ఎందుకంటే బాబాకి తెలుసు - చివరి పురుషార్థి అయినా కానీ నా యొక్క ప్రతి బిడ్డ విశ్వంలో అందరికంటే ఉన్నతోన్నత భాగ్యవంతులు అని. ఎందుకంటే భాగ్యవిధాత బాబాను తెలుసుకుని, గ్రహించి భాగ్యవిధాతకి స్వయంగా పిల్లలు అయ్యారు. ఈవిధమైన భాగ్యం కల్పమంతటిలో ఏ ఆత్మకి లేదు మరియు ఉండదు. వెనువెంట విశ్వమంతటిలో మీ కంటే సంపత్తి వంతులు, ధనవంతులు ఎవరు ఉండరు. ఎంత కోట్లాధిపతులైనా కానీ పిల్లలైన మీ యొక్క ఖజానాలతో సమానం కాలేరు. ఎందుకంటే పిల్లలైన మీకు ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన ఉంది. ప్రతి రోజూ రోజంతటిలో ఒకటి, రెండు అడుగులు అయినా కానీ బాబా స్మృతిలో ఉండి వేస్తే ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన అవుతుంది. అంటే రోజంతటిలో ఎన్ని కోట్లు జమ అయ్యాయి? ఒక రోజులో కోటానుకోట్లు సంపాదించుకునేవారు ఎవరైనా ఉంటారా! అందువలన బాప్‌దాదా చెప్తున్నారు - అందరికంటే భాగ్యవంతులను లేదా ప్రపంచంలోకెల్లా ధనవంతమైన ఆత్మని చూడాలంటే బాబా పిల్లలని చూడండి అని.

పిల్లలైన మీ దగ్గర కేవలం స్థూలధనం యొక్క ఖజానా ఒక్కటే కాదు; వారయితే కేవలం స్థూలధనంతో మాత్రమే ధనవంతులు. పిల్లలైన మీరు ఎన్ని ఖజానాలతో సంపన్నులు! ఖజానాల జాబితా తెలుసు కదా? స్థూలధనం అనేది గొప్పవిషయమేమి కాదు కానీ మీ దగ్గర జ్ఞానఖజానా, శక్తుల ఖజానా, సర్వ గుణాల ఖజానా, సంతోష ఖజానా, మరియు సర్వులకి సుఖం, శాంతి యొక్క మార్గం చెప్పటం ద్వారా లభించే ఆశీర్వాదాల ఖజానా... ఈ అవినాశి ఖజానాలన్నీ పరమాత్మ పిల్లల దగ్గర తప్ప మరెవ్వరి దగ్గర ఉండవు. బాప్‌దాదాకి ఇటువంటి ఖజానాలకి యజమానులైన పిల్లలంటే ఎంతో ఆత్మికగర్వంగా ఉంటుంది! బాప్‌దాదా సదా పిల్లలను ఈవిధంగా సంపన్నంగా చూసి - ఓహో పిల్లలూ! ఓహో!! అని పాడుతున్నారు. మీకు కూడా మీ గురించి ఇంత ఆత్మికగర్వం అంటే నషా ఉంది కదా! చేతులతో చప్పట్లు కొట్టగలరా! (అందరూ చప్పట్లు కొట్టారు) రెండు చేతులను ఎందుకు కష్టపెడతారు, ఒక చేతితో కొట్టండి (చేయి ఊపటం). ఒక చేతితో చప్పట్లు కొట్టడం వస్తుందా. బ్రాహ్మణుల పద్ధతులన్నీ ప్రత్యేకమైనవి. బ్రాహ్మణులు శాంతి ప్రియులు అందువలన చప్పట్లు కూడా శాంతిగా కొట్టడం సరైనది. కనుక నషా అయితే అందరికీ

Created by Universal Document Converter

ఉంది మరియు ఇక ముందు కూడా ఉంటుంది. నిశ్చితం అయిపోయింది. బాప్‌దాదా సమయం పరివర్తన యొక్క తీవ్ర వేగాన్ని చూసి పిల్లల పురుషార్ధం యొక్క వేగాన్ని కూడా చూస్తున్నారు. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను సదా జీవన్ముక్తి స్థితిలో చూడాలనుకుంటున్నారు. తండ్రి నుండి ముక్తి – జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని తీసుకోవడానికి రండి అని మీరందరు శపథం చేస్తారు కదా! కానీ మీకు అయితే ముక్తి – జీవన్ముక్తి యొక్క వారసత్వం లభించింది కదా? లేక లభించలేదా? (లభించింది) సత్యయుగంలో లేదా ముక్తిధామంలో ముక్తి – జీవన్ముక్తి యొక్క అనుభవం చేసుకోలేరు. ముక్తి – జీవన్ముక్తి వారసత్వం యొక్క అనుభవం ఇప్పుడు సంగమయుగంలోనే చేసుకోవాలి. జీవితంలో ఉంటూ, సమయం ప్రమాదకరంగా ఉన్నా, పరిస్థితులు, సమస్యలు, వాయు మండలం రెండురెట్లు కళంకితంగా ఉన్నా వీటన్నింటి ప్రభావాల నుండి ముక్తిగా, జీవితంలో ఉంటూ రకరకాల బంధనాలన్నింటి నుండి ముక్తిలుగా ఉండాలి, ఒక సూక్ష్మబంధన కూడా ఉండకూడదు – ఈవిధంగా జీవన్ముక్తులు అయ్యారా? లేక అంతిమంలో అవుతారా? ఇప్పుడు అవుతారా లేక అంతిమంలో తయారవుతారా? తయారవ్వాల్సింది అంతిమంలో కాదు, ఇప్పుడే తయారవ్వాలి లేదా తయారయ్యాం లేదా తయారవ్వాల్సిందే అనేవారు చేతులు ఎత్తండి! (అందరు చేతులు ఎత్తారు). రెండింటిలో కలిసిపోయి చేతులు ఎత్తుతున్నారు, తెలివైనవారు. తెలివి చూపించండి కానీ బాప్‌దాదా ఇప్పటినుండి స్పష్టంగా చెప్తున్నారు – దయచేసి ధ్యాస పెట్టండి. (అటెంక్షన్ ప్లీజ్) బాబా ప్రతి ఒక బ్రాహ్మణ బిడ్డను బంధన్ముక్తులుగా, జీవన్ముక్తులుగా తయారు చేయవలసిందే. ఏ విధి ద్వారా అయినా కానీ తయారుచేయటం తప్పదు. ఆ విధులు ఏమిటో తెలుసు కదా! ఇంత తెలివైనవారే కదా! తయారవ్వవలసింది మీరే. మీరు కావాలనుకున్నా, వద్దనుకున్నా కానీ తయారవ్వవలసిందే. అప్పుడు ఏమి చేస్తారు? (ఇప్పటి నుండే తయారవుతాం) మీ నోట్లో గులాబ్‌జామ్. అందరి నోట్లోకి గులాబ్‌జామ్ వచ్చేసింది కదా! ఇప్పుడు బంధన్ముక్తులుగా అవ్వాలి దాని కోసం ఈ గులాబ్‌జామ్. అంతేకానీ గులాబ్‌జామ్ తినటం కాదు.

హాల్ చాలా అందంగా ఉంది. అందరూ ఒక మాల (హారం) వలె కనిపిస్తున్నారు. ఇక్కడికి వచ్చి చూస్తే మాల వలె అనిపిస్తుంది. ఇక్కడ కుర్చీలవారి మాల తయారయ్యింది. మంచిది. కారణంగానో, అకారణంగానో ఇప్పుడు కుర్చీ తీసుకున్నారు కదా! అదేవిధంగా బాప్‌దాదా అంతిమసమయాన్ని అనుసరించి ఈల మ్రోగించగానే జీవన్ముక్తి యొక్క కుర్చీలో కూర్చోండి అంటే కూడా కూర్చుంటారా లేక ఇప్పుడే కుర్చీపై కూర్చుంటారా? అలాగని క్రింద కూర్చున్నవారు కుర్చీ తీసుకోరు అని అర్ధం కాదు, మొదట మీరే. క్రింద కూర్చోవటం – తపస్సుకి గుర్తు, ఆరోగ్యానికి గుర్తు. క్రింద కూర్చోవటం ఆరోగ్యం కూడా మరియు తపస్సు ద్వారా సర్వ ఖజానాల ధనం కూడా లభిస్తుంది. ఆరోగ్యం మరియు ధనం ఉన్నచోట సంతోషం ఉండనే ఉంటుంది. మంచిది, ఆరోగ్యవంతులు మరియు ధనవంతులు కూడా.

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క మూడురకాల స్థితులను చూస్తున్నారు. 1. పురుషార్థిలు, వీరిలో పురుషార్థులు, మరియు తీవ్రపురుషార్థులు కూడా ఉన్నారు 2. పురుషార్థం యొక్క ప్రాలబ్ధం అంటే జీవన్ముక్తి స్థితిని అనుభవం చేసుకునేవారు. 3. అంతిమ సంపూర్ణస్థితి – దేహంలో ఉంటూ విదేహిస్థితి యొక్క అనుభవం. ఇలా మూడు రకాల స్థితులను చూశారు. పురుషార్థిస్థితిలో ఎక్కుమందిని చూసారు. పురుషార్థానికి ప్రాలబ్ధం – జీవన్ముక్తి, అంతేకానీ [illegible] నిమిత్తంగా

Created by Universal Document Converter

అవ్వటం లేదా మంచి ఉపన్యాసకులుగా అవ్వటం లేదా డ్రామానుసారం వేర్వేరు విశేషసేవలకి నిమిత్తంగా అవ్వటం.... ఇవి ప్రాలబ్ధం కాదు. ఇవి ముందుకి వెళ్ళడానికి, సర్వుల ద్వారా ఆశీర్వాదాలు పొందడానికి సహాయపడేవి. కానీ ప్రాలబ్ధం అంటే జీవన్ముక్తి. ఏ బంధన ఉండకూడదు. మీరు ఒక చిత్రం చూపిస్తారు కదా – సాధారణ అజ్ఞాని ఆత్మను ఎన్ని రకాల త్రాళ్ళు బంధించినట్లు చూపిస్తారు! అవి అజ్ఞానీ ఆత్మలకు ఇనుపసంకెళ్ళు, పెద్ద పెద్ద బంధనాలు కానీ జ్ఞానీ ఆత్మలకు చాలా లోతైన, ఆకర్షణీయమైన దారాలు ఉన్నాయి. పైకి కనిపించే ఇనుప సంకెళ్ళు లేవు. చాలా లోతైన, సూక్ష్మమైన దారాలు ఉన్నాయి. వ్యక్తిత్వంగా అనిపించేవి కూడా ఉన్నాయి ఈ దారాలు పైకి కనిపించవు. మంచితనంగా అనిపిస్తాయి. మంచితనం ఉండదు కానీ మేము చాలా మంచివాళ్ళం, మేము చాలా ముందుకి వెళ్తున్నాం అని అనుభూతి చేయిస్తాయి. ఇలా జీవన బంధన యొక్క దారాలు చాలామందికి ఉన్నట్లుగా బాప్‌దాదా చూశారు. ఒకటి అయినా, సగం అయినా కానీ ఉన్నాయి. జీవన్ముక్తులు అయిన వారు చాలా చాలా తక్కువమందిని చూశారు. బాప్‌దాదా చూస్తున్నారు – లెక్కప్రకారంగా ఈ జీవన్ముక్తి స్థితి అనేది రెండవ స్థితి, అంతిమ స్థితి ఏమిటంటే దేహానికి అతీతంగా విదేహి స్థితి. ఆ స్థితి కొరకు మరియు పైన చెప్పినటువంటి స్థితి కొరకు చాలా–చాలా–చాలా ధ్యాస అవసరం. 99వ సంవత్సరం రాబోతుంది ఇప్పుడు ఏమవుతుంది? ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదు? అని పిల్లలందరు అడుగుతున్నారు.

బాప్‌దాదా చెప్తున్నారు – 99వ సంవత్సరము అనే విషయాన్ని వదిలేయండి ఇప్పటినుండి విదేహిస్థితి యొక్క అనుభవం చాలా కావాలి. ఏవైతే పరిస్థితులు వస్తున్నాయో మరియు రానున్నాయో వాటి ప్రకారం విదేహిస్థితి యొక్క అభ్యాసం చాలా కావాలి. ఇలా అవ్వదు, అలా అవ్వదు కదా, ఏమవుతుందో ఈ ప్రశ్నలు, విషయాలు అన్నింటినీ వదిలేయండి. విదేహి అభ్యాసం ఉన్న పిల్లలపై ఏ పరిస్థితి లేదా ఏ అలజడి ప్రభావం వేయలేదు. ప్రకృతి యొక్క పంచతత్వాలు చలింపచేయడానికి ప్రయత్నించినా కానీ విదేహి స్థితి యొక్క అభ్యాసి ఆత్మ పూర్తిగా అచంచలంగా, స్థిరంగా ఉంటూ పాస్ విత్‌ఆనర్‌గా అన్ని విషయాలలో పాస్ అయిపోతారు. మరియు బ్రహ్మాబాబా సమానంగా పాస్‌విత్ ఆనర్‌కి రుజువుగా ఉంటారు.

బాప్‌దాదా సమయం అనుసరించి సైగ చేస్తున్నారు మరియు చేస్తుంటారు కూడా. మీరు ఆలోచిస్తున్నారు, ప్లాన్ తయారు చేస్తున్నారు తయారుచేయండి, ఆలోచించండి మంచిదే కానీ ఏమౌతుందో!... అని ఆశ్చర్యచకితులు అవ్వకండి. విదేహిగా, సాక్షిగా అయ్యి ఆలోచించండి. కానీ ఆలోచించారు మరియు ప్లాన్ తయారు చేశారు మరియు సెకనులో స్వచ్ఛమైనస్థితి తయారు చేసుకుంటూ వెళ్ళిపోండి. ఇప్పుడు ఈ స్థితి అవసరం. ఈ విదేహిస్థితి పరిస్థితిని చాలా సహజంగా దాటిస్తుంది. మేఘాలు వచ్చి వెళ్ళిపోయినట్లుగా దాటేస్తారు. విదేహి అయిన వారు అచంచలంగా, స్థిరంగా అయ్యి ఆట చూస్తుంటారు. ఇప్పుడు అంతిమసమయం గురించి ఆలోచిస్తున్నారు కానీ అంతిమస్థితి గురించి ఆలోచించండి.

నలువైపుల సేవాసమాచారం అంతా బాప్‌దాదా వింటూ ఉంటారు. మరియు అలసిపోని సేవాధారులందరికీ మనస్పూర్వకంగా శుభాకాంక్షలు కూడా ఇస్తారు. చాలా మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో సేవ చేస్తున్నారు, ఇక ముందు కూడా చేస్తూ ఉండండి కానీ సేవ మరియు స్థితి యొక్క సమానతలో అప్పుడప్పుడు ఇటువైపుకి, అప్పుడప్పుడు అటువైపుకి వంగిపోతున్నారు.

Created by Universal Document Converter

అందువలన సేవ బాగా చేయండి. సేవ చేయవద్దు అని బాప్‌దాదా అనటంలేదు. ఇంకా అట్టహాసంగా చేయండి కానీ సదా సేవ మరియు స్థితి యొక్క సమానత ఉంచుకోండి. స్థితిని తయారు చేసుకోవటంలో కొంచెం శ్రమ అనిపిస్తుంది, సేవ అయితే సహజంగా అనిపిస్తుంది. అందువలన సేవాబలం, స్థితి కంటే కొంచెం ఉన్నతంగా ఉంటుంది. సమానత ఉంచుకోండి మరియు బాప్‌దాదా యొక్క, సేవ చేసే ఆత్మలందరి యొక్క మరియు సంబంధ - సంపర్కంలోకి వచ్చే బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలు తీసుకుంటూ నడవండి. ఈ ఆశీర్వాదాల ఖాతాను చాలా జమ చేసుకోండి.

ఇప్పుడు ఆశీర్వాదాల యొక్క ఖాతా ఆత్మలైన మీలో ఎంత సంపన్నంగా ఉండాలంటే ద్వాపరయుగం నుండి మీ చిత్రాల ద్వారా అందరికీ ఆశీర్వాదాలు లభించాలి, అనేక జన్మలు ఆశీర్వాదాలు ఇవ్వాలి కానీ జమ ఒక జన్మలోనే చేసుకోవాలి. అందువలన ఏమి చేస్తారు? స్థితిని సదా ముందు ఉంచుకుని సదా సేవలో ముందుకు వెళ్ళండి. ఏమౌతుందో అని ఆలోచించకండి. బ్రాహ్మణాత్మలకు అంతా మంచిదే, మంచే జరగనున్నది. కానీ సమానత ఉంచుకునేవారికి సదా మంచే జరుగుతుంది. సమానత తక్కువైతే అప్పుడప్పుడు మంచి, అప్పుడప్పుడు కొద్దిగా మంచి జరుగుతుంది. ఏమి చేయాలో విన్నారా? ప్రశార్ధకంగా, ఆశ్చర్యార్ధకంగా ఆలోచించడం సమాప్తి చేయండి. ఇలా అవ్వదు కదా! అలా అవ్వదు కదా!.....అనుకోకండి. ఇది స్థితిని అలజడి చేస్తుంది.

క్రొత్త, క్రొత్త వారు కూడా చాలామంది వచ్చారు. ఈ కల్పంలో ఎవరైతే మొదటిసారిగా మధువనం వచ్చారో వారు చేతులు ఎత్తండి! చాలా మంచిది! బాప్‌దాదా క్రొత్త, క్రొత్త పిల్లలను చూసి సంతోషిస్తున్నారు మరియు చాలా సంతోషంతో స్వాగతం పిల్లలూ! సుస్వాగతం!! అని అంటున్నారు. మంచిది. అంతిమానికి ముందుగానే చేరుకున్నారు. అయినా కానీ కలుసుకునే సమయానికే చేరుకున్నారు. అందువలన వెనుక వచ్చినవారికి కూడా ముందుకు వెళ్ళే అవకాశం ఇప్పుడు కూడా ఉంది. కనుక మీరు స్వర్ణిమ అవకాశం తీసుకోండి.

(డబల్‌విదేశీయులు చాలా మంది వచ్చారు) విదేశీ గ్రూప్ నిల్చోండి. విదేశాలలో కూడా ఒక విశేషత బాప్‌దాదాకి చాలా ఇష్టం అనిపిస్తుంది. అది ఏమిటి? అందరికీ చాలా ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి - విదేశాల యొక్క మూలమూలల్లో బాబా యొక్క స్థానాలు తయారుచేయాలి అని. మరియు తయారుచేశారు కూడా! ఈ సంవత్సరంలో ఎన్ని స్థానాలు తయారుచేసారు? (12-15) నలువైపుల సందేశం లభించాలి అనే ఉత్సాహం ఉంది. ఈ లక్ష్యం చాలా మంచిగా ఉంది. ఎక్కడికి వెళ్ళినా కానీ అక్కడ ఎవరొకరిని నిమిత్తంగా చేయాలనే సేవాలక్ష్యం బావుంది. ఇది విశేషత. ప్రతి ఒక్కరు ఎంత వీలైతే అంత తమనితాము సేవకి నిమిత్తంగా చేసుకునే ఆఫర్ ఇస్తారు మరియు ప్రత్యక్షంగా కూడా చేస్తారు. ఇల్లు, ఇల్లు బాబా ఇల్లు అవ్వాలి అని అనుకుంటారు. ఈ ఉత్సాహ, ఉల్లాసాలు చాలా మంచిగా ఉన్నాయి. అందువలన ఈ ఉత్సాహ, ఉల్లాసాలతో మరింత ముందుకు వెళ్ళాని బాప్‌దాదా ముందుగానే శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా విదేశీ అంటే విశ్వకళ్యాణానికి నిమిత్తమైన పిల్లలకు చెప్తున్నారు - ఇప్పుడు సేవ మరియు విదేహి స్థితిలో నెంబర్‌వన్‌గా విదేశీ పిల్లలే అవ్వాలి అని. ఎప్పుడు తయారవ్వాలి? 99సం॥లో తయారవుతారా లేక 2000సం॥లో అవుతారా? ఎప్పుడో కాదు ఇప్పుడే తయారవ్వాలి. అవ్యక్త బాబా యొక్క పాలనకి ప్రత్యక్ష రుజువు ఇవ్వాలి. ఎలా అయితే బ్రహ్మాబాబా అవ్యక్తమూర్తి అయ్యి విదేహి స్థితి ద్వారా

Created by Universal Document Converter

కర్మాతీతంగా అయ్యారు. మీరు అవ్యక్త బ్రహ్మ యొక్క విశేష పాలనకి పాత్రులు. కనుక అవ్యక్త పాలనకి బదులు ఇవ్వటం అంటే విదేహిగా అవ్వాలి. సేవ మరియు స్థితిని సమానంగా ఉంచుకోవాలి. సరేనా, అంగీకారమేనా? చేయాల్సిందే. చేస్తాం, చూస్తాం అని అనాలని బాప్‌దాదా అనుకోవటం లేదు. చేయాల్సిందే, చేయాల్సిందే. మీ భాషలో చెప్పండి - చేయాల్సిందే. టి.విలో చూసేవారు కూడా ఇలా చెప్తున్నారు కదా? బాప్‌దాదా చూస్తున్నారు - భారతదేశంలో చూస్తున్నా, విదేశంలో చూస్తున్నా కానీ అందరికీ ఉత్సాహం వస్తుంది - మేము చేస్తాము, మేము చేస్తాము అని. మేము చేయాల్సిందే అనుకుంటున్నారు. కనుక ముందుగానే శుభాకాంక్షలు. మంచిది!

ఎవరైతే భారతవాసీయులు వచ్చారో భారతవాసీయులకు విశేషనషా ఉంటుంది. బాప్‌దాదా యొక్క అవతరణ కూడా భారతదేశంలోనే జరుగుతుంది. వెనువెంట కలుసుకోవడానికి కూడా భారతదేశంలోనే వస్తారు. డబల్ నషా ఉంటుంది కదా! భారతవాసీయులే విదేశాలలో సందేశం ఇచ్చారు. కనుక భారతవాసీయులే, విదేశాలలో కూడా తమ పరివారాన్ని వెతికి ఒకే పరివారంగా తయారు చేసారు. అందువలన భారతవాసీ పిల్లలకు సదా గొప్పతనం ఉండనే ఉంటుంది, భారతదేశ గొప్పతనం పెరగాలంటే భారతవాసీయులకు గొప్పతనం ఉండే ఉంటుంది. అందువలన ఎవరైతే క్రొత్తవారు, పాతవారు వచ్చారో అందరూ చాలా ప్రేమతో వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరి యొక్క స్నేహం మరియు నలువైపుల సేవా సహయోగాన్ని చూసి సంతోషిస్తున్నారు మరియు పిల్లలు కూడా సదా సంతోషిస్తున్నారు. సంతోషంగా ఉంటున్నారు కదా! ఎప్పుడూ కూడా సంతోషాన్ని తక్కువ చేసుకోకూడదు. ఇది బాబా యొక్క విశేష ఖజానా, అందువలన సంతోషాన్ని ఎప్పుడూ వదలకూడదు, సదా సంతోషంగా ఉండాలి. మంచిది!

**నలువైపుల ఉన్న సర్వశ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలకు, సర్వశ్రేష్ట ఖజానాలకు యజమానులైన వారికి, సదా సేవ మరియు స్థితి యొక్క సమానత ఉంచుకునే జ్ఞాని ఆత్మలకు, సర్వశక్తిసంపన్న ఆత్మలకు, సదా బంధనముక్త, జీవన్ముక్త ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## నాది, నాది అనే దేహాభిమానాన్ని వదలి బ్రహ్మబాబా యొక్క అడుగుపై అడుగు వేయండి ...12-12-98

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క శ్రేష్ట బ్రాహ్మణ ఆత్మలను చూస్తున్నారు. బ్రాహ్మణులు అంటే బ్రహ్మముఖ వంశావళి. ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క భాగ్యాన్ని చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతి బ్రాహ్మణాత్మకు జన్మతోనే స్వయం బ్రహ్మబాబా ద్వారా మస్తకంలో స్మృతి తిలకం పెట్టబడుతుంది. స్వయం భగవంతుడు తిలకధారిగా చేస్తున్నారు. వెనువెంట ప్రతి బ్రాహ్మణాత్మకి పవిత్రత యొక్క మహామంత్రం ద్వారా ప్రకాశ కిరీటాన్ని ధారణ చేయిస్తున్నారు. మరియు వెనువెంట ప్రతి బ్రాహ్మణాత్మని విశ్వకళ్యాణకారి ఆత్మగా తయారు చేసి బాధ్యతా కిరీటాన్ని ధారణ చేయిస్తున్నారు. డబల్ కిరీటం పెడుతున్నారు మరియు స్వయం భగవంతుడు తన హృదయ సింహాస నాధికారిగా చేసుకుంటున్నారు. అంటే జన్మతోనే తిలకధారి, కిరీటధారి మరియు సింహాసనాధికారిగా అవుతున్నారు. ఈవిధమైన శ్రేష్టభాగ్యం కల్పమంతటిలో ఏ ఆత్మకి ఉండదు.

Created by Universal Document Converter

కర్మాతీతంగా అయ్యారు. మీరు అవ్యక్త బ్రహ్మ యొక్క విశేష పాలనకి పాత్రులు. కనుక అవ్యక్త పాలనకి బదులు ఇవ్వటం అంటే విదేహిగా అవ్వాలి. సేవ మరియు స్థితిని సమానంగా ఉంచుకోవాలి. సరేనా, అంగీకారమేనా? చేయాల్సిందే. చేస్తాం, చూస్తాం అని అనాలని బాప్‌దాదా అనుకోవటం లేదు. చేయాల్సిందే, చేయాల్సిందే. మీ భాషలో చెప్పండి - చేయాల్సిందే. టి.వి లో చూసేవారు కూడా ఇలా చెప్తున్నారు కదా? బాప్‌దాదా చూస్తున్నారు - భారతదేశంలో చూస్తున్నా, విదేశంలో చూస్తున్నా కానీ అందరికీ ఉత్సాహం వస్తుంది - మేము చేస్తాము, మేము చేస్తాము అని. మేము చేయాల్సిందే అనుకుంటున్నారు. కనుక ముందుగానే శుభాకాంక్షలు. మంచిది!

ఎవరైతే భారతవాసీయులు వచ్చారో భారతవాసీయులకు విశేషనషా ఉంటుంది. బాప్‌దాదా యొక్క అవతరణ కూడా భారతదేశంలోనే జరుగుతుంది. వెనువెంట కలుసుకోవడానికి కూడా భారతదేశంలోనే వస్తారు. డబల్ నషా ఉంటుంది కదా! భారతవాసీయులే విదేశాలలో సందేశం ఇచ్చారు. కనుక భారతవాసీయులే, విదేశాలలో కూడా తమ పరివారాన్ని వెతికి ఒకే పరివారంగా తయారు చేసారు. అందువలన భారతవాసీ పిల్లలకు సదా గొప్పతనం ఉండనే ఉంటుంది, భారతదేశ గొప్పతనం పెరగాలంటే భారతవాసీయులకు గొప్పతనం ఉండే ఉంటుంది. అందువలన ఎవరైతే క్రొత్తవారు, పాతవారు వచ్చారో అందరూ చాలా ప్రేమతో వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరి యొక్క స్నేహం మరియు నలువైపుల సేవా సహయోగాన్ని చూసి సంతోషిస్తున్నారు మరియు పిల్లలు కూడా సదా సంతోషిస్తున్నారు. సంతోషంగా ఉంటున్నారు కదా! ఎప్పుడూ కూడా సంతోషాన్ని తక్కువ చేసుకోకూడదు. ఇది బాబా యొక్క విశేష ఖజానా, అందువలన సంతోషాన్ని ఎప్పుడూ వదలకూడదు, సదా సంతోషంగా ఉండాలి. మంచిది!

**నలువైపుల ఉన్న సర్వశ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు, సర్వశ్రేష్ఠ ఖజానాలకు యజమానులైన వారికి, సదా సేవ మరియు స్థితి యొక్క సమానత ఉంచుకునే జ్ఞాని ఆత్మలకు, సర్వశక్తిసంపన్న ఆత్మలకు, సదా బంధనముక్త, జీవన్ముక్త ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## నాది, నాది అనే దేహాభిమానాన్ని వదిలి బ్రహ్మాబాబా యొక్క అడుగుపై అడుగు వేయండి ...12-12-98

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మలను చూస్తున్నారు. బ్రాహ్మణులు అంటే బ్రహ్మాముఖ వంశావళి. ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క భాగ్యాన్ని చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతి బ్రాహ్మణాత్మకు జన్మతోనే స్వయం బ్రహ్మాబాబా ద్వారా మస్తకంలో స్మృతి తిలకం పెట్టబడుతుంది. స్వయం భగవంతుడు తిలకధారిగా చేస్తున్నారు. వెనువెంట ప్రతి బ్రాహ్మణాత్మకి పవిత్రత యొక్క మహామంత్రం ద్వారా ప్రకాశ కిరీటాన్ని ధారణ చేయిస్తున్నారు. మరియు వెనువెంట ప్రతి బ్రాహ్మణాత్మని విశ్వకళ్యాణకారి ఆత్మగా తయారు చేసి బాధ్యతా కిరీటాన్ని ధారణ చేయిస్తున్నారు. డబల్ కిరీటం పెడుతున్నారు మరియు స్వయం భగవంతుడు తన హృదయ సింహాస నాధికారిగా చేసుకుంటున్నారు. అంటే జన్మతోనే తిలకధారి, కిరీటధారి మరియు సింహాసనాధికారిగా అవుతున్నారు. ఈవిధమైన శ్రేష్ఠభాగ్యం కల్పమంతటిలో ఏ ఆత్మకి ఉండదు.

Created by Universal Document Converter

బ్రాహ్మణులైన మేము జన్మతోనే ఈవిధమైన భాగ్య వంతులుగా అవుతున్నాం అని మీ శ్రేష్ఠ భాగ్యం స్మృతిలో ఉంటుందా? బ్రాహ్మణులైన మీకు గుర్తుగా ప్రపంచంలోని వారు కృష్ణుడి రూపంలో చూపించారు కానీ కృష్ణుడు విశ్వరాజకుమారుడు కనుక రాజ్యానికి గుర్తుగా తిలకం, కిరీటం, సింహాసనం చూపిస్తారు. అయినప్పటికీ కూడా అతనికి బాల్యంలోనే తిలకం, కిరీటం, సింహాసనం లభించవు. కానీ బ్రాహ్మణులైన మీకు తిలకం, కిరీటం, సింహాసనం మూడూ లభిస్తున్నాయి. పరమాత్మ తండ్రి ద్వారా ఈ మూడు ప్రాప్తులు లభించడం ఇది కేవలం బ్రాహ్మణుల భాగ్యంలోనే ఉంది. నా పిల్లలకి ఎంత పెద్ద భాగ్యసితార ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తుందో అని బాప్‌దాదా చూస్తున్నారు. ఇటువంటి భాగ్యసితార మీలో మీకు కూడా కనిపిస్తుందా? సదా మెరుస్తూ కనిపిస్తుందా లేక అప్పుడప్పుడు చాలా మంచిగా మెరుస్తూ, అప్పుడప్పుడు సితార యొక్క మెరుపు తక్కువ అయిపోతుందా? ఈ భాగ్య సితార విచిత్ర సితార. కనుక బాప్‌దాదా పిల్లలైన మిమ్మల్ని చూస్తున్నప్పుడు లేదా కలిసినప్పుడు ప్రతి ఒక బిడ్డ యొక్క మస్తకంలో సితార మెరవటం చూసి సంతోషిస్తారు. మెరుస్తూ, మెరుస్తూ సితార యొక్క మెరుపు ఎందుకు తక్కువ అయిపోతుంది? దీనికి కారణం ఏమిటో మీ అందరికీ బాగా తెలుసు కదా? బాప్‌దాదాకి పిల్లల యొక్క చార్ట్ చూసి నవ్వు వస్తుంది. ఎప్పుడైనా, ఎవరినైనా మీరు ఏవిధంగా తయారవుతారు? మీ లక్ష్యం ఏమిటి? అని అడిగితే ఎక్కువమంది ఒకే జవాబు చెప్తారు - మేము నెంబర్‌వన్ అవ్వాలి, సూర్యవంశీ అవ్వాలి అని. చంద్రవంశీయులైన సీతారాములుగా అవ్వాలని అనుకోరు. మరయితే సూర్యవంశీ నెంబర్‌వన్ అవ్వాలనేదే లక్ష్యం అయితే కనుక ఎటువంటి లక్ష్యమో అటువంటి లక్షణాలు సూర్యవంశీయులలో సదా కనిపించటం అవసరం. పిల్లల లక్ష్యం - సూర్యవంశీయులు అవ్వాలని అంటే సదా విజయీగా అవ్వాలి. నెంబర్‌వన్ సూర్యవంశీల గుర్తు - సదా విజయీ. సూర్యుని కళలు ఎక్కువ అవ్వడం, తక్కువ అవ్వడం అనేది ఉండదు.

ఉదయిస్తాడు మరియు అస్తమిస్తాడు. అంతే కానీ చంద్రవంశీయుల వలె కళలు తక్కువ అవ్వవు. కనుక సూర్యవంశీయులకు గుర్తు - సదా ఏకీరసస్థితి మరియు సదా విజయీ. చంద్రవంశీయులని క్షత్రియులు అని అంటారు. క్షత్రియ జీవితంలో అప్పుడప్పుడు ఓటమి, అప్పుడప్పుడు గెలుపు ఉంటుంది. అప్పుడప్పుడు సఫలతామూర్తిగా, అప్పుడప్పుడు శ్రమమూర్తిగా ఉంటారు. యుద్ధం చేయటం అంటే శ్రమ చేయటం. చంద్రవంశీయుల కళలు ఏకీరసంగా ఉండవు. అందువలన లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి. బాబా సమానంగా అవ్వాలని ఎలా అయితే లక్ష్యం పెట్టుకున్నారో, బాబా సమానంగా అవ్వాలనే ప్రతి ఒక్కరు అంటారు. అయితే బాబా సదా విజయీస్వరూపుడు, ఒకవేళ సదా ఏకీరసస్థితి లేకపోతే నెంబర్‌వన్‌గా అవుతారా? లేక నెంబర్‌వారీలోకి వస్తారా? 1. నెంబర్‌వన్, 2. నెంబర్‌వారీ. కనుక మిమ్మల్ని మీరు అడగండి - మేము నెంబర్‌వన్‌లోకి వస్తామా లేక నెంబర్‌వారీ జాబితాలో ఉన్నామా? అని. నెంబర్‌వన్ అంటే బ్రహ్మాబాబాని అనుసరించండి.

బాప్‌దాదా సహజసాధనం చెప్తున్నారు - అనుసరించడంలో శ్రమ తగ్గుతుంది. బ్రహ్మాబాబా యొక్క పాదం అంటే అడుగు, ప్రతి కార్యం అనే అడుగులు పాదగుర్తులు. పాదగుర్తులపై పాదం వేసి నడవటం సహజం. క్రొత్తమార్గం వెతకనవసరం లేదు. పాదంపై పాదం అంటే అడుగులో అడుగు వేయాలి. ఏ కార్యం చేస్తున్నా, మనసా సంకల్పం చేస్తున్నా, వాచా ద్వారా మాట

Created by Universal Document Converter

మాట్లాడుతున్నా, కర్మలో సంబంధ, సంపర్కంలోకి వస్తున్నా, ప్రతి కర్మ చేసే ముందు ఆలోచించండి – బ్రాహ్మణాత్మనైన నేను ఏ కర్మ చేస్తున్నానో అది బ్రహ్మాబాబా సమానంగా ఉందా? అని. బ్రహ్మాబాబా యొక్క సంకల్పం ఏవిధంగా ఉండేది? నా సంకల్పం కూడా ఆవిధంగానే ఉందా? అని. ప్రతి మాట బ్రహ్మాబాబా సమానంగా ఉందా? ఒకవేళ సమానంగా లేకపోతే చేయకూడదు. ఆలోచించకూడదు, మాట్లాడకూడదు, చేయకూడదు. బ్రహ్మాబాబా యొక్క అడుగు ఒకటి మరియు పిల్లల అడుగు మరొకటి ఉంటే బాబా సమానంగా అవ్వాలనే లక్ష్యం మరియు గమ్యం ఏదైతే ఉందో దానిని ఎలా చేరుకోగలరు? బ్రహ్మ యొక్క కర్మ అనే ప్రతి అడుగు సమానంగా అడుగు వేసి అనుసరిస్తే సదా స్వయాన్ని సహజపురుషార్థిగా అనుభవం చేసుకుంటారు మరియు సదా సంపూర్ణత అనే గమ్యాన్ని సమీపంగా అనుభవం చేసుకుంటారు.

బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అంటే సంపూర్ణత అనే గమ్యానికి చేరుకోవటం. బ్రహ్మాబాబా వతనంలో పిల్లలైన మీ అందరినీ సంపూర్ణ అవ్యక్త ఫరిస్తాగా అవ్వమని ఆహ్వానిస్తున్నారు. బ్రహ్మాబాబా ఆహ్వానగీతం, ఆహ్వానపు మధుర పిలుపు వినిపించడం లేదా? “రండి పిల్లలూ! మధురమైన పిల్లలూ! త్వరగా త్వరగా రండి!! అనే ఈ పాట లేదా పిలుపు వినిపించటం లేదా? బ్రహ్మాబాబా యొక్క పిలుపు వినండి, గ్రహించండి. బ్రహ్మాబాబా ఇదే చెప్తున్నారు – పిల్లలు 99వ సంవత్సరంలో ఏమౌతుంది? అని ఎక్కువ ఆలోచిస్తున్నారు. ఏమవుతుందో, ఇది అవుతుందా, అది అవుతుందా, ఇది అవుతుందా, అవ్వదా.... ఇలాంటి ఆలోచనలోనే ఎక్కువగా ఉంటున్నారు. అప్పుడప్పుడు ఇలా అవ్వదు అనుకుంటున్నారు, అప్పుడప్పుడు అవుతుంది అని ఆలోచిస్తున్నారు. ఇది అవుతుంది, అది అవుతుంది అనే ఈ పాటే పాడుతూ ఉన్నారు. అంతే కానీ స్వయం ఫరిస్తా స్థితిలో, సంపన్న సంపూర్ణ స్థితిలో తీవ్రవేగంతో ముందుకి వెళ్ళాలనే శ్రేష్ట సంకల్పాలు తక్కువ చేస్తున్నారు. అది అవుతుందో, ఏమవుతుందో ... ఇలా దో దో అనే పాట ఎక్కువ పాడుతున్నారు. కానీ బాబా అంటున్నారు – ఏమైనా కానీ మీ లక్ష్యం ఏమిటి? ఏదైతే జరుగుతుందో అది చూడటం లేదా వినటం మీ లక్ష్యమా లేక బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తాగా అవ్వటమా? దాని తయారీలు చేసేశారా? ప్రకృతి తన యొక్క ఏ రంగు, రూపాన్ని చూపించినా కానీ మీరు ఫరిస్తా అయ్యి, బాబా సమానంగా అవ్యక్త రూపధారియై ప్రకృతి యొక్క ప్రతి దృశ్యాన్ని చూడడానికి తయారేనా? ప్రకృతి యొక్క అలజడి యొక్క ప్రభావం నుండి ముక్తి ఫరిస్తాగా అయ్యారా? మీ స్థితిని తయారు చేసుకోవటంలో నిమగ్నం అయ్యి ఉన్నారా లేక ఏమవుతుంది, ఏమవుతుంది అనే ఆలోచనలోనే నిమగ్నం అయ్యి ఉన్నారా? ఏ పరిస్థితి ఎదురుగా వచ్చినా కానీ ప్రకృతిపతులైన మీరు ప్రకృతిపతి అనే ఆసనంపై ఆసీనులు కాగలరా లేక అలజడి అవుతారా? ఇలా అయిపోయింది ఏమిటి? ఇలా అయిపోయింది, అలా అయిపోయింది... ఇలా దృశ్యాల యొక్క వార్తలలో నిమగ్నమై ఉంటారా లేక సంపన్న స్థితిలో స్థితులై ప్రకృతి యొక్క ఏ అలజడిని అయినా వెళ్ళిపోయే మేఘాలుగా అనుభవం చేసుకుంటారా? కనుక బ్రహ్మాబాబా పిల్లలను అడుగుతున్నారు – నా సమానంగా సదాకాలిక ఫరిస్తాగా అయ్యారా? ఎందుకంటే పిల్లలైన మీరు వ్యక్తంలో ఉంటూ అవ్యక్తంగా అవ్వాలి. మీరు అంటారు – బాబా అయితే అవ్యక్తం అయిపోయారు. మమ్మల్ని కూడా ఇలా అవ్యక్తంగా చేయవా అని. బ్రహ్మాబాబా చెప్తున్నారు – మొదట మిమ్మల్ని మీరు అడగండి – బాబా విశ్వకళ్యాణం యొక్క భాద్యతాకిరీటాన్ని ఏదైతే పెట్టారో ఆ కార్యాన్ని సంపన్నం చేసేశారా?

Created by Universal Document Converter

విశ్వకళ్యాణకారిగా అయిపోయారా, విశ్వకళ్యాణం సంపన్నం అయ్యిందా? బ్రహ్మాబాబా అవ్యక్తంగా అయ్యింది ఎందుకంటే పిల్లలకు విశ్వకళ్యాణకార్యాన్ని ఇచ్చి, బంధన నుండి ముక్తి అయ్యి సేవావేగాన్ని తీవ్రం చేయడానికి నిమిత్తంగా అయ్యేటందుకు. దీని యొక్క ప్రత్యక్ష స్వరూపం నలువైపుల చూస్తున్నారు. భారతదేశంలో అయినా, విదేశాలలో అయినా అవ్యక్త బ్రహ్మ ద్వారా వేగం తీవ్రం అయ్యింది మరియు అవ్వాలి కూడా. సేవలో తీవ్రవేగానికి నిమిత్తం ఆధారంగా బ్రహ్మాబాబాయే అవ్వాలి. కానీ రాజ్యాధికారిగా ఒక్క బ్రహ్మాబాబాయే అవ్వరు. బాబాతో పాటు పిల్లలు కూడా రాజ్యాధికారం తీసుకోవాలి. అందువలనే సాకారంలో నిమిత్తంగా సాకారరూపధారి పిల్లలైన మిమ్మల్ని చేసారు. కానీ అంతిమంలో పిల్లలైన మీరందరు వ్యక్తంలో ఉంటూ అవ్యక్తఫరిస్తా అయ్యి విశ్వకళ్యాణ సేవ యొక్క వేగాన్ని తీవ్రం చేసి సమాప్తి మరియు సంపన్నం అవ్వాలి మరియు చేయాలి.బ్రహ్మాబాబా అడుగుతున్నారు – 99వ సంవత్సరంలో సమాప్తి చేసేయాలా? కరతాళ ధ్వని చేయగానే ప్రకృతి తయారుగా నిల్చుంటుంది. కానీ మీరు ఫరిస్తా సమానంగా డబల్‌లైట్ అయిపోయారా? తక్కువలో తక్కువ 108 మంది ఇటువంటి సదా విజయీ అయ్యారా, ఏరకమైన వ్యర్థం లేక వ్యతిరేకసంకల్పాలు, మాట లేదా కర్మ అంటే సర్వుల సంబంధ, సంపర్కంలో పాస్ అయిపోయారా? వ్యర్థం లేదా అశుభం ఈ బరువే సదాకాలికంగా డబల్‌లైట్ ఫరిస్తా అవ్వనివ్వదు. కనుక బ్రహ్మాబాబా అడుగుతున్నారు – ఈ బరువు నుండి తేలికగా, ఫరిస్తాగా అయ్యారా? సదా అనే పదాన్ని అండర్‌లైన్ చేసుకోండి. తక్కువలో తక్కువ 108 మంది సదా ఫరిస్తాజీవితాన్ని అనుభవం చేసుకోవాలి. అప్పుడే బ్రహ్మాబాబా సమానం అని అంటారు. అయితే బాబా అడుగుతున్నారు – ప్రకృతికి కరతాళ ధ్వని (చప్పట్లు) చేయనా? 2000 సంవత్సరంలో చేయనా లేక 2001లో చేయనా? ఎప్పుడు మ్రోగించను? చప్పట్లు మ్రోగించగానే తయారయిపోతారా? చప్పట్లు మ్రోగగానే తయారైపోతాం అంటారా? ఏమి ఆలోచిస్తున్నారు – చప్పట్లు కొట్టినప్పుడు తయారవుతాం అనా? ఏమిటి, చప్పట్లు కొట్టమంటారా? తయారేనా చెప్పండి? పరీక్ష తీసుకోనా? టీచర్స్ చెప్పండి – పరీక్ష పెట్టమంటారా? అన్నీ వదిలేయాల్సి ఉంటుంది.

మధువనం వారు మధువనం వదిలేయాలి, జ్ఞానసరోవరంవారు జ్ఞానసరోవరం, సెంటర్‌వారు సెంటర్, విదేశీయులు విదేశం, అన్నీ వదిలేయాలి. ఎవరెడీయేనా? ఎవరెడీ అయితే చేతితో చప్పట్లు కొట్టండి. ఎవరెడీయేనా? పేపర్ తీసుకుంటారా? రేపు ప్రకటించమంటారా? అక్కడికి వెళ్ళి వదలేస్తాం అనకూడదు, అక్కడికి వెళ్ళి కొద్దిగా సరి చేసుకుని వస్తాం అనకూడదు. ఎక్కడ ఉంటే అక్కడే ఈవిధంగా ఎవరెడీయేనా! మీ ఆఫీసు ఉండదు, మంచం ఉండదు, గది కూడా ఉండదు, అలమారు కూడా ఉండదు. కొద్దిగా పని ఉంది రెండు రోజుల్లో చేసుకుని వచ్చేస్తాం అనకూడదు. ఆజ్ఞ అంటే ఆజ్ఞయే. ఆలోచించుకుని సరే అని చెప్పండి. ఎవరు ఎక్కడికి వెళ్ళాలి, ఎక్కడికి వెళ్ళకూడదు అనేది రేపు ఆజ్ఞ వస్తుంది. చేయమంటారా ఆజ్ఞ, తయారేనా? అంత ధైర్యంతో అలాగే అని చెప్పటంలేదు. ఒకరోజు అయినా లభిస్తే బావుండును అని కొద్దిగా ఆలోచిస్తున్నారు. నేను లేకుండా ఇది జరగదు, అది జరుగదు ఇలాంటి వ్యర్థసంకల్పాలు కూడా చేయకండి. బ్రహ్మాబాబా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు నేను లేకుండా ఏమౌతుందో అని ఆలోచించారా? నడుస్తుందా, నడవదా అని ఆలోచించారా? తన సంపన్నస్థితి ద్వారా ఆజ్ఞ ఇచ్చారు, నోటితో కాదు. ఇలా తయారేనా? ఆజ్ఞ లభించగానే వదిలేయాలంటే వదిలేయాలి. లేక అలజడి చేస్తారా?

Created by Universal Document Converter

ఇలా చేయకూడదు అని అంటారా? అడిగి ఆజ్ఞాపించరు, తారీఖు నిర్ణయించరు, వచ్చేయండి అని అకస్మాత్తుగా ఆజ్ఞాపిస్తారు అంతే. అటువంటి వారినే డబల్ లైట్ ఫరిస్తా అని అంటారు. ఆజ్ఞ లభించగానే వెళ్ళిపోవాలి. మృత్యువు యొక్క ఆజ్ఞ వచ్చినప్పుడు – సెంటర్ చూడండి, బీరువా చూడండి, జిజ్ఞాసువులని చూడండి, స్థానాన్ని చూడండి అని ఆలోచిస్తారా? ఈరోజులలో స్థానం విషయంలో నాది నాది అనే గొడవ ఎక్కువ అయిపోయింది. నా ఏరియా (స్థానం) అని అంటున్నారు. విశ్వకళ్యాణకారులకి స్థానం యొక్క హద్దు ఉంటుందా? ఇవన్నీ వదిలేయాల్సి ఉంటుంది. ఇది కూడా దేహాభిమానం. దేహభ్రాంతి అనేది తేలికైన విషయం కానీ దేహాభిమానం చాలా సూక్ష్మం. నాది – నాది అనడాన్నే దేహాభిమానం అని అంటారు. ఎక్కడ నాది అనేది ఉంటుందో అక్కడ అభిమానం తప్పక ఉంటుంది. మీ విశేషత గురించి అయినా అంటే ఇది నా విశేషత, నా గుణం, నా సేవ ఇవన్నీ నాది అనే భావనలు. ఇవి ప్రభువు యొక్క ప్రసాదం. నాది కాదు అనుకోవాలి. ప్రసాదాన్ని నాది అనుకోవటం దేహాభిమానం. ఈ అభిమానాన్ని వదలడమే సంపన్నంగా అవ్వటం. ఫరిస్తా అంటే దేహాభిమానం ఉండకూడదు, దేహభ్రాంతి ఉండకూడదు, రకరకాల నాది అనే బంధనాలు ఉండకూడదు. ఫరిస్తా అంటే ఈ హద్దు యొక్క బంధన సమాప్తి. ఇప్పుడు ఎలా తయారవుతారు? బ్రహ్మాబాబా యొక్క పిలుపుని ధ్యాస్యగా వినండి, ఆహ్వానిస్తున్నారు. బాబా చెప్తున్నారు – సమాప్తి యొక్క నగాధా మ్రోగించడం చాలా సహజం. ఎప్పుడు కావాలంటే అప్పుడు మ్రోగించవచ్చు కానీ తక్కువలో తక్కువ సత్యయుగం ఆది యొక్క 9 లక్షలమంది ఎవరెడీ అవ్వాలి కదా! నెంబర్‌వన్‌గా కొద్దిమందే అవుతారు, మిగిలిన వారు నెంబరువారీ అయినా తక్కువలో తక్కువ 108 మంది నెంబర్‌వన్, 16000 మంది రెండవ నెంబర్, 9 లక్షలు మూడవ నెంబర్‌గా ఇంతమంది తయారవ్వాలి. రాజధాని అయితే తయారవ్వాలి కదా!

ఇప్పుడు రిజల్ట్‌లో బాప్‌దాదా చూసారు – వర్తమాన సమయంలో మాయ యొక్క స్వరూపం అశుభం మరియు వ్యర్ధ సంకల్పాల రూపంలో ఎక్కువమందిలో ఉంది. విశ్వకళ్యాణకారి స్థితి అంటే – సదా బేహద్‌వృత్తి, దృష్టి మరియు బేహద్‌స్థితి ఉండాలి. వృత్తిలో కొద్దిగా కూడా ఏ ఆత్మ పట్ల అశుభ లేదా వ్యర్ధభావన ఉండకూడదు. అశుభ విషయాన్ని పరివర్తన చేయటం అనేది వేరే విషయం. కానీ స్వయం అశుభ వృత్తిలో ఉండేవారు ఇతరుల అశుభాన్ని శుభంలోకి పరివర్తన చేయలేరు. అందువలన ప్రతి ఒక్కరు స్వయాన్ని సూక్ష్మపరిశీలన చేసుకోవాలి – నా వృత్తి, దృష్టి సర్వులపట్ల సదా బేహద్ మరియు కళ్యాణకారిగా ఉంటున్నాయా? అని. కళ్యాణభావన తప్ప కొంచెం కూడా హద్దు యొక్క భావన, హద్దు యొక్క సంకల్పం, మాట సూక్ష్మంలో కూడా నిండిలేవు కదా? సూక్ష్మంలో నిండి ఉన్నదానికి గుర్తు ఏమిటంటే – సమయం వచ్చినప్పుడు లేక సమస్య వచ్చినప్పుడు ఆ సూక్ష్మం స్థూలంలోకి మారిపోతుంది. సదా మంచిగానే ఉంటారు కానీ సమయం వచ్చేసరికి అది ప్రత్యక్షం అయిపోతుంది. ఆ తర్వాత వీరు ఉన్నదే అలా కదా, ఈ విషయమే అలాంటిది, ఈ వ్యక్తియే అలాంటివారు అని అనుకుంటారు. వ్యక్తి అటువంటి వారే కానీ నా స్థితి శుభ భావన, బేహద్ భావన కలిగి ఉందా? లేదా? ఇలా మీ పొరపాటుని పరిశీలించు కోండి. అర్ధమైందా!

విషయాలని చూడకండి, మిమ్మల్ని మీరు చూసుకోండి. 99వ సంవత్సరంలో మీ లోపల ఇదే ధ్యాస పెట్టుకోండి – బ్రహ్మాబాబా యొక్క అడుగు పైనే ఉంటే బ్రహ్మాబాబా సమానంగా నా

Created by Universal Document Converter

అడుగు ఉండాలి అని. బ్రహ్మాబాబా అంటే అందరికీ ప్రేమ కదా! ప్రియమైనవారినే అనుసరిస్తారు కదా. బాబా సమానంగా అవ్వవలసిందే, సరేనా! 99వ సంవత్సరంలో అందరూ తయారైపోతారా? ఒక సంవత్సరం సమయం ఉంది. ఇది అయిపోయింది, అది అయిపోయింది అని ఆలోచించకండి. అది అవ్వవలసిందే, ఇది జరుగవలసిందే అని ముందే మీకు తెలుసు కదా కనుక ఏది ఏమైనా కానీ బాబా సమానంగా ఫరిస్తా అవ్వవలసిందే. అర్థమైందా! చేయాలి కదా? చేయగలరా? ఒక సంవత్సరంలో తయారైపోతారా లేక ఆరునెలల్లోనే తయారైపోతారా? సంపన్నంగా అయ్యేటందుకు బ్రహ్మాబాబా కూడా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు మరియు ప్రకృతి కూడా ఎదురుచూస్తుంది. 6 నెలలలో ఎవరెడీ అవ్వండి. పోనీ 6 నెలలు కాదు, ఒక సంవత్సరంలో అవ్వండి. అలజడిలోకి రాకూడదు, అచంచలంగా ఉండాలి. ఏమైపోయినా కానీ బాబా సమానంగా అవ్వవలసిందే అని లక్ష్యాన్ని వదలకూడదు. ఎవరైనా బ్రాహ్మణులు చలింపచేసినా, విఘ్నం అయ్యి ఎదురుగా వచ్చినా కానీ బాబా సమానంగా తయారవ్వవలసిందే అని అనుకోవాలి. ఈ సలహా ఇష్టమేనా? (బాప్‌దాదా అందరిచే చేతులు ఎత్తించారు మరియు అందరి ఫోటో, వీడియో తీయించారు) ఈ ఫోటో అందరికీ పంపిస్తాను. ఈ వీడియో నుండి అయితే ఎవరైనా మిస్ అవ్వచ్చు కానీ వతనం యొక్క వీడియో నుండి అయితే ఎవరూ మిస్ అవ్వలేరు.

మంచిది. బాబా చెప్తున్నారు - ఒక సెకనులో అందరు ఇప్పుడిప్పుడే విదేహి కాగలరా? అయితే ఇప్పుడు ఒక సెకనులో విదేహిస్థితిలో స్థితులవ్వండి. (డ్రిల్) మంచిది. ఇప్పుడు దేహంలోకి రండి, మరలా తిరిగి విదేహి అయిపోండి. ఈవిధంగా రోజంతటిలో మాటిమాటికీ ఈ అభ్యాసం చేస్తూ
ఉండండి. మంచిది!

సర్వశ్రేష్ట బ్రాహ్మణాత్మలకు, సదా బ్రహ్మాబాబా యొక్క అడుగుపై అడుగు వేసే ఫాలోఫాదర్ ఆజ్ఞాకారి పిల్లలకు, సదా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తాస్థితిలో స్థితులై ఉండే సమీప ఆత్మలకు, సదా ప్రకృతిపతి అయ్యి ప్రకృతి యొక్క ప్రతి దృశ్యాన్ని సాక్షిగా చూసేటటువంటి అచంచల, స్థిరమైన ఆత్మలకు, సదా బేహద్‌వృత్తి మరియు దృష్టిలో ఉండే భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే. ఎవరైతే దేశవిదేశాలలో మురళి వింటున్నారో ఆ పిల్లలందరికీ కూడా విశేష ప్రియస్మృతులు.

Created by Universal Document Converter

## ఈ క్రొత్త సంవత్సరంలో ధైర్యం ఆధారంగా స్వయాన్ని శ్రమముక్తులుగా, సదా విజయీగా అనుభవం చేసుకోండి ..... 31-12-98

ఈరోజు నవయుగ రచయిత బాప్‌దాదా తన యొక్క అతిస్నేహి, సదా సహయోగి మరియు అతి సమీప పిల్లలకు క్రొత్తయుగం, క్రొత్త జీవితం మరియు క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు. నలువైపుల ఉన్న పిల్లలు చాలా స్నేహంలో బాప్‌దాదాని మనస్సులో సన్ముఖంగా ఉంచుకుని శుభాకాంక్షలు తీసుకుంటున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క క్రొత్త సంవత్సరపు ఉత్సాహ, ఉల్లాసాలను చూసి హర్షిస్తున్నారు. దూరంగా కూర్చున్నా, సమీపంగా కూర్చున్నా కానీ ఎక్కువ మంది మనస్సులో ఈ సంవత్సరం కొత్తదనం చేసే చూపిస్తాం అనే ఉత్సాహం చాలా ఉంది. స్వ పరివర్తనలో అయినా, సేవా సఫలతలో అయినా, శుభభావన, శుభకామన ద్వారా ప్రతి ఆత్మని పరివర్తన చేయటంలో అయినా ఉత్సాహం కూడా ఉంది, ఉల్లాసం కూడా బాగా ఉంది. వెనువెంట ధైర్యం కూడా శక్తిననుసరించి ఉంది. ఇలా ధైర్యవంతులైన పిల్లలకు బాప్‌దాదా కూడా ఒక సంకల్పానికి కోటానుకోట్లరెట్లు సహాయం తప్పక చేస్తారు. అందువలన ధైర్యంతో సదా ముందుకు వెళ్ళిపోండి. ఎప్పుడూ కూడా స్వయం పట్ల అయినా లేదా ఇతరాత్మల పట్ల అయినా ధైర్యాన్ని తక్కువ చేసుకోకూడదు. ఎందుకంటే ఈ క్రొత్తయుగమే ధైర్యం ద్వారా ఎగిరేయుగం, వరదాని యుగం, పురుషోత్తమ యుగం, స్వయంగా విధాత ద్వారా సర్వశక్తుల వారసత్వం సహజంగా ప్రాప్తింపచేసుకునే యుగం.అందువలన ఈ యుగం యొక్క గొప్పతనాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. ఏ కార్యం ప్రారంభిస్తున్నా అంటే స్వ పురుషార్థం అయినా, విశ్వసేవ అయినా కానీ సదా ధైర్యం మరియు బాప్‌దాదా యొక్క సహాయం ద్వారా స్వ పురుషార్థంలో లేదా సేవలో నిశ్చయంగా సఫలత లభించాలి మరియు లభించవలసిందే, అసంభవం సంభవం కావాల్సిందే ఎందుకంటే ఈ యుగం సఫలతాయుగం. అసంభవం సంభవం అయ్యే యుగం అందువలన అవుతుందా? అవ్వదా? ఎలా అవుతుందో?... ఇలాంటి ప్రశ్నలు బ్రాహ్మణాత్మలకు రాకూడదు. బ్రాహ్మణుల జాతకంలో- "సఫలత వీరి యొక్క జన్మసిద్ధ అధికారం" అని ఉంది. కనుక అధికారి ఆత్మలు ఇలా ఆలోచించవలసిన అవసరం లేదు, వారసత్వం లభించవలసిందే.

కనుక ఈ క్రొత్త సంవత్సరంలో విశేషంగా ఈ స్మృతిని ప్రత్యక్షం చేయండి - అన్ని వైపుల నుండి సఫలత శ్రేష్ఠబ్రాహ్మణ ఆత్మనైన నా యొక్క అధికారం అని. ఈ నిశ్చయంతో, ఆత్మిక నషాతో ఎగురుతూ ఉండండి. (అభిమానం యొక్క నషా కాదు, ఆత్మిక నషా ఉండాలి). నిశ్చయబుద్ధి ప్రతి కార్యంలో తప్పక విజయీ అవుతారు. ఇటువంటి నిశ్చయబుద్ధి బ్రాహ్మణాత్మల మస్తకంలో విజయం యొక్క అదృష్ట రేఖ సదా ఉంటుంది. విజయీ తిలకం సదా మస్తకంలో మెరుస్తూ ఉంటుంది. అందువలన ఈ సంవత్సరాన్ని సదా విజయీ సంవత్సరంగా అనుభవం చేసుకోండి. ఇటువంటి నిశ్చయం మరియు నషా ఉందా? డబల్ విదేశీయులకు ఉందా? డబల్ విదేశీయులు తెలివైనవారు. (అందరూ చేతులు ఊపారు) చాలా మంచిది. తిలకం కనిపిస్తుంది. భారతవాసీయులు చాలా భాగ్యవంతులు, ఎందుకు? భారతదేశ భూమియే భాగ్యవంతమైనది. అందువలన విదేశీయులైనా, భారతవాసీయులైన ఇద్దరు భాగ్యవిధాత యొక్క పిల్లలు అందువలన ప్రతి బ్రాహ్మణాత్మ విజయీయే. కేవలం ధైర్యాన్ని ప్రత్యక్షం చేయండి. ధైర్యం నిండి ఉంటే, ఎందుకంటే

Created by Universal Document Converter

మాస్టర్ సర్వశక్తివంతులు. అవును కదా? (అందరూ చేతులు ఊపుతున్నారు) చేతులు చాలా మంచిగా ఊపుతున్నారు. ఇప్పుడు మనస్సుతో కూడా సదా ధైర్యం అనే చేతిని ఊపుతూ ఉండాలి. బాప్‌దాదాకి సంతోషంగా, గర్వంగా ఉంది – నా యొక్క ఒక్కొక్క బిడ్డ అనేకసార్లు విజయీ అని. ఒకసారి కాదు, అనేకసార్లు విజయీ ఆత్మలు. ఏమవుతుందో తెలియదు... అని ఎప్పుడూ అనుకోకూడదు. అవుతుందా అనే మాట ఎప్పుడూ రాకూడదు. విజయీలు మీరు మరియు సదా విజయీగానే ఉంటారు. అందరు పక్కాయేనా? చాలా మంచిది. ఇప్పుడు మరలా అక్కడికి వెళ్ళి ఇలా బలహీన సమాచారం వ్రాయకండి – దాదీ! లేదా బాబా! మాయ వచ్చేసింది అని. మాయాజీత్‌లు మీరు. మేము కాకపోతే మరెవరు అవుతారు అనే ఆత్మికనషాను ప్రత్యక్షం చేయండి. ఇతర కార్యాలలో మనస్సు, బుద్ధి బిజీ అయిపోతున్నాయి అప్పుడు నషా గుప్తం అయిపోతుంది. కానీ మధ్యమధ్యలో పరిశీలించుకోండి – కర్మ చేస్తూ కూడా ఈ విజయీ స్థితి యొక్క ఆత్మికనషా ఉంటుందా? అని. నిశ్చయం ఉంటే నషా తప్పక ఉంటుంది. నిశ్చయానికి గుర్తు – నషా, నషా ఉంటే తప్పక నిశ్చయంఉంటుంది. రెండింటికి సంబంధం ఉంది. అందువలన ఇప్పుడు 99సం॥రంలో మీ నషాని ప్రత్యక్షం చేయండి. అప్పుడు పొరపాట్లు జరగవు, శ్రమ కూడా ఉండదు. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – పిల్లలు శ్రమ చేయటం, యుద్ధం చేయటం చూసి బాబాకి అది ఇష్టమనిపించటం లేదు. అందువలన ఈ క్రొత్త సంవత్సరాన్ని ఏవిధంగా జరుపుకుంటారు? ముక్తి సంవత్సరం జరుపుకున్నారు. అశుభాన్ని, వ్యర్థాన్ని, సమాప్తి చేసుకుంటే ఈ సంవత్సరం స్వతహాగానే శ్రమముక్తి సంవత్సరం అయిపోతుంది. అందరు ఆనందంలో ఉండేవారు, శ్రమ చేసేవారు కాదు. ఆనందం మంచిగా అనిపిస్తుందా లేక శ్రమ మంచిగా అనిపిస్తుందా? ఆనందం మంచిగా అనిపిస్తుంది కదా? ఈ సంవత్సరం మనస్సులో, సంకల్పంలో కూడా శ్రమ నుండి ముక్తులవ్వాలి.

బాప్‌దాదా దగ్గరకి చాలా మంచి ధైర్యంతో కూడిన పిల్లల యొక్క ఉత్తరాలు వచ్చాయి – ఇప్పటి నుండి మేము 108 మాలలోకి తప్పక వస్తాము అని వ్రాసారు. చాలా మంది యొక్క ఉల్లాసంతో కూడిన మంచి మంచి ఉత్తరాలు కూడా వచ్చాయి మరియు ఆత్మిక సంభాషణలో కూడా చాలామంది బాప్‌దాదాకి తమ నిశ్చయం మరియు ధైర్యం యొక్క మంచి సమాచారం కూడా ఇచ్చారు. బాప్‌దాదా అటువంటి పిల్లలకు చెప్తున్నారు – బాబా మీ అందరి జరిగిన విషయాలకు బిందువు పెట్టేస్తున్నారు. అందువలన జరిగిపోయిన దాని గురించి ఆలోచించకండి, ఇప్పుడు ఏదైతే ధైర్యం పెట్టుకున్నారో ఆ ధైర్యం మరియు సహాయంతో ముందుకు వెళ్ళిపోండి. క్రొత్త సంవత్సరంలో చాలా మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో వ్రాసారు. విదేశీ పిల్లలైనా, దేశవాసీయులైనా అటువంటి పిల్లలకు బాప్‌దాదా ఇదే వరదానం ఇస్తున్నారు – ఇదే ధైర్యం, నిశ్చయం మరియు నషాలో అమరంగా ఉండండి, అని. అమరంగా ఉంటారు కదా! డబల్‌విదేశీయులు అమరంగా ఉంటారా? భారతవాసీయులు కూడా ఉంటారు కదా? భారతదేశం అయితే నెంబర్ తీసుకోవాల్సిందే.

క్రొత్త సంవత్సరాన్ని ఎలా జరుపుకుంటారు? 1. బహుమతి ఇస్తారు. 2. గ్రీటింగ్స్ ఇస్తారు. మిఠాయిలు బాగా తింటారు మరియు తినిపిస్తారు. నృత్యగానాలు కూడా బాగా చేస్తారు. మీరు 12 గంటల తర్వాత కేవలం ఒక రోజు క్రొత్త సంవత్సరం జరుపుకోవటం కాదు. ఈ క్రొత్త యుగంలో ప్రతి ఘడియ క్రొత్తది, ప్రతి శ్వాస క్రొత్తది, ప్రతి సంకల్పం క్రొత్తది అనుభవించే సదా

Created by Universal Document Converter

సంవత్సరం అంతా; ఒక రోజు, ఒక వారం, ఒక నెల, నాలుగు నెలలు, ఎనిమిది నెలలు కాదు, 12 నెలలూ ఒకరికొకరు మనస్సు యొక్క సంతోషం అనే మిఠాయిని పంచుతూ ఉండాలి. పంచుతారు కదా? దిల్‌ఖుష్ మిఠాయి పంచిపెట్టడం వస్తుందా? అందరు తెలివైనవారు. కనుక దిల్‌ఖుష్ మిఠాయి పంచిపెట్టాలి. ఎవరైనా వారి స్వభావం కారణంగా, సంస్కారం కారణంగా, సమస్య కారణంగా వారు స్వీకరించకపోయినా కానీ మీరు బలహీనం అవ్వకూడదు. మీరు పంచిపెట్టారు, మీరు ఆజ్ఞాకారి అయిన చార్ట్ బాప్‌దాదా దగ్గర జమ అయిపోయింది. నేను దిల్‌ఖుష్ మిఠాయి తినిపించాను కానీ వారు కోపంలోకి వచ్చేసారు, అని అనుకోకండి. ఏం పర్వాలేదు, వారు రహస్యాన్ని తెలుసుకోని కారణంగా కోపంలోకి వచ్చారు, మీకయితే రహస్యం తెలుసు కదా! వారు కర్మలఖాతాకి లేదా సమస్యకి వశమై ఉన్నారు అనే రహస్యం కూడా తెలుసుకోండి. మీరు ఆజ్ఞాకారి అవ్వండి. సరేనా? ఆజ్ఞాకారి అవ్వాలి కదా? ఇక్కడ అలాగే అని బాగా చెప్తారు. చేతులు కూడా బాగా ఊపుతారు, సంతోషం చేసేస్తారు, భుజాలు, చేతులు కూడా బాగా ఊపుతారు. అయినప్పటికీ బాప్‌దాదా ప్రతి బిడ్డ గురించి సదా సంతోషంగా ఉంటారు. నా పిల్లలు అని ఎప్పుడైతే అన్నారో ఇక ఎవరు ఎలా ఉన్నా కానీ చూసి బాబా సంతోషిస్తారు. బాబా ప్రతిజ్ఞ చేసారు - ఎలా అయినా నా పిల్లలను యోగ్యంగా చేసి వెంట తీసుకువెళ్తాను అని. వెంట వెళ్ళాలి కదా? వెంట వెళ్ళడానికి తయారుగా ఉన్నారా? అందరూ తయారుగా ఉన్నారా? ఎవరెడీయేనా? మంచిది, ఎవరెడీగా కూడా ఉన్నారు. చాలా మంచిది, సదా సంతోషంగా కూడా ఉన్నారా? మరలా మాయ వస్తే? ఆ తర్వాత కొద్దికొద్దిగా మనస్సుతో అరుస్తారా? బాబా మాయ వచ్చేసింది, మాయ వచ్చేసింది అని. అరవకూడదు, ఎగిరిపోవాలి. మీరు పైకి ఎగిరిపోతే మాయ కింద ఉండిపోతుంది, చూస్తూ ఉండిపోతుంది. మంచిది! కనుక సంతోషంలో నాట్యం చేస్తూ ఉండాలి మరియు దిల్‌ఖుష్ మిఠాయి కూడా పంచుతూ ఉండాలి. వెనువెంట సంబంధ, సంపర్కంలోకి ఎవరు వచ్చినా కానీ ఏదోక బహుమతి ఇవ్వాలి. ఎవరూ ఖాళీ చేతులతో వెళ్ళకూడదు, ఏ బహుమతి ఇస్తారు? మీ దగ్గర బహుమతులు చాలా ఉన్నాయి. బహుమతుల స్టాక్ ఉందా? ఇవ్వటంలో అయోమయం అవ్వకూడదు, ఇస్తూ వెళ్ళాలి. విశాలహృదయులు అవ్వాలి, కొంతమందికి శక్తి యొక్క సహయోగం ఇవ్వండి, కొంతమందికి శక్తి యొక్క వైబ్రేషన్స్ ఇవ్వండి, కొంతమందికి ఏదో గుణం యొక్క బహుమతి ఇవ్వండి. నోటితో కాదు, కానీ మీ ముఖం మరియు నడవడిక ద్వారా ఇవ్వండి. ఏదైనా గుణం లేక శక్తి ప్రత్యక్షంలో లేకపోతే తక్కువలో తక్కువ చిన్న బహుమతి అయినా కానీ ఇవ్వాలి, అది ఏమిటి? శుభభావన మరియు శుభకామన అనే బహుమతి ఇవ్వాలి. వీరు నా యొక్క ప్రియ అన్నయ్య లేదా అక్కయ్య ఇలా ప్రియంగా ఆలోచించటం ద్వారా అశుభభావన శుభ భావనగా మారిపోతుంది. ఈ అన్నయ్య లేదా అక్కయ్య కూడా ఎగిరేకళలోకి వెళ్ళాలి అని శుభభావన లేదా సహయోగం చేయాలి. కొంతమంది పిల్లలు అంటున్నారు - మేము ఇస్తున్నాము కానీ వారు తీసుకోవటంలేదు అని. శుభ భావన తీసుకోవటం లేదు కానీ ఏదోకటి ఇస్తున్నారు కదా! అశుభ మాటలు మీకు ఇస్తున్నారు, అశుభ వైబ్రేషన్స్ ఇస్తున్నారు, అశుభ నడవడిక నడుస్తున్నారను కోండి కానీ మీరు ఎవరు? మీ వృత్తి ఏమిటి? విశ్వపరివర్తకులేనా? మీ వ్యాపారం ఏమిటి? విశ్వపరివర్తకులు కదా! అయితే విశ్వాన్ని పరివర్తన చేయగలరు కదా! మరయితే వారు అశుభంగా మాట్లాడారు లేదా అశుభ నడవడిక నడిచారనుకోండి మీరు పరివర్తన చేయలేరా? శుభ భావంలోకి

Created by Universal Document Converter

పరివర్తన చేసుకోలేరా? అశుభాన్ని అశుభంగానే ధారణ చేస్తారా లేక  అశుభాన్ని శుభంలోకి పరివర్తన చేసుకుని ప్రతి ఒక్కరికీ మీరు శుభ భావన, శుభ కామన యొక్క బహుమతి ఇస్తారా? సదా శుభభావన యొక్క స్టాక్ జమ చేసుకుని ఉంచుకోండి, మీరు ఇవ్వండి, పరివర్తన చేసుకోండి. అప్పుడు విశ్వపరివర్తకులు అని మీది ఏదైతే బిరుదు ఉంటుందో అది ఉపయోగ పడుతుంది. సదా ప్రతి ఒక్కరిని పరివర్తన చేసి విశ్వపరివర్తనా కార్యాన్ని ఎవరైతే సాకారంలోకి తీసుకువస్తారో వారే 21 జన్మలు గ్యారంటీగా రాజ్యాధికారిగా అవుతారు అనే ఈ విషయాన్ని పక్కాగా అర్థం చేస్కోండి.  సింహాసనంపై అయితే ఒకసారి మాత్రమే కూర్చుంటారు కానీ ప్రతి జన్మలో రాజ కుటుంబంలో, రాజ్యాధికారి ఆత్మల సమీప సంబంధంలో ఉంటారు. విశ్వ పరివర్తకులే విశ్వరాజ్యాధికారిగా అవుతారు. అందువలన సదా మీ యొక్క ఈ వృత్తిని జ్ఞాపకం ఉంచుకోండి. నా కర్తవ్యమే - పరివర్తన చేయటం అని. దాత యొక్క పిల్లలు కనుక సదా దాత అయ్యి ఇస్తూ వెళ్ళండి. అప్పుడే భవిష్యత్తులో చేతులతో ఎవరికీ ఇవ్వరు కానీ సదా మీ రాజ్యంలో ప్రతి ఆత్మ నిండుగా ఉంటుంది, ఇది ఈ సమయంలో దాత అయిన దానికి ఫలంగా లభించే ప్రాలబ్ధం, అందువలన లెక్కపెట్టుకోకండి, వీరు ఇది చేసారు, వీరు ఇన్నిసార్లు చేసారు అని మాస్టర్ దాత అయ్యి బహుమతి ఇస్తూ వెళ్ళండి మరియు ఏమి గ్రీటింగ్స్ ఇస్తారు? ఎవరికైనా కానీ, ఎవరి ద్వారా అయినా ఏదైనా ప్రాప్తిస్తే వారి నోటినుండి, మనస్సు నుండి మీకు ధన్యవాదాలు అని అంటారు కదా! ఒకరికొకరు సంతోషం పంచిపెడితే కూడా ధన్యవాదాలు చెప్తారు. ఉత్సవ సమయాలలో కూడా శుభాకాంక్షలు చెప్తారు. అదేవిధంగా మీ ఎదురుగా ఎవరు వచ్చినా కానీ మీ నోటితో ఇటువంటి మాటలు మాట్లాడండి. సంకల్పంలో కూడా ఈవిధమైన శ్రేష్ఠసంకల్పాలు చేస్తే మిమ్మల్ని కలిసిన  వారందరూ ప్రతి  సమయం శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు తప్పక ఇస్తారు. కనుక సదా ఈవిధమైన మాటలు మాట్లాడండి. ఈవిధంగా సంబంధ, సంపర్కంలోకి రండి - వారి నోటి నుండి, మనస్సు నుండి శుభాకాంక్షలు లేదా ఆశీర్వాదాలు ఇవ్వాలి. శుభాకాంక్షలకు యోగ్యం కాని మాటలు మాట్లాడకండి. ఒకొక్కమాట రత్నం వలె ఉండాలి. సాధారణ మాటలు ఉండకూడదు.

బాప్‌దాదా ఇప్పటి వరకు ఫలితంలో చూసారు - రేపు అయితే మారిపోతారు కానీ ఈరోజు వరకు చూసింది ఏమిటంటే మాటలలో ఏదైతే స్నేహం మరియు నియమం ఉండాలో ఆ స్నేహం మరియు నియమం తక్కువగా ఉన్నాయి అందువలన రత్నాల సమానమైన మాటలు మాట్లాడండి. మీరు వజ్రతుల్యం కనుక మీ మాటలు కూడా రత్నం సమానంగా ఉండాలి. అంత విలువైనవిగా ఉండాలి, సాధారణంగా ఉండకూడదు, వ్యర్థంగా ఉండకూడదు. మరియు అప్పుడప్పుడు బాప్‌దాదా చూస్తున్నారు - ఫలితం చెప్పనా, ఎందుకంటే 12 గంటల తర్వాత అన్నింటినీ సమాప్తి చేసుకోవాలి కదా కనుక బాప్‌దాదా ఇది కూడా చూసారు - కొంతమంది పిల్లలు చిన్నవిషయాన్ని చాలా విస్తారం చేస్తున్నారు. దీనిలో ఏమౌతుందంటే ఎలా అయితే వృక్షం యొక్క విస్తారంలో బీజం గుప్తం అయిపోతుందో అదేవిధంగా విస్తారంలో సారం గుప్తం అయిపోతుంది.అర్థంచేయించడానికి విస్తారం చేస్తున్నాము అని అంటారు, కానీ విస్తారంలో మీరు ఏదైతే అర్థం చేయించాలనుకుంటున్నారో ఆ సారం దాగిపోతుంది, మరియు ఆ వ్యర్థమాటల ద్వారా మాటకి ఏదైతే శక్తి ఉంటుందో ఆ శక్తి తక్కువ అయిపోతుంది. ఎక్కువ మాట్లాడేవారికి

Created by Universal Document Converter

బుద్ధి యొక్క శక్తి కూడా తక్కువ అయిపోతుంది. కనుక క్లుప్తంగా మరియు మధురంగా (షార్ట్ & స్వీట్ ) మాట్లాడండి. మరెవరు అయినా చెప్తున్నప్పుడు అయితే నాకు వినడానికి అంత సమయం లేదు అని అంటున్నారు కానీ స్వయం చెప్తున్నప్పుడు సమయాన్ని మర్చిపోతున్నారు. అందువలన మీ ఖజానాల స్టాక్ జమ చేసుకోండి. సంకల్ప ఖజానాను జమ చేసుకోండి, మాట ఖజానాను జమ చేసుకోండి, శక్తుల యొక్క ఖజానా జమ చేసుకోండి, సమయం యొక్క ఖజానా జమ చేసుకోండి, గుణాల ఖజానాను జమ చేసుకోండి. రోజూ రాత్రి మీ ఈ ఖజానాల పొదుపు యొక్క ఖాతా పరిశీలించుకోండి, ఎన్ని సంకల్పాలు వ్యర్థానికి బదులు సమర్థ ఖాతాలో జమ చేసుకున్నాను? ఎంత సమయం వ్యర్థానికి బదులు సమర్థ ఖాతాలో జమ చేసుకున్నాను? గుణాలు, శక్తుల ద్వారా శ్రేష్ఠకార్యం చేసానా? గుణాలను కార్యంలో ఉపయోగించానా? శక్తిని కార్యంలో ఉపయోగించానా? ఇదే జమ చేసుకోవటం. సంకల్పం, సమయం, గుణాలు, శక్తులు వీటి యొక్క ఖాతా రోజు రాత్రి పరిశీలించుకుని మొత్తం ఎంత పొదుపు చేసుకున్నారో చూసుకోండి. ఈ పొదుపే స్వయానికి కూడా సహయోగం ఇస్తుంది మరియు ఇతరులకు కూడా ఇస్తుంది. కనుక ఏమి చేయాలో అర్థమైందా? అందరు ఏమి చేయాలి అని అడుగుతున్నారు కదా! కనుక ఇప్పుడు ఇది చేయాలి. గ్రీటింగ్స్ కూడా తీసుకోవాలి, బహుమతి కూడా ఇవ్వాలి. జమ కూడా చేసుకోవాలి మరియు శ్రమని వదిలేయాలి. పొదుపుపై ధ్యాస పెడితే శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. శ్రమముక్త సంవత్సరాన్ని అట్టహాసంగా జరుపుకుంటారు. వ్యర్థం మరియు అశుభం నుండి ముక్తి అయ్యే సంవత్సరం జరుపుకుంటారు. బాప్‌దాదా ముక్తి సంవత్సరం యొక్క ఫలితం ఇప్పుడు అడగటంలేదు. బాబాకి జ్ఞాపకం అయితే ఉంది. ఎంతమంది ముక్తి సంవత్సరం జరుపుకున్నారు, ఎంతమంది ముక్తి నెల జరుపుకున్నారు అనే ఫలితం చెప్తాను. 6 నెలలు జరుపుకున్నారా, అర్ధ సంవత్సరం జరుపుకున్నారా, పూర్తిగా జరుపుకున్నారా? - ఇవన్నీ 18వ తారీఖుకు లెక్కిస్తాను.

డబల్ విదేశీయులు మంచిగా జరుపుకున్నారు కదా! భారతవాసీయులు కూడా జరుపుకున్నారు, ఫలితం 18వ తారీఖున చెప్తాను. సంవత్సరం అంతా జరుపుకున్నవారికి ఏమి బహుమతి ఇస్తారు? దాదీలు చెప్పండి? సంవత్సరం అంతా ముక్తి సంవత్సరంగా జరుపుకున్నవారికి ఏమి ఇస్తారు? శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు అయితే ఇస్తారు సరే కానీ స్మృతిచిహ్నంగా ఏమి ఇస్తారు? బహుమతి తయారు చేసి ఉంచండి. ఎంతమంది బహుమతి తీసుకుంటారో చూస్తాను. కొత్త సంవత్సరం, కొత్త ఉత్సాహం, కొత్త ధైర్యం, అన్నీ కొత్తవే. ఈ ఘడియలో ఉన్న స్థితి కంటే రెండవ ఘడియలో ఇంకా ఉన్నతమైన స్థితి ఉండాలి. సరేనా? మంచిది - ఈరోజు 12 గంటల వరకు కూర్చోవాలి. అందువలనే అందరు అన్నిచోట్లనుండి పరుగుపరుగున క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి వచ్చారు. మంచిది-ఎవరైతే క్రొత్తవారు, పాతవారు వచ్చారో ఒకరికొకరు మనస్సు నుండి శుభాకాంక్షలు ఇచ్చుకుంటున్నారు. వచ్చారు, రండి, స్వాగతం! శాంతివనం యొక్క అలంకరణ మీరే! రండి. ఈ హాల్ ఎంత అలంకరించ బడిందో చూడండి! అలంకరించినవారు ఎవరు? మీరే కదా! మంచిది - ఈరోజు బాప్‌దాదా ప్రతి గ్రూప్‌తో ఎక్కడ కూర్చున్నవారిని అక్కడే నిలబెట్టి కలుసుకుంటారు. డబల్‌విదేశీయులైనా, భారతవాసీయులైనా, ప్రతి జోన్, ఒకొక్క జోన్‌తో బాబా కలుసుకుంటారు కానీ స్టేజ్ పైకి రాకండి. అక్కడే నిల్చుని కలుసుకోండి. ఇది కూడా కొత్త విషయం కదా! క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి వచ్చారు కనుక ఇది కూడా కొత్త విషయం! మంచిది!

Created by Universal Document Converter